ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

19-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 321 పేజీలు: 10+4 వెల: 6.50


భారత్‌పై ప్రతీకార పన్నులు తప్పవు: ట్రంప్ 5లో

99వ రాకెట్ ప్రయోగానికి షార్‌లో చురుగ్గా ఏర్పాట్లు

# భూకబ్జాదారులపై కొరడా

## ఆక్రమణలు చేస్తే 'పిడి' ప్రయోగం

## ఫ్రీహోల్డ్ భూముల్లో 4.47 లక్షల ఎకరాల్లో అవకతవకలు గుర్తించాం

## లాండ్ గ్రాబింగ్ చట్టం కఠినంగా అమలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీ తీసుకువచ్చిన లాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల్లో భయం పట్టుకుందని సిఎం చంద్రబాబు అన్నారు.ప్రజలకు వారి స్థలాలపై హక్కు కోల్పోకుండా గత ప్రభుత్వం పెట్టిన యాక్ట్‌ను రద్దు చేసామన్నారు. భూకబ్జాదారుల ఆట కట్టించేందుకు లాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను తీసుకుని రావడం జరిగిందన్నారు. అప్పటి ప్రభుత్వ పెద్దలు భూ వ్యవహారాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేసి దందాలు చేశారని మండిపడ్డారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా రాజ్యాంగ విరుద్ధంగా లాండ్ టైట్లింగ్ యాక్ట్ గత ప్రభుత్వం తెచ్చిందని సిఎం అన్నారు. సివిల్ జడ్జి అధికారాలన్నీ రెవెన్యూ ఉద్యోగులకు ఇచ్చారని తెలిపారు. ఇకనుంచి భూమిని ఆక్రమిస్తే శిక్షతో పాటు భూమి కూడా ఉండదని హెచ్చరించారు. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే పెట్టుబడులు వస్తాయని అందువల్ల పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని తెలిపారు. 'ఎక్స్' వేదిక ద్వారాను, సిఎంవో కార్యాలయంలో విడుదల చేసిన సమాచార పత్రంలో సిఎం చంద్రబాబు పలు అంశాలు ప్రస్తావించారు. రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లను వదిలిపెట్టమని హెచ్చరించారు. ఇష్టానుసారం చేయాలనుకుంటే మీ ఆటలు సాగవని అన్నారు. కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు అవుతుందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. లోకాయుక్త, ఎపి హెచ్ఆర్సీ తదితర సంస్థలు కూడా అక్కడే ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు కూడా అభివృద్ధి కావాలని సిఎం ఆకాంక్షించారు. గత ప్రభుత్వం 3 రాజధానుల పేరుతో >>2

## జల్‌జీవన్ ద్వారా

# ప్రతి ఇంటికి కొళాయి నీరు

## ఒక్కొక్కరికి 55 లీటర్ల నీరు ఇచ్చే ప్రణాళిక: డిప్యూటీ సిఎం పవన్



**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుచేసి మంచి నీరు అందిస్తామని ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.జల్ జీవన్ మిషన్ అమలు అమృతధార కార్యక్రమం వర్క్ షాపును ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ. జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటుచేసి త్రాగునీరు అందిస్తామన్నారు. కుళాయిద్వారా నాణ్యమైన మంచి నీరు అందించాలన్నదే ఈ పథకంలక్ష్యమన్నారు. 2019 ఆగష్టులో ఈ పథకం ప్రారంభమైనా బోర్ వెల్స్ ద్వారా నీటిని అందించడానికే పరిమితమయ్యింది ఒక మనిషికి 55 లీటర్లు నీటిని ఇచ్చేలా కార్యాచరణ రూపొందించాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కలను మరింత సాకారం చేసేలా అడుగులు వేస్తున్నాం. నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులు గుర్తించి పరిష్కారం చూస్తున్నాం.

రాష్ట్రంలో జల్ జీవన్ మిషన్‌ను అమృత ధార పేరుతో అమలు చేస్తాం. జెల్ జీవన్ మిషన్‌లో లోపాలు, ఇబ్బందులు సరిచేసి త్రాగు నీటిని అందిస్తాం. నేను పంచాయత్ రాజ్ శాఖ మంత్రిగా రివ్యూ చేస్తే ఇందులో అనేక లోపాలు తెలిశాయి. ఈ పథకం అమలుకు ఒక్కో రాష్ట్రం ఒక్కో విధంగా లక్ష కోట్ల నుంచి 30 వేల కోట్ల వరకు అడిగారు. 2019 లో చిన్న రాష్ట్రం కేరళ రూ. 46 వేల కోట్లు అడిగితే.. గత ప్రభుత్వం మన ఏపిలో మాత్రం రూ. 26వేలకోట్లే అడిగింది. రిజర్వాయర్‌ల ద్వారా నీటిని తీసుకోవాల్సి ఉండగా.. వాటిపై దృష్టిపెట్టలేదు. కూటమిప్రభుత్వం వచ్చాక >>2

## రాష్ట్రంలో డైకిన్

# వెయ్యికోట్ల పెట్టుబడులు

**విజయవాడ డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జపాన్‌కు చెందిన ఇండస్ట్రీస్ రూ.1000 కోట్ల పెట్టుబడితో కంప్రెసర్ల తయారీ యూనిట్‌ను శ్రీసిటీలో ఏర్పాటు చేయనుంది. ఎయిర్ కండిషనర్లు, రిఫ్రిజిరేషన్ పరికరాల తయారీ కంపెనీ డైకిన్‌కి మంచి గుర్తింపుఉంది. తైవాన్‌కు చెందిన రెచి ప్రిసిషెన్ కలిసి, ఇన్వర్టర్, నాన్ ఇన్వర్టర్ ఏసీలలో వినియోగించే రోటరీ కంప్రెసర్లను తయారు చేసి ఇక్కడి నుంచి కొన్ని దేశాలకు ఎగుమతి చేయనున్నట్లు ఆ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాజెక్టులో >>2

# పెనుగొండకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు



**విజయవాడ, డిసెంబరు 18, ప్రభాత వార్త ప్రతినిధి :** అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు, ప్రముఖ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణకు ప్రతి ష్మాకరమైన కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు దక్కింది. 'దీపిక' అభ్యుదయ వ్యాస సంపుటికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరిం చింది. కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ అధ్యక్షతన బుధవారం సమావేశమైన సాహిత్య అకాడమీ ఎగ్జిక్యూటివ్ బోర్డు ఈ పురస్కా రానికి ఎంపికైన పుస్తకాల పేర్లను ప్రకటిచింది. >>2

# అమరావతిలో శాశ్వత సివిల్స్ స్టడీ సర్కిల్

## రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత

**విజయవాడ,డిసెంబరు18,ప్రభాతవార్తప్రతినిధి:** కార్పొరేట్ స్టడీ సర్కిళ్లకు దీటుగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బిసి సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర బీసీ సంక్షేమం; ఈడబ్ల్యూఎస్ సంక్షేమం; చేనేత, జౌళి శాఖామంత్రి ఎస్. సవిత అన్నారు.. అభ్యర్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం విజయవాడ రూరల్, గొల్లపూడిలో రాష్ట్ర బిసి సివిల్ సర్వీసెస్ స్టడీ సర్కిల్‌ను మంత్రి సవిత.. శాసనసభ్యులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులతో కలిసి ప్రారంభించారు. డిజిటల్ తరగతిగదులు, డిజిటల్ లైబ్రరీ, డిస్కషన్ రూమ్స్ తదితరాలను కూడా ఆమె ప్రారంభించారు.

మహాత్మా జ్యోతిబా ఫూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ 600 మంది అభ్యర్థులు అర్హత పరీక్ష రాయగా.. 100 మంది ఉచిత సివిల్స్ శిక్షణకు ఎంపికయ్యారని వివరించారు. యువత స్టడీసర్కిల్‌లోని అవకాశా లను ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించా >>2



బుధవారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

# వాహనాలకు 'టోల్' వాత

## కొత్త నిబంధనలతో గగ్గోలు

**విజయవాడ డిసెంబరు 18 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ రహదారులపై టోల్‌ప్లాజా ఆకస్మికంగా పెంచారు. విజయవాడ - గుంటూరు మధ్య జాతీయ రహదారిపై కాజ వద్ద ఉన్న టోల్‌ప్లాజాలో వాహనాదారులు ఒకరోజులో ఎన్నిసార్లు రాకపోకలు సాగిస్తే అన్నిసార్లూ టోల్ మోత మోగుతోంది. రాష్ట్రంలోని 65 టోల్ ప్లాజాల్లో ఇదే పరిస్థితి. వీటీ బీవోటీ గడువు ముగియడంతో అక్టోబరు నుంచి కొత్త నిబంధన ప్రకారం టోల్ వసూళ్లు జరుగుతున్నాయి. సెప్టెంబరు వరకు ఒకసారి వెళితో కారుకు రూ.160 తిరుగు ప్రయాణంలో రూ.80 చెల్లిస్తే సరిపోయేది. 24 గంటల వ్యవధిలో మళ్లీ ఎన్నిసార్లు తిరిగినా టోల్ వసూళ్లు ఉండేవి కావు. కానీ అక్టోబరు నుంచి అమలులోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వ కొత్త నిబంధనల ప్రకారం ఎన్నిసార్లు తిరిగితే అన్నిసార్లూ ఒకవైపు పూర్తి ఫీజు, రెండోసారి సగం ఫీజు చొప్పున వసూలు చేస్తున్నారు. విజయవాడ గుంటూరు మధ్య నిత్యం వందలమంది వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. వారిపై టోల్ రూపంలో >>2







బుధవారం విశాఖలో రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ నావికాదళం గౌరవ వందనం స్వీకరిస్తున్న దృశ్యం. 'నిర్దేశక్' నౌకను జలప్రవేశం చేయిస్తున్న కేంద్రమంత్రి

# నౌకా దళంలోకి శక్తిమంతమైన ఐఎన్ఎస్ 'నిర్దేశక్'

## జలప్రవేశం చేయించిన రక్షణ శాఖ సహాయమంత్రి సంజయ్‌సేథ్

**విశాఖపట్నం, డిసెంబరు 18, ప్రభాతవార్త:** భారత నౌకాదళంలోకి మరో శక్తివంతమైన నౌక అడుగు పెట్టింది. అత్యధిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తనలో ఇముడ్చుకొని సముద్రం నిఘావిభాగంలో తనదైన ప్రతిభను కనబరిచేందుకు సిద్ధమైంది ఐఎన్ఎస్ నిర్దేశక్. 'నిర్దేశక్' అంటే నాయకత్వ లక్షణాలతో దిశా నిర్దేశం చేయడం. ఇదే లక్ష్యంగా ఈ నౌక పనిచేయబోతోంది. భారత నౌకాదళం ఇటువంటి నాలుగు నౌకల నిర్మాణానికి అనుమతులు ఇచ్చింది. ఇందులో ఇప్పటికే ఒక నౌక జల ప్రవేశం చేసి కార్యకలాపాలను కొనసాగిస్తుంది.ఇప్పుడు మరిన్నిఅత్యాధునిక హంగులతో నిర్మించిన ఈ నౌక సేవలందించేందుకు సిద్ధంగా ఉంది ఈ నౌకను రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ బుధవారం డాక్యార్డ్‌లో లాంఛనంగా ప్రారంభించారు. తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ ప్పెదార్కర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. హైడ్రో గ్రాఫిక్ సర్వే కోసం ఐఎన్ఎస్ సంధాయక్ ఇప్పటికే భారత నౌకదళంలో సేవలందిస్తుండగా, దానికి అదనంగా ఇప్పుడు "ఐఎన్ ఎస్ నిర్దేశక్ నౌక" తూర్పు నౌక దళంచేరి .. హిందూ మహాసముద్రప్రాంతంలో అత్యంత కీలకమైన హైడ్రో గ్రాఫిక్ మేపింగ్ కోసం ఇది ఉపయోగపడనుంది. ముప్పై ఏళ్ల నుంచి సేవల అనంతరం పాత ఐఎన్ఎస్ నిర్దేశక్ 2014లో నౌకాదళం నుంచి వీడ్కోలు తీసుకుంది. దీని స్దానంలో కొత్త నౌక నిర్మాణం 2020 డిసెంబరు 1న ప్రారంభించారు. కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ సంస్థ ఈ నిర్మాణం చేపట్టింది. మే 2022లో ఈ నౌక బేసిన్ ట్రయిల్స్ నిర్వహించారు. విశాఖలోనిఐఎన్ఎస్ సర్కార్స్ లో నిర్దేశక్ కార్యకలాపాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా సెల్‌ను 2024 ఫిబ్రవరిలో ఏర్పాటు చేశారు. మే 2024లో 9నుంచి 13 వరకు కాంట్రాక్టర్ సీ ట్రయిల్స్ చేపట్టారు. జూలై 2024లో 15 నుంచి 17 వరకు ఫైనల్ మెషినరీ ట్రయిల్స్ పూర్తయ్యాయి.

కొల్‌కతా నిర్మాణ కేంద్రం నుంచి విశాఖకు ఈ ఏడాది ఆక్టోబరు 28న బయలు దేరి 30న చేరుకుంది. అక్టోబరులోనే ఈ నౌకను నిర్మాణ సంస్థ నేవీకి అప్పగించింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సంజయ్ సేథ్ మాట్లాడుతూ ఈ నౌకను కోల్కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్‌లో 80 స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించామని తెలియజేశారు సముద్ర ప్రయాణ సమయంలో స్పష్టమైన హైడ్రోగ్రాఫిక్ సర్వేకు ఈ నౌకను వినియోగించడం ఉన్నామని చెప్పారు. ఈ నౌక భారత నౌకాదడానికి అత్యంత ప్రత్యేకమైనదని ఆయన కొనియాడారు. మిత్ర దేశాలకు సైతం ఈ నౌక సేవలను అందించనున్నామని ఆయన తెలిపారు. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన ఈ నౌకలో మల్టీ బీ్న ఎకో సౌండ్, సైడ్ స్కానర్ సోనార్, అటానమస్ అండర్ వాటర్ వెహికల్ వంటి అధునాతన సాంకేతికత అందుబాటులో ఉంటుందని మంత్రి వివరించారు. అంతకుముందు తూర్పు నౌకాదళానికి చేరుకున్న మంత్రి సేథ్ సైనిక వందనాన్ని స్వీకరించారు. ఈ నౌక 110 మీటర్ల పొడవు.16 మీటర్ల వెడల్పు ఉంది. లోతు 3.9 మీటర్లు, బరువు 3813 టన్నులు కాగా, ఇందులో 230 మంది సిబ్బంది పని చేస్తారు. ఈనౌకకు కమాండింగ్ అధికారిగా కెప్టెన్ అజయ్ చౌహాన్ బాధ్యతలను నిర్వర్తిస్తారు. రెండు ఇంజన్లు ఉన్న ఈ నౌక గరిష్ట వేగం 18 నాటికల్ మైళ్లు.

# భూకబ్జాదారులపై కొరడా

>> మూడు ముక్కలాట ఆడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం అన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరునగరి లాంటి ప్రాజెక్టులను అప్పట్లో టిడిపి ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. నదుల అనుసంధానంతో అన్ని ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని అన్నారు. సీమకు తాగు, సాగునీటి సమస్య లేకుండా చేస్తామని ఎయిర్‌పోర్ట్స్, విద్య, పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్ క్లస్టర్ల కోసం 5వేల కోట్లు కేటాయించినట్లు సీఎం స్పష్టం చేశారు. కడప, ప్రకాశం, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో భూ అక్రమాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 4 లక్షల ఎకరాలకు పైగా ఫ్రీ హోల్డ్ భూముల అక్రమాలు జరిగాయని ఆరోపించారు. అందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు తీసుకువచ్చామని సిఎం స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో జరిగిన అవకతవకలన్నీ సరి చేయాల్సి ఉందని వెల్లడించారు.

జగనన్న కాలనీల్లో అనర్హులకు ఇచ్చిన ఇళ్లస్థలాల విషయంపై రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ విచారణ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అంశాలకు సంబంధించి పోలీసులకు వచ్చే ఫిర్యాదులపై జాయింట్ టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేయాలని సూచించారు. భూ అక్రమాలకు సంబంధించి లాగిన్ వివరాలను సైబర్ నిపుణుల ద్వారా తెలుసుకుని సంబంధిత వ్యక్తులపై కేసులు పెట్టాలని ఆదేశించారు. భూ ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తే తప్ప భవిష్యత్తులో ఈ తరహా నేరాలు తగ్గవన్నారు. అంతిమంగా ప్రజలు మెచ్చుకునేలా కలెక్టర్లు వ్యవహరించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ కబ్జాలు జరగకుండా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తీసుకువచ్చామని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడించారు. భూ ఆక్రమణల లాంటి వాటిని నేరంగా పరిగణిస్తూ నిందితులపై పీడీ యాక్ట్ పెట్టేలా చర్యలు చేపట్టామని వివరించారు. రీసర్వేలో చాలా పొరపాట్లు దొర్లాయని వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు. భూహక్కు పత్రాల్లో పార్టీలు, వ్యక్తుల ఫొటోలు లేకుండా ప్రభుత్వ అధికారిక ముద్రమాత్రమే ఉండేలా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

2,444 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ జరిగితే 41 వేల వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని వీటి పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 4చోట్ల జోనల్ సదస్సులు కూడా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రెవెన్యూ శాఖలో తెచ్చిన సంస్కరణల కారణంగా కేంద్రం కూడా కొన్ని ప్రోత్సాహకాలు ఇచ్చిందని తెలిపారు. ఫ్రీహోల్డ్ భూముల్లో 4.47 లక్షల ఎకరాల్లో అవకతవకలు గుర్తించామని ఇందులో 25,284 ఎకరాలు రిజిస్ట్రేషన్లు చేసేశారని ప్రస్తుతం వాటిని నిలుపుదల చేశామన్నారు. అన్నమయ్య, సత్య సాయి, చిత్తూరు జిల్లాల్లో పెద్ద ఎత్తున ఫ్రీహోల్డ్ భూముల అవకతవకలు జరిగాయని అన్నారు. అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్ పత్రాలను రద్దు చేయాలని ఆదేశించారు. వృద్ధులు యాచకుల్లా మారుతున్నారు: ప్రభుత్వానికి ప్రతిరూపంగా జిల్లా కలెక్టర్లు ప్రజల దృష్టిలో ఉంటారని సిసోడియా వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జంక్షన్ల వద్ద వృద్ధులు ఇళ్లకు దూరంగా ఉంటూ యాచకుల్లా మారుతున్నారని, వారు ఇళ్లకు దూరంగా ఉండకుండా చూడాలని సూచించారు. సీఆర్పీసీ 133 సెక్షన్ ప్రకారం వారి కుమారులు, కుమార్తెలకు నోటీసులు జారీ చేయాలని సూచించారు.

రెగ్యులేటరీ రోల్‌ను కలెక్టర్లు మర్చిపోవద్దని ఆర్పీ సిసోడియా విజ్ఞప్తి చేశారు. ఎంతమంది యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారన్నది ముఖ్యమని సిఎం వ్యాఖ్యానించారు. అమరావతి తరహాలోనే పరిశ్రమ లకు భూములిచ్చే అంశంలో స్థానిక రైతులను కూడా భాగస్వాములను చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఆర్సెలార్ మిట్టల్ పరిశ్రమ, రామాయపట్నం వద్ద బిపిసిఎల్ రిఫైనరీ ఇలా వేర్వేరు పరిశ్రమలకు భూమి అవసరమని చంద్రబాబు తెలిపారు. వివిధ రంగాల్లో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఒక పరిశ్రమ తయారు చేసిన ఉత్పత్తి మరో పరిశ్రమకు ముడి సరుకు అవుతుందని చంద్రబాబు వెల్లడించారు. డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగుల చేత అసభ్యంగా పోస్టులు పెట్టించారని ఇక భవిష్యత్‌లో ఎవరైనా ఆడబిడ్డల జోలికొస్తే ఏం చేయాలో చేసి చూపిస్తామని హెచ్చరించారు. ఆడబిడ్డల కోసం దేశమంతా అధ్యయనం చేసి చట్టాలు చేశామని నేరస్తుల గుండెల్లో రైళ్లు పరిగించేలా లా అండ్ ఆర్డర్ ఉంటుందని తెలిపారు.

రాష్ట్రంలో పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పోలీసులు వేరేవాళ్లపై ఆధారపడకుండా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. 2,812 కొత్త పోలీసు వాహనాల కొనుగోలుకు నిధులు మంజూరు చేశామని కాని గత ప్రభుత్వం పోలీసులకు బకాయిలు పెట్టిందని తెలిపారు. వీలైనంత త్వరలో వాటిని చెల్లిస్తామని తెలిపారు. ప్రతి జిల్లాలో సైబర్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నామని సీఎం అన్నారు.

# ప్రతి ఇంటికి కొళాయి నీరు

>> ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నీటి సరఫరాపై దృష్టి పెట్టాం. మంత్రి సి.ఆర్. పాటిల్ దగ్గర కూడా నేను మన రాష్ట్రానికి రూ. 70 వేల కోట్లు ఇవ్వాలని కోరాం. ఆ ప్రాజెక్టు వివరాలు మొత్తం నివేదిక రెడీ చేసి జల శక్తి మంత్రికి జనవరి, 2025 న అందచేస్తాం. నీటి నిర్వహణ, సరఫరా విషయంలోనూ పటిష్టమైన ప్రణాళిక ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందించాలనే బృహత్తర ప్రణాళికకు అంతా కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. జల్ జీవన్ మిషన్ పథకం సమర్థంగా అమలు చేసేందుకు, జిల్లావారీగా ప్రత్యేక డీపీఆర్ తయారు చేసేందుకు, పథకం ఫలాలను వినియోగించుకునేందుకు అన్ని జిల్లాల పంచాయతీరాజ్, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా విభాగం అధికారులతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజల తాగు నీటి అవసరాలను గుర్తించి ముందుకు వెళ్లాలి. జల్ జీవన్ పనులన్నీ ప్రజలకు ఫలాలు అందించాల్సిన తరుణంలో వారి సూచనలకు పెద్దపీట వేయాలి. జన వనరుల లభ్యత, వాటి నుంచి పొందాల్సిన ప్రయోజనం, ఇతర అంశాలను నిశితంగా పరిశీలించి శాశ్వతంగా ఫలితాలు అందేలా జల్ జీవన్ మిషన్ పనులను మొదలుపెట్టాలి. నేను ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సి.ఆర్.పాటిల్ గారితో సమావేశం అయినప్పుడు కూడా గత ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకంలో సమీపంలోని రిజర్వాయర్లు, ఇతర అతి పెద్ద నీటి వనరుల నుంచి నీటిని గ్రామాలకు ఇవ్వాల్సిందిపోయి భూగర్భ జలలాను బోర్ల ద్వారా అందించే ఏర్పాట్లు చేసిందని చెప్పారు.

# సంయుక్త పార్లమెంటరీ కమిటీలో ఏపి ఎంపీలు

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** జమిలి ఎన్నికల బిల్లుల పరిశీలన కోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీని కేంద్ర ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ముగ్గురు ఎంపీలకు చోటు లభించింది. మన రాష్ట్రం నుంచి బిజెపి ఎంపీ సిఎం రమేశ్, జనసేన పార్టీ ఎంఎం బాలశౌరి వల్లభనేని, టిడిపి ఎంపీ జీఎం హరీశ్ బాలయోగి, చోటు లభించింది.ఇక బారతీయ జనతాపార్టీ తరఫున అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ తరఫున ప్రియాంకా గాంధీ తదితరులకు చోటు కల్పించినట్లు తెలిసింది. ఇందులో 21 మంది లోక్‌సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. జెపిసి ప్రతిపాదనను కేంద్ర న్యాయశాఖ మంత్రి గురువారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నారు. జెపిసికి లోక్‌సభ నుంచి 21 మంది సభ్యులను నియమించారు. సభ్యులుగా ప్రియాంకా గాంధీ, మనీష్ తివారీ, సుఖదేవ్ భగత్, సీఎం రమేశ్, బాలశౌరి వల్లభనేని, జీఎం హరీశ్ బాలయోగి, పురుషోత్తం రూపాల, అనురాగ్ ఠాకూర్, భర్తృ హరి మెహతాబ్, సుప్రియా సూలే, శ్రీకాంత్ షిండే, పీపీ చౌదరీ, బాన్సురీ స్వరాజ్, విష్ణుదయాళ్ రామ్, సంబిత్ పాత్రా, అనిల్ బలూనీ, విష్ణుదత్ శర్మ, ధర్మేంద్ర యాదవ్, కల్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, సుప్రియా సూలే, శ్రీకాంత్ శిండే, చందన్ చౌహాన్ ఉన్నారు.

# కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు

>> విజేతలకు వచ్చే ఏడాది మార్చి 8న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో పురస్కారాలను ప్రదానం చేస్తారు. ఈ అవార్డు కింద లక్ష రూపాయల నగదుతో పాటు శాలువాతో సన్మానిస్తారు. తెలుగు బాషకు సంబంధించి ప్రొఫెసర్ రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి. కె. శ్రీనివాస్, జెఎస్ మూర్తి (విహారి)లు జ్యూరీలుగా వ్యవహరించారు. తెలుగు నుంచి మొత్తం 14 పుస్తకాలను జ్యూరీ సిఫారసు చేయగా పెనుగొండ లక్ష్మీనారాయణ రచించిన 'దీపిక' అభ్యుదయ సాహిత్య వ్యాస సంపుటికి అవార్డు లభించింది. పెనుగొండ లక్ష్మీనారాయణ గుంటూరులో న్యాయవాదిగా పనిచేస్తున్నారు. 1972 నుంచి అభ్యుదయ రచయితల సంఘం కార్యకర్తగా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు బాధ్యతలు నిర్వహించి, 2023లో జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్తగా ఆయన గుర్తింపు పొందారు. 1972లో సమిధ అనే కవితతో తన సాహితీ ప్రస్థాన ప్రారంభించారు. వారి తొలి గ్రంథం 'అనేక' 2004 లో ప్రచురితం కాగా, విదిత 2014 ప్రచురణయింది. దీపిక 2021లో ప్రచురణ అయ్యింది. దీపికలో పూర్తి సాధికారిత కనిపిస్తుంది. దీపికలో దర్శించిన విషయాలపై వోరప్రసాద్ (సాహితీ స్రవంతి) ప్రముఖంగా వ్యాఖ్యానించారు 'తొలి మలి తరం తెలుగు కథలు' సంకలనం గురించి వివరంగా చర్చించారు. తప్పులకు రుజువులు చూపిస్తూ సరి చేసిన వ్యాసం విలువైన సమాచారం ఇస్తుందని. పివి నరసింహారావు కాడిన గొల్ల రామవ్వకథను హరితకాంశాల నేపథ్యంలో విశ్లేషించారు. 'వైతాళికులు' సంకలనం వివాదంలో విస్మరణకు గురైన కవితా సంకలనం 'కల్పన'ను పాఠకులకు పరిచయం చేశారు. పెనుగొండ వారికి తెలుగు సాహిత్యానికి చేసిన సేవకు గాను అజో విభో కందాళం వారి జీవన సాఫల్య పురస్కారం లభించింది. గతంలో అధికార భాషా సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా పురస్కారం (2003)లో, ప్రజాకవి సుంకర సత్యవారాయణ స్మారక పురస్కారం (2003) వారి సాహిత్య కృషికి గుర్తింపుగా లభించాయి. సాహిత్య తైలంతో సదా వెలుగొందే చల్లని దీపం అతను. ఒక పరిధి వరకే పరిమితం కాని పెద్ద చుట్టుకొలత గల జీవిత వృత్తాన్ని వృత్తాంతాన్ని గీసుకొన్నారు. సరియంలో అతని వెలుగు నీడల బాజ్యం, బాంధవ్యం స్నేహ సమూహం, పరిచయాల సమాజు ఇందెన్నెన్నో ఉన్నాయని అని ముక్తాయించారు కేంద్ర సాహిత్య అకాడమీ గ్రహీత, ప్రముఖకవి, కథకుడు పాపినేని శివశంకర్ స్థానిక చరిత్ర, సంస్కృతులు బృహత్ చరిత్రలో అంతర్భాగాలు బృహత్ చరిత్ర నిర్మాణానికి ఇది దోహదం చేసి, సుసంపన్నతను సమగ్రతను చేకూరుస్తాయని వకుళాభరణం రామకృష్ణ చేసిన వ్యాఖ్య పెరుగొండ లక్ష్మీనారాయణకి బాగా నప్పుతుంది. ఎందుకంటే సాహితీవేత్త అవ్వటమేగాక, సాహితీ దరిత్రకారుడు కూడా కావడం చాలా విశేషం. పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అవార్డు దక్కడం పట్ల ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి వల్లూరు శివప్రసాద్‌లు అభినందనలు తెలిపారు. సాహిత్యరంగంలో విశేష కృషిచేసిన లక్ష్మీనారాయణకు తగిన గుర్తింపులభించిందని వ్యాఖ్యానించారు.

# వెయ్యికోట్ల పెట్టుబడులు

>> మెజారిటీ వాటాదారుగా డైకిన్ ఉంటుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే పెట్టుబడుల ప్రతిపాదన కార్యరూపంలోకి వస్తుంది. శ్రీసిటీలో నెలకొల్పబోయే యూనిట్‌తో కలిపి దేశంలో మూడు తయారీ యూనిట్లను ఏర్పాటు చేసినట్లవుతుంది. 75 ఎకరాల్లో ఏర్పాటుచేసే కర్మాగారం ఆగ్నేయాసియాలోనే అతి పెద్దది అవుతుంది. దేశంలో ప్రస్తుతం 2 మిలియన్ యూనిట్లను తయారు చేస్తున్నాం. 2030 నాటికి ఉత్పత్తి సామర్థ్యాన్ని 5 మిలియన్ యూనిట్లకు చేర్చాలన్నది లక్ష్యం. దేశీయ మార్కెట్‌లో ఏసీ విక్రయాల్లో మెజారిటీ వాటా దక్కించుకోవాలన్నదే మా ఆలోచన. ఈ ఒప్పందం వల్ల దేశీయంగా మధ్యతరగతి ప్రజలకు చౌక ధరకు ఏసీలను అందించడం సాధ్యం అవుతుంది అని సంస్థ ప్రకటనలో తెలిపింది.

# శాశ్వత సివిల్స్ స్టడీ సర్కిల్

>> లని సూచించారు. దార్శనిక ముఖ్యమంత్రి తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారని.. అంతటితో ఆగకుండా 26 జిల్లాల్లోనూ ఉచిత డీఎస్సీ శిక్షణ అందించేందుకు చొరవచూపారన్నారు. త్వరలో ఆన్‌లైన్ డీఎస్సీ శిక్షణను కూడా ప్రారంభించనున్నట్లు వివరించారు. ఒక్కో సివిల్స్ అభ్యర్థికి దాదాపు రూ. 2 లక్షలు ఖర్చవుతుందని.. ఖర్చుకు వెనకాడకుండా ప్రభుత్వం సివిల్స్ స్టడీ సర్కిల్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక భవనంలో సివిల్స్ స్టడీ సర్కిల్ కొనసాగుతోందని, ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో త్వరలో అమరావతిలో శాశ్వత ప్రాతిపదికన మంచి వాతావరణంలో సివిల్స్ స్టడీ సర్కిల్ ప్రాంగణం ఏర్పాటవుతుందని.. ఇందుకు సంబంధించి డిపిఆర్‌ను సిద్ధం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచిగా ఉపయోగించుకొని సానుకూల దృక్పథంలో యువత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఇప్పటికే తొలి మెట్టును దాటారని.. బాగా కష్టపడి చదివి, సివిల్స్ పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. సివిల్స్ కష్టం.. క్లిష్టమే అయినా సాధ్యమయ్యేదేనని.. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని పైకి ఎదగాలన్నారు. తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏమి చదవాలి? ఎలా చదవాలి? అనేదానిపై స్పష్టమైన అవగాహన ఏర్పరుచుకొని ముందుకు సాగితే సివిల్స్ విజయం సాధ్యమేనని స్పష్టం చేశారు.

# 'టోల్' వాత

>> తీవ్ర భారం పడుతోంది. రాష్ట్రంలోని అన్ని జాతీయ రహదారుల్లో కలిపి 69 టోల్‌ప్లాజాలు ఉన్నాయి. వాటిలో 65 టోల్ ప్లాజాల్లో కొత్త నిబంధనలు అమలవుతున్నాయి. విజయవాడ హైదరాబాద్ మార్గంలోని కీసర టోల్‌ప్లాజా , నెల్లూరు-చెన్నై హైవేలో ఉన్న వెంకటాచలం, బూదరం, సూళ్లూరుపేట కలిపి మొత్తం 4 చోట్ల మాత్రమే పాత నిబంధను అమలవుతున్నాయి. ఈ నాలుగు ప్లాజాల్లో 24 గంటల్లోపు ఎన్నిసార్లు రాకపోకలు సాగించినా ఒకసారి పూర్తిఫీజు, రెండోసారి సగం ఫీజు మాత్రమే తీసుకుంటారు. వీటి గుత్తేదారుల బీవోటీ గడువు 2031 వరకు ఉంది. అప్పటివరకు ఇదే విధానం కొనసాగనుంది. మిగిలిన 65 టోల్‌ప్లాజాల్లో 24 గంటల్లో ఎన్నిసార్లు రాకపోలు సాగిస్తే అన్నిసార్లు టోల్ చెల్లించక తప్పడంలేదు.

# ఫిబ్రవరి 26న 'కొలకలూరి పురస్కారాలు'

**హైదరబాద్, డిసెంబరు 18,ప్రభాతవార్త:** కొలకలూరి సాహిత్య పురస్కారాల ప్రధానం ఫిబ్రవరి 26, 2025న తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఆచార్య కొలకలూరి మధుజ్యోతి, ఆచార్య కొలకలూరి సుమకిరణ్ ఒప్రకటనలో తెలిపారు. 17 ఏళ్లుగా వివిధ ప్రక్రియల్లో ప్రధానం చేస్తున్నట్లుగానే ఈఏడాది సైతం మూడు గ్రంథాలకు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. కొలకలూరి భాగీరథీ కవిత్వ పురస్కారం, కొలకలూరి విశ్రాతంమ్మ నాటక పురస్కారం, కొలకలూరి రామయ్య పరిశోధన పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈపురస్కారాలకు తెలుగు సాహిత్యస్రష్టలు ప్రపంచంలో ఎక్కడున్నా అర్హులేనని కావున తమ గ్రంథాలను జనవరి 15లోపు పంపాలని న్యాయమూర్తుల సంఘం వీటిని పరిశీలించి పురస్కార గ్రంథాలను నిర్ణయిస్తాని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 19-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చవితి ఉ.10.03
ఆశ్లేష రా.1.59
వర్జ్యం : మ.2.18-3.58
దు.ఉ.10.22-11.06, 2) మ.2.48-3.32
శుభసమయం : ఉ.8.00-8.40
సా.4.30-5.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ఆచితూచి వ్యవహరించడం చెప్పదగిన సూచన.

**మిథునం:** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. పొదుపుపైన దృష్టిని సారిస్తారు.

**కర్కాటకం :** నూతన పెట్టుబడుల విషయంలో తొందరపాటు వద్దు వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. వ్యవహారాలు నిదానంగా పూర్తి.

**కన్య :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:** ఋణబాధలు కొంతవరకు తీరతాయి. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.

**ధనుస్సు:** సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**మకరం:** కార్యాలయంలో సాటి ఉద్యోగస్తులతో మాట పట్టింపులు వస్తాయి. ధన లాభం.

**కుంభం:** కార్యాలయంలో మీ స్థాయి పెరుగుతుంది. బరువు బాధ్యతలు కూడా అదే స్థాయితో పెరుగుతాయి.

**మీనం :** సామాజిక న్యాయములు సంఘటనలు కొన్ని కార్యక్రమములకు ఇబ్బందిని కలిగిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 247088
2nd Prize Rs.7000/- 11880
3rd Prize Rs.3500/-
03540 19364 30531 36752 37375
50748 70434 70696 83276 96809
4th Prize Rs.200/-
0497 1542 1743 2378 2396
3789 4644 8409 9005 9645
5th Prize Rs.100/-
0265 0863 1220 1370 3264
3298 6248 8382 8850 9834
6th Prize Rs.50/-
0038 2158 4849 6023 7791 9169
0039 2198 4912 6062 7867 9239
0058 2497 4936 6118 7871 9326
0231 2637 5068 6767 7885 9604
0550 2895 5207 6905 8198 9701
0764 2949 5209 6915 8337 9708
0973 3025 5314 7235 8404 9719
1055 3098 5315 7237 8421 9730
1068 3695 5368 7324 8434 9753
1157 3703 5466 7419 8498 9799
1251 3807 5522 7528 8574 9814
1356 3808 5601 7543 8678 9919
1547 3921 5611 7561 8748 9937
1640 4185 5688 7578 8756 9955
1672 4313 5744 7650 8798 9987
1830 4415 5813 7679 8875
2100 4714 5974 7719 9099

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 209569
2nd Prize Rs.7000/- 50431
3rd Prize Rs.3500/-
03966 07365 09738 53748 68873
73619 83540 84291 89883 96582
4th Prize Rs.200/-
1020 1255 1936 3103 3212
3675 4694 7130 7348 7809
5th Prize Rs.100/-
0274 1310 2717 3764 4570
5798 6092 7248 7976 8529
6th Prize Rs.50/-
0100 2076 4183 5662 7354 8584
0145 2527 4309 5773 7506 8616
0350 2821 4315 5938 7536 8667
0491 2852 4331 6140 7620 8685
0628 3000 4335 6195 7646 8733
0724 3432 4455 6289 7699 8919
0756 3543 4530 6536 7713 8957
0778 3556 4551 6657 7732 8982
0891 3632 4606 6690 7810 9154
1045 3668 4785 6761 7819 9297
1158 3685 4829 6928 7946 9458
1237 3688 4950 6959 8155 9533
1589 3917 4994 7020 8175 9648
1664 3931 5101 7044 8282 9835
1850 3950 5123 7113 8360 9946
1951 4166 5260 7145 8425
1961 4175 5559 7295 8443

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 674924
2nd Prize Rs.7000/- 99140
3rd Prize Rs.3500/-
25299 25942 39992 41473 67515
69386 71731 77710 88438 99757
4th Prize Rs.200/-
0352 1048 2130 3522 6605
6874 7487 7994 8797 9310
5th Prize Rs.100/-
0635 1221 1921 1937 2576
3316 3703 4808 5052 7245
6th Prize Rs.50/-
0045 2174 3001 4970 6563 7978
0114 2318 3020 4995 6879 8163
0231 2331 3028 5127 6883 8224
0373 2399 3091 5254 7003 8294
0526 2469 3275 5315 7012 8316
0643 2524 3350 5474 7140 8383
0850 2560 3496 5563 7163 8384
0858 2563 3519 5634 7289 8575
0926 2611 3608 5737 7388 8788
1536 2675 3694 5765 7404 8849
1666 2689 3739 5821 7408 9392
1765 2703 4030 6034 7539 9700
1812 2787 4317 6168 7622 9737
1820 2816 4337 6313 7624 9791
1840 2960 4377 6418 7638 9997
1928 2964 4894 6422 7679
2018 2971 4927 6524 7917

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 354450
2nd Prize Rs.7000/- 45995
3rd Prize Rs.3500/-
12216 18587 21423 27218 58561
63486 69053 75779 83617 92124
4th Prize Rs.200/-
0642 0663 3079 3294 4249
4666 5871 6256 6948 9754
5th Prize Rs.100/-
0522 0622 0711 1191 1382
6660 7619 8971 9272 9883
6th Prize Rs.50/-
0028 1668 3324 4398 5713 8247
0152 1676 3401 4408 5799 8392
0232 1779 3475 4430 5836 8404
0301 1967 3488 4435 5966 8462
0527 2022 3543 4461 6568 8536
0615 2067 3721 4516 6884 9195
0635 2121 3917 4665 6938 9219
0734 2236 3966 4709 7002 9234
0748 2359 4036 4787 7304 9255
0871 2397 4055 4914 7350 9398
0970 2402 4080 4924 7377 9495
0972 2534 4139 4970 7792 9607
0982 2682 4193 5183 7882 9707
1228 2863 4200 5213 8035 9811
1253 3007 4309 5424 8049 9904
1310 3064 4337 5459 8073
1358 3083 4391 5707 8208

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 267837
2nd Prize Rs.7000/- 21044
3rd Prize Rs.3500/-
00072 12097 28855 41157 43221
63158 63297 69210 86312 95145
4th Prize Rs.200/-
0036 0696 1190 2765 2804
3357 4431 5126 5907 9107
5th Prize Rs.100/-
0941 0971 1615 3200 3308
4687 6557 7730 7881 8948
6th Prize Rs.50/-
0051 1466 3296 5502 7029 8815
0078 1637 3484 5503 7210 8823
0345 1768 3714 5543 7221 8885
0459 1779 3777 5590 7251 9003
0486 1787 3979 5698 7336 9135
0504 1875 4046 5830 7381 9298
0519 1927 4290 6142 7652 9428
0596 2074 4408 6183 7758 9577
0615 2306 4417 6194 7996 9737
0740 2339 4474 6200 8073 9756
0903 2346 4636 6401 8116 9789
0921 2756 4818 6553 8245 9816
1037 2826 4944 6601 8509 9841
1040 2853 4950 6690 8619 9896
1119 2868 5023 6824 8623 9913
1328 3256 5114 6852 8755
1408 3279 5491 7008 8765

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 495412
2nd Prize Rs.7000/- 85616
3rd Prize Rs.3500/-
12584 16784 20468 30801 49495
67829 73017 76802 80883 89040
4th Prize Rs.200/-
1001 1823 3529 5882 6723
6794 6971 7044 7161 9385
5th Prize Rs.100/-
1798 2119 3199 4297 4630
4868 5384 6306 7846 8985
6th Prize Rs.50/-
0027 1259 2775 4197 6579 8374
0207 1317 2780 4288 6601 8412
0213 1424 3082 4496 6861 8490
0258 1433 3108 4501 7042 8620
0294 1596 3149 4685 7085 8727
0301 1617 3193 4789 7112 8733
0506 1712 3312 4893 7237 8925
0570 1815 3432 4978 7520 9057
0607 1942 3501 5002 7577 9101
0646 2109 3630 5103 7688 9257
0701 2234 3637 5139 7886 9262
0709 2270 3704 5345 7971 9402
0741 2366 4053 5458 8035 9627
0843 2463 4069 5949 8070 9741
0855 2635 4110 6265 8153 9767
0891 2643 4154 6387 8353
1020 2667 4194 6406 8372

THE GOVERNMENT OF BODOLAND
Results of 18/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 572983
2nd Prize Rs.7000/- 64371
3rd Prize Rs.3500/-
12658 42126 49583 49634 51747
53142 61399 64348 87386 97710
4th Prize Rs.200/-
0714 1390 2985 4020 5033
6437 6455 6604 8793 8890
5th Prize Rs.100/-
1752 2029 3169 5673 5862
6573 7096 8520 8964 9329
6th Prize Rs.50/-
0137 1688 2990 5164 6854 8599
0240 1724 3156 5197 6875 8667
0313 1843 3176 5275 6989 8738
0396 1998 3224 5605 7055 8779
0501 2064 3337 5637 7071 8909
0554 2093 3395 5672 7126 8943
0771 2447 3478 5771 7163 9024
0785 2459 3543 5835 7280 9074
0814 2552 3725 6090 7462 9155
0868 2567 3776 6135 7482 9216
1016 2623 3808 6308 7621 9290
1197 2629 4178 6322 7703 9377
1209 2802 4414 6323 7740 9519
1245 2822 4509 6470 7838 9904
1291 2837 4515 6552 7968 9983
1401 2881 4700 6592 8136
1412 2970 4994 6636 8224

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 613339
2nd Prize Rs.7000/- 73816
3rd Prize Rs.3500/-
03640 08813 09639 12085 21674
26425 40646 65796 94992 95043
4th Prize Rs.200/-
1041 1652 1972 3205 4298
4530 4826 6180 6304 6761
5th Prize Rs.100/-
0065 1068 1565 2191 2379
2648 3122 4253 8065 8894
6th Prize Rs.50/-
0016 2513 4469 5726 7002 8494
0156 2573 4566 5824 7008 8635
0265 2583 4588 6019 7042 8643
0906 2636 4621 6064 7056 8679
0913 2782 4627 6110 7070 8758
1030 3214 4695 6262 7143 8765
1086 3226 4732 6305 7374 8889
1309 3406 4868 6308 7377 9019
1407 3544 4965 6430 7432 9287
1616 3571 4971 6443 7546 9326
1636 3678 4976 6512 7586 9328
1675 3765 5049 6602 7615 9427
1793 3851 5262 6633 7819 9699
1813 3861 5285 6791 7867 9700
2020 4275 5384 6959 8057 9839
2082 4379 5452 6966 8138
2502 4399 5527 6969 8285

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 724209
2nd Prize Rs.7000/- 34681
3rd Prize Rs.3500/-
01156 15126 26946 37586 45765
79862 90186 90534 97372 98717
4th Prize Rs.200/-
0009 0370 5869 7436 7939
8342 8810 9380 9791 9961
5th Prize Rs.100/-
5076 5321 5918 6385 7226
7238 7486 7840 9049 9399
6th Prize Rs.50/-
0065 1939 3211 4565 6422 8557
0308 2043 3212 4667 6875 8591
0374 2060 3213 4766 6886 8627
0405 2073 3293 4849 7051 8708
0409 2137 3378 4884 7064 8741
0419 2164 3383 5171 7076 8771
0516 2210 3474 5559 7133 8825
0522 2231 3517 5724 7135 9102
0629 2254 3525 5733 7515 9242
0767 2579 3600 5812 7607 9379
0864 2610 3675 5884 7681 9504
0966 2783 3967 5897 7690 9612
1247 2920 4303 6139 7793 9675
1287 2970 4349 6250 7983 9732
1543 2979 4370 6301 8051 9819
1819 3073 4446 6366 8063
1835 3198 4479 6380 8407

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 132828
2nd Prize Rs.7000/- 67133
3rd Prize Rs.3500/-
00271 03996 06814 18057 26820
54373 62944 63772 84693 84931
4th Prize Rs.200/-
0042 2028 3240 3544 5255
6857 7355 7736 9086 9767
5th Prize Rs.100/-
0206 1441 2624 2856 3366
3851 5222 6594 9246 9588
6th Prize Rs.50/-
0022 2104 3187 4436 6696 8509
0290 2184 3196 4649 6710 8614
0439 2360 3255 4683 6799 8637
0442 2464 3295 4695 6926 8715
0480 2497 3302 4737 7020 9242
0494 2551 3329 4805 7067 9378
0671 2556 3449 5017 7167 9381
0879 2606 3702 5115 7222 9436
1252 2708 3758 5141 7253 9530
1343 2749 3859 5191 7373 9600
1397 2813 3890 5435 7449 9628
1431 2896 3898 5553 8026 9657
1506 2966 4172 5630 8255 9665
1668 3014 4211 5671 8300 9863
1926 3028 4276 5741 8391 9934
2029 3062 4284 5768 8399
2065 3083 4290 6218 8449

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 564715
2nd Prize Rs.7000/- 97618
3rd Prize Rs.3500/-
18401 29259 29544 31565 42357
53386 64229 75418 86196 97499
4th Prize Rs.200/-
0504 1557 2403 4611 4835
7821 7925 8823 9611 9794
5th Prize Rs.100/-
0373 4547 5189 5887 6523
8365 8430 9356 9481 9668
6th Prize Rs.50/-
0093 1834 3622 5481 6781 8508
0145 1885 3668 5644 6787 8581
0303 1983 4089 5822 7130 8840
0363 2172 4241 5832 7214 8899
0466 2188 4263 5878 7278 9020
0590 2501 4275 6006 7333 9156
0958 2508 4389 6029 7507 9339
1041 2607 4397 6135 7616 9352
1138 2624 4474 6187 7776 9406
1201 2626 4494 6250 7922 9589
1241 2751 5027 6442 7939 9676
1325 2756 5087 6539 7985 9753
1444 2800 5221 6556 7999 9790
1461 2814 5323 6585 8084 9806
1501 3287 5332 6624 8320 9860
1711 3513 5408 6635 8338
1790 3593 5414 6673 8393

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 417517
2nd Prize Rs.7000/- 41667
3rd Prize Rs.3500/-
17310 28670 39233 41275 52778
63413 74522 74579 85548 96257
4th Prize Rs.200/-
0053 0794 1048 1874 1954
2121 4190 5977 6809 8951
5th Prize Rs.100/-
0292 0454 0718 1312 2033
3900 3933 6126 7778 8304
6th Prize Rs.50/-
0142 1674 3390 5191 7378 8413
0267 1908 3544 5205 7389 8527
0397 1999 3617 5235 7443 8618
0406 2019 3784 5285 7479 8619
0453 2211 3939 5869 7626 8669
0469 2292 3943 6003 7629 8856
0594 2407 4041 6173 7634 8888
0738 2419 4218 6273 7656 8962
0750 2466 4262 6345 7688 8977
1003 2481 4358 6525 7746 9014
1044 2758 4413 6659 7861 9024
1113 2791 4570 6737 7917 9334
1204 2912 4573 6855 7924 9566
1292 3040 4588 6866 8141 9567
1465 3054 4841 6924 8181 9601
1515 3073 5100 7106 8303
1624 3319 5120 7336 8388




## పరిటాల రవి హత్య కేసులో 18 యేళ్ల తరువాత నిందితులకు బెయిల్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నేత పరిటాల రవి హత్య కేసులో అయిదుగురు నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 18 ఏళ్ళ తరువాత నిందితులకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న నారాయణరెడ్డి(ఏ-1), రేఖమయ్య(ఏ-4), రంగ నాయకులు(ఏ-5), వడ్డే కొండ(ఏ--6), ఓబిరెడ్డి(ఏ-8), కి బెయిల్ మంజూరైంది. 2005 జనవరి 24వ తేదీన అనంతపురం జిల్లా పెనుకొండలో టీడీపీ నేత పరిటాల రవిని ప్రత్యర్థులు దారుణంగా హతమార్చారు. తుపాకీతో ఆయనను కాల్చి చంపేశారు. ఈ ఘటన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించింది. ఈ హత్యకేసులో పరిటాల రవి చిరకాల ప్రత్యర్థి మద్దెల చెరువు సూరి కుట్రకు కీలక సూత్రదారిగాను, మొద్దు శ్రీనివాస్(శ్రీను) నేరుగా రవిని కాల్చి చంపినట్లు ఆరోనణలతో కూడిన కథనాలు వచ్చాయి. ప్రస్తుతం ఈ కీలక నిందితులు భౌతికంగా లేరు.

## ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ విధానంతో పరిశ్రమల ఏర్పాటుకు కృషి : సిఎస్



సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తున్న సిఎస్ ఎన్.కె.ప్రసాద్

**సచివాలయం,డిసెంబర్ 18,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనే డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా నిరంతర పర్యవేక్షణతో సకాలంలో పరి శ్రమలు ఏరా ్పటయ్యే విధంగా కృషిచేయడం జరుగుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వెల్లడించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఎస్ఐపిసి ప్రాజెక్టు మానిటరింగ్ మెకానిజమ్ పై అనగా ఎస్ఐపిసి, ఎస్ఐపిబి సమావేశాల తరా ్వత ఆయా పెట్టుబడుల ప్రతిపాదనల పర్యవేక్షణ అంశాలపై సకాలంలో తీసుకోవాల్సి న చర్యలపై సిఎస్ సమీక్షించారు. ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ అనేది ఒక సమర్ధవంతమైన డిజిటల్ ఫ్లాట్‌ఫామ్ అని దీనిద్వారా రాష్ట్రంలో వివిధ విభాగాల ద్వారా ఏర్పాటవుతున్న ప్రాజెక్టులను ట్రాక్ చేయడం ఎక్కడైనా వాటి ఏర్పాటులో అడ్డంకులుంటే వాటిని సకాలంలో గుర్తించి పరిష్క రించేందుకు ఈ విధానం ఎంతో దోహద పడుతుందన్నారు. ఇన్వెష్టర్లు ప్రాజెక్టుల పురోగతి చెక్ చేయడానికి ఇనె ్వస్టర్లు లాగిన్ అయి పరిశీలించుకోవచ్చని తెలిపారు. ప్రాజెక్టు ఏర్పాటులో బాటిల్ నెక్స్ గుర్తించి సకాలంలో పరిష్కరించేందుకు, ప్రభుత్వా లకు డేటా ఆధారిత సమాచారాలను అందించి ప్రక్రియలను వేగవంతం చేయడంలో ఈ విధానం ఎంతగానో దోహదపడుతుం దన్నారు. రాష్ట్రంలో ఐ అండ్ ఐ, ఐటి అండ్ పి ఫుడ్ ప్రాసెసింగ్ నెడ్ క్యాప్ తదితర 14విభాగాలకు చెందిన లైన్ డిపార్టుమెంట్లు ఈ ఇన్వెస్టుమెంట్ ట్రాకర్ విధానాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా ఎస్ఐపిబి ఆమోదం పొందాక సకాలంలో ఆయా యూనిట్లు ఏర్పాట య్యేలా చర్యలు తీసుకోవాలని సి.ఎస్.నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశించారు. అంతేకాక వారానికి ఒకసారి దీనిపై నివేదికలు సమర్పిం చాలని ఆదేశించారు. జిల్లాస్థాయి కలెక్టర్లు కూడా ఎప్పటికప్పుడు ఈ ట్రాకర్ డాష్ బోర్డును మానిటర్ చేయాలని సిఎస్ ఆదేశించారు.

ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదరి ్శ కె.విజయానంద్, ఎండి నెడ్ క్యాప్ కెవిఎన్.చక్రధరబాబు, పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్ ్త కిషోర్, ఆశాఖ జెడి రామలింగేశ్వరరాజు పాల్గొనా ్నరు.

## తిరుమలలోని జలాశయాలు ప్రభుత్వ జలవనరులశాఖ అధీనంలోకి!

### - ఐదు డ్యామ్‌ల భద్రత, భవిష్యత్ అవసరాలకోసమేనంటున్న టిటిడి

**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంతం తిరుమలకొండపై తాగునీటి అవసరాలకు తిరుమల తిరుపతిదేవస్థానం జలవనరులవిభాగం ఆధీనంలో ఉన్నటువంటి ఐదు ప్రధానజలాశయాలు ఇకపై రాష్ట్రప్రభుత్వం చేతిలోకి వెళ్ళిపోనున్నాయి. ఈ జలాశయాల భద్రతతోబాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వీటిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు కేంద్రజలవనరులశాఖ విభాగం అధికారులు రెండురోజులపాటు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార ప్రాజెక్టు లను తనిఖీ చేశారు. ప్రాజెక్టులు కుమారధార, పసుపుధార మినహాయించి మిగిలిన మూడు జలాశయాలు డ్యామ్‌లు ఎప్పుడో కొన్ని శతాబ్దాల క్రిందట నిర్మించనవి కావడంతో వీటి నిర్వహణ ప్రభుత్వం చేపడితే అవసరాల మేరకు మరింతగా పటిష్టం చేసే అవకాశం ఉంది. అంతేగాక ఇప్పటివరకు ఈ ఐదుజలాశయాలు టిటిడి జలవనరులవిభాగం పరిధిలో ఈఈ పర్య వేక్షణలో ఉన్నాయి. తిరుమలకు ప్రధాన తాగు నీటిని అందిస్తున్న గోగగర్భమ్‌డ్యామ్ 2,894 అడుగులు, పాపవినాశనమ్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 697.14అడుగులు, ఆకాశగంగ జలాశయమ్ 865మీటర్లు ఇక కుమారధారతీర్థమ్‌డ్యామ్ పూర్తిస్థాయినీటి మట్టం 898.24 మీటర్లు, పసుపు ధార డ్యామ్ సామర్థ్యం 898. 28మీటర్లు. ఇప్పటికే కొండపై ఉన్న ఈ జలాశయాలన్నీ పూర్తిస్థాయిలో నిండిపోవడంతో మళ్ళీ భారీవర్షం కురిస్తే పొంగి ప్రవహించి గేట్లు తెరిచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో టిటిడి ఈ జలాశ యాల నిర్వహణ, పర్యవేక్షణ ప్రభుత్వ జలవనరులశాఖకు అప్పగించేందుకు సిద్దమైంది. డ్యామ్‌ల భద్రతకు సంబంధించి పరిశీలన, ప్రణాళికలు రూపొందిస్తున్నారు. శేషాచలం కొండల్లోని ఐదు డ్యామ్‌లపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య దశాబ్దకాలంలో అనూహ్యంగా రెట్టింపవడంతో అవసరాలకు తగ్గట్లు డ్యామ్‌ల నీటిసామర్థ్యం పెంచాలని ఆలోచన చేస్తున్నారు. కేంద్రజల సంఘం ఇంజనీరింగ్ అధికారులు తిరుమలలో పర్యటించి డ్యామ్‌ల పరిస్థితి, వాటి మన్నిక,



నీటి సామర్థ్యం పెంపు, నిర్వహణ వంటి కీలక అంశాలపై సూచనలు చేశారు. డ్యామ్‌ల జాతీయభద్రత కమిటీ తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు వివరాలు రిజిష్టర్‌లో నమోదు చేశారు. దీంతో ఒకనుండి ఎప్పటికప్పుడు ఈ ఐదు నీటిజలాశయాలకు సంబంధించిన సమాచారం నమోదు చేసే వీలుంది. రెండు సబ్‌డివిజన్లుగా జలాశయాలను విభజించి భద్రత, సామర్థ్యం పెంపు అంశాలకు సంబంధించి చర్చించనున్నారు. ఇప్పటికే తిరుమలలో భక్తుల సౌకర్యాలు, సదుపాయాలు, దేవుని దర్శనాలపై దృష్టిసారించారన్నారు.

## తెలుగుదేశం పార్టీ యూట్యూబ్ హ్యాక్

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధికారిక యూట్యూబ్ ఛానల్ హ్యాక్ అయింది. బుధవారం ఉదయం నుంచి ఛానల్ ఓపెన్ కావడంలేదు. ఎర్రర్ మెసేజ్ వస్తోందని, స్ట్రక్ అయినట్లు చూపిస్తోందని టీడీపీ నేతలు తెలిపారు. యూట్యూబ్ ఛానల్ ను పునరుద్ధరించేందుకు పార్టీ టెక్నికల్ వింగ్ ప్రయత్నిస్తోందని వివరించారు. దీనిపై యూట్యూబ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేశామని, ఛానల్ ను పునరుద్ధరించేందుకు యూట్యూబ్ సాయం తీసుకుంటున్నామని టీడీపీ సాంకేతిక విభాగానికి చెందిన నిపుణులు తెలిపారు. ఈ సాయంత్రంతలలోపుతెలుగుదేశం పార్టీ అధికారి యూట్యూబ్‌ను సరిచేసే రీతిలో సాంకేతిక నిపుణులు చర్యలు ప్రారంభించారు.

## తిరుమల సమాచారం

### వేద విద్యావ్యాప్తికి, పరిరక్షణకు విశేష కృషి

#### - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాతవార్తప్రతినిధి:** వేదవిద్యావ్యాప్తికి, వేదపరిరక్షణకు ధార్మికసంస్థ టిటిడి విశేష కృషి చేస్తోందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఉద్ఘాటించారు. వేదవిద్యలో ఉన్నతస్థాయి పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. వేదపరిశోధనలో భాగంగా వేదాల్లోని విజ్ఞానాన్ని బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. బుధవారం తిరుపతిలోని ఎస్వీ వేదవిశ్వ విద్యాలయాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు సందర్శించి కార్యకలాపాలపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006లో టిటిడి వేదవిశ్వ విద్యాలయాన్ని ప్రారంభించిందన్నారు. త్రికోణమితి, వేధిక్‌మేథ్స్, ఖగోళశాస్త్రం వంటి అంశాలు వేదాల్లో ఉన్నవేనని తెలిపారు. సామాన్యప్రజలందరికీ ఈ విషయాలు తెలియాల్సి న అవసరం ఉందన్నారు. ప్రాచీన తాళపత్ర గ్రంధాలను సేకరించి, పరిష్కరించి డిజిటలైజేషన్ చేసేందుకు తగిన చర్యలు తీసుకుని తద్వారా వాటిని జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. భవిష్యత్తులో కూడా వేదాల్లోని సైన్స్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి హిందూ ధర్మపరిరక్షణకు కృషి జరుగుతుందని ఇఒ చెప్పారు. అనంతరం విశ్వవిద్యాలయంలో విద్యార్థుల తరగతి గదులు, హాస్టళ్ళు, రికార్డింగ్ స్టూడియో, తాళపత్ర గ్రంధాలు పరిశీలించారు. వేదవాఙ్మయంకు చెందిన సేవధి పుస్తకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ గౌతమి, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణాసదాశివమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య రాధాగోవిందత్రిపాఠి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### టిటిడి స్థానిక ఆలయాల్లో పెద్దజీయరుకు మర్యాద



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడిలో స్థానిక ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల నిత్య కైంకర్యాలు పర్యవేక్షించే పెరియకోయిల్ కెల్విఅప్పన్ వఠగోప రామానుజ పెద్దజీయర్‌స్వామికి స్థానిక ఆలయాల్లో పెద్దమర్యాద జరిగింది. బుధవారం ఉదయం తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం, కోదండ రామస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయాల సందర్శ నకు విచ్చేసిన పెద్దజీయర్‌స్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు సాంప్రదాయంగా ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయాల్లో అర్చకులు, టిటిడి అధికారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎప్ఎసిఎఒ బాలాజీ పెద్దజీయర్ ఆశీర్వాదం అందుకున్నారు.

### శ్రీవారి ఆశీస్సులతో లోకం సుభిక్షంగా ఉండాలి

#### - జగద్గురు అభినవోద్దండ విద్యాశేఖరభారతిస్వామి



**తిరుమల,డిసెంబర్ 18ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో, స్వామివారి నామం జపంతో లోకం సుభిక్షంగా ఉంటుందని పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి జగద్గురు అభినవోదండ విద్యాశేఖర భారతిస్వామి తెలిపారు. ప్రజలు కూడా దైవనామస్మరణ, భక్తి భావంతో మెలగాలన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని ఆలయం వద్దకు విచ్చేసిన విద్యాశేఖరభారతిస్వామికి , శిష్యులకు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ సాంప్రదాయంగా స్వాగతం పలికారు.

ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వామికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీసిటీ నుంచి లక్ష 'మేడ్ ఇన్ ఇండియా' వాహనం విడుదల

**సత్యవేడు, డిసెంబరు 18 ప్రభాతవార్త:** శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా పరిశ్రమ (ఐఎంఐ) తమ ప్లాంటులో తయారైన లక్షవ మేడ్ ఇన్ ఇండియా వాహనాన్ని విడుదల చేయడం ద్వారా మరో ముఖ్యమైన మైలురాయిని అధికమించింది. దీనిని పురస్కరించుకుని బుధవారం పరిశ్రమ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, టీహెచ్‌కే డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ గ్రూప్(ఎస్‌జేసీజీ) ఛైర్మన్ సాడో అతిథులుగా పాల్గొన్నారు. శ్రీసిటీ ప్లాంటులో లక్ష వాహనాలు విడుదల పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఐఎంఐ ప్రెసిడెంట్, ఎండీ రాజేష్ మిట్టల్, ఇది తమ సంస్థ నాణ్యత, నిబద్ధతకు నిదర్శనంగా వ్యాఖ్యనించారు. ఏపీ ప్రభుత్వం శ్రీసిటీ ఎండీ అద్భుత సహకారానికి కృతజ్ఞతలు చెప్పిన ఆయన నైపుణ్యం కలిగిన మానవ శక్తి, అధునాతన సాంకేతికత, అగ్రశ్రేణి పని ప్రక్రియల ద్వారా ఈ ఘనత సాధించామన్నారు. తమ సిబ్బందిని ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డిప్లమా హోల్డర్‌ల ప్రతిభను ఆయన ప్రశంసించారు. చిత్తూరు, డిసెంబర్ 18 ప్రభాతవార్త: రాష్ట్ర పోలీసుశాఖలో నేర పరిశోధనలో ప్రతిష్టాత్మకంగా ఇవ్వబడే అవార్డ్ ఫర్ బెస్ట్ క్రైమ్ డిటెక్షన్(ఎబిసిడి) అవార్డును చిత్తూరు జిల్లా పోలీసులు సాధించారు. గుడిపాల మండలంలో జులై 7వ తేదీ జరిగిన ఎటిఎం దొంగతనం కేసులో కరుడుగట్టిన అంతర్‌రాష్ట్ర నిందితుడిని అరెస్టు చేసినందుకు ప్రతిష్టాత్మకమైన ఎబిసిడి అవార్డులో మొదటి స్థానంను చిత్తూరు వెస్ట్ పోలీస్ సర్కిల్ సాధించింది. రాష్ట్ర పోలీసు శాఖ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎబిసిడి అవార్డులను ప్రదానం చేస్తోంది. 7 జులై 2024లో గుడిపాలలో చోటు చేసుకున్న ఎటిఎం దొంగతనం కేసును అత్యంత త్వరితంగా పరిష్కరించి చాకచక్యంగా ఒక నిందితుడిని అరెస్టు చేయడంలో సాహసోపేతమైన నైపుణ్యాన్ని చూపిన చిత్తూరు వెస్ట్ సర్కిల్ పోలీసుల కృషిని గౌరవిస్తూ మొదటి బహుమతి ఒక లక్ష రూపాయలు ప్రదానం చేశారు. విజయవాడ డిజిపి కార్యాలయంలో నిర్వహించిన ఎబిసిడి అవార్డుల ప్రదానోత్సవంలో డిజిపి హెచ్ ద్వారక తిరుమలరావు చేతుల మీదుగా సిఐడి అడిషనల్ డిఐజి రవిశంకర్, లా అండ్ అర్డర్ ఐజి శ్రీకాంత్‌ల సమక్షంలో చిత్తూరు జిల్లా ఎస్పీ విఎన్ మణికంఠ చందోలు, గతంలో చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన రవిశంకర్‌రెడ్డి, టెక్నికల్ టీమ్ సభ్యులు ఎస్ఐ దేవరాజులు, గోపి, నవీన్‌లు ఈ అవార్డును అందుకున్నారు.



## కర్నూలులో వివాహ వేడుకకు హాజరైన మాజీ సీఎం జగన్

### వివాహానంతరం పార్టీ ముఖ్య నాయకులతో భేటీ

**కర్నూలు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కర్నూలు పర్యటనకు వచ్చారు. రెండు రోజుల క్రితం ఖరారైన ప్రోగ్రాం మేరకు జగన్ బెంగుళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్లో కర్నూల్ కు వచ్చారు. జగన్ వస్తున్నారని సమాచారంతో ఉమ్మడి జిల్లాలోని పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో వివాహానికి హాజరయ్యారు. కర్నూలులోని జీఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు జగన్ హాజరయ్యారు. నూతన వధూవరులు డాక్టర్ కె. చతుర, డాక్టర్ కె. నిఖిల్‌లకు వివాహ శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించారు. వివాహనంతరం పార్టీ ముఖ్య నాయకులతో జగన్ భేటీ అయ్యారు అయితే పార్టీకి సంబంధించిన విషయాలు పెద్దగా మాట్లాడలేదని కేవలం పలకరింపులతో సరిపెట్టాడని సమాచారం. కాగా ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ కూడా వివాహానికి హాజరయ్యారు.

## జనవరి రెండోవారంలో ఫ్లెమింగో ఫెస్టివల్

**సూళ్లూరుపేట, డిసెంబర్ 18 ప్రభాతవార్త :** సూళ్లూరుపేటలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తూ వస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను తిరిగి నిర్వహిం చేందుకు సన్నాహాలు ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఇతర అధికారులతో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఫెస్టివల్ నిర్వహణ కోసం చేపట్టాల్సి న పనులు, నిధులు, ఇతర పనులపై చర్చలు కొనసాగించారు. కొన్నిరోజుల క్రితం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విజయవాడకు వెళ్లి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని కలిసి ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణకు నిధులు కేటాయించాలని కోరడం, అందుకు ఆయన స్పందించి నిధులు కేటాయింపునకు హామీ ఇవ్వడంతో పండుగ నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. ఇందులో భాగంగా విజయవాడలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తిరుపతి జిల్లా కలెక్టర్‌తో ఈ విషయమై మాట్లాడినట్లు సమాచారం.

## ఆర్టీసి ఉద్యోగులకు రాత్రి భత్యం చెల్లింపు

**విజయవాడ డిసెంబర్ 18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీలోని దూరప్రాంత సర్వీసుల్లో విధులకు వెళ్లే డ్రైవర్, కండక్టర్లకు నైట్‌అవుట్ భత్యం రూ.150 చొప్పున చెల్లించేలా ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. కొన్ని నెలలుగా ఈ భత్యాలు నిలిపేయడంతో ఉద్యోగ సంఘాలు పదే పదే విజ్ఞప్తులు చేయడంతో ఆర్టీసీ అధికారుల నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదన వెళ్లింది. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దీనిపై దృష్టి సారించడంతో తాజాగా ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చింది. 6 గంటలకు పైగా రాత్రి సర్వీసులో విధులకు వెళ్లే సిబ్బంది కి రోజుకు రూ.150 చొప్పున జీతంతో పాటు చెల్లించనున్నారు. దీనివల్ల నిత్యం 3 వేల రాత్రి సర్వీసుల్లో విధులకు వెళ్లే డ్రైవర్ , కండక్టర్లకు మేలు చేకూరనుంది. ఈ ఉత్తర్వులపై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కార్మిక పరిషత్, స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ వేర్వేరు ప్రకటనల్లో హర్షం ప్రకటించాయి . 2022 లో పీఆర్సీ అమలైనప్పటి నుంచి నైట్‌అవుట్ భత్యాల బకాయిలు చెల్లించాలని ఎన్ఎంయూఏ కోరింది. ఈ ఏడాది జులైలో భత్యాలు ఆపేశారని, అప్పటి నుంచి బకాయిలు అందజేయాలని ఈయూ డిమాండ్ చేసింది. గత ప్రభుత్వ జీవోలో స్పష్టత లేకపోవడంతోనే ఈ చెల్లింపుల్లో జాప్యం జరిగిందని కార్మిక పరిషత్ పేర్కొంది.

## వారం లోపల శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి!

### అనుబంధ ఆలయాలకు పాలకమండళ్లు: ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తిశ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 18 ప్రభాతవార్త** వారం రోజుల లోపల శ్రీకాళహస్తీశ్వరుని ధర్మకర్తల మండలి నియామకం జరుగుతుందని ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వివరించారు. బుధవారం శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ కోసం పాటు పడిన కార్యకర్తలకు గుర్తింపు వస్తుందని ఆయన వివరించారు. నిజమైన, పార్టీ కోసం పాటు పడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వివరించారు. దాంతో 'పదవులను ఆశిస్తున్న వారిలో ఆశలు చిగురించాయి'. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఉన్న నామినేటెడ్ పదవుల్లో ప్రధానంగా కీలకంగా శ్రీకాళహస్తీశ్వరాలయం దేవస్థానం ఉంది. దీనికి అనుబంధంగా పలు దేవాలయాలున్నాయి. వాటికి కూడా వారం రోజుల్లో నామినేటెడ్ పదవులు అందిస్తామని సుధీర్‌రెడ్డి వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలికి సంబంధించి తాను ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు వివరించామన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన వివిధ సమస్యలు, నిధులకు సంబంధించి చర్చించినట్లు సుధీర్‌రెడ్డి తెలిపారు. బోర్డు నియామకం జరుగుతుందని ప్రకటించిన శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఎవరు అనే అంశాన్ని ప్రస్తావించలేదు. అయితే ఎన్నికల తరువాత మొదటి నుంచి ఎంఎల్‌ఏ మాజీ మార్కెటింగ్ ఛైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడుకు దేవస్థానం పగ్గాలను అందించాలని సూచన ప్రాయంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మూడు సార్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనూ, ఒకటి రెండు సార్లు యువ మంత్రి నారాలోకేష్‌తో చెంచయ్యనాయుడును భేటి చేయించారు. నామినేటెడ్ పదవులు కోరుతున్న వారిలో ఎంఎల్‌ఏ జోష్



నింపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తలను సంతృప్తి పరచుటకు గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా, మంత్రిగా ఉన్నపుడు అనుబంధ ఆలయాలకు జీర్ణోద్ధారణ కమిటీలను ఏర్పాటు చేసి పార్టీ కార్యకర్తలకు, ద్వితీయ శ్రేణి నాయకులకు గుర్తింపు ఇచ్చారు. అదే దారిలో నేడు ఆయన తనయుడు సుధీర్‌రెడ్డి పయనిస్తున్నారు. అనుబంధ ఆలయాలు ఊరందూరు, బొక్కసం పాళెం, అగస్త్యేశ్వరాలయం, పూడిలోని ఆలయం, ప్రసన్న వరదరాజాస్వామి ఆలయం, దుర్గాంబ ఆలయం సుబ్రమణ్యం స్వామి ఆలయం, వేయిలింగాల కోన, పనస కోనలు ఉన్నాయి. దాదాపు సుమారు వందమందికి నామినేటెడ్ పదవులు అందించే అవకాశం ఉంది.

## హైకోర్టులో హోంగార్డులకు ఊరట

**విజయవాడ,డిసెంబరు 18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టులో ఊరట లభించింది., కానిస్టేబుళ్ళ భర్తీలో హోంగార్డులను ప్రత్యేక కేటగిరిగా పరిగణించాలని ఏపీ హైకోర్టు తెలిపింది. ఈ మేరకు స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డును ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఆరు వారాల్లో ప్రత్యేక మెరిట్ జాబితా తయారి పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

## పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదం

### - పలువురికి గాయాలు

**అనంతపురం, డిసెంబర్ 18 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా యాడికి మండలం పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీలో బుధవారం సాయంత్రం జరిగిన ఓ సంఘటనలో పలువురు తీవ్రంగా గాయపడటంతో తాడిపత్రి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. ఫ్యాక్టరీలోని బొగ్గు ఫ్లోర్‌లో జరిగిన ప్రమాదంలో ఐదుగురు తీవ్రంగా గాయపడినట్లు, ఒకరి పరిస్థితి ఆందోళన కరంగా ఉన్నట్లు సమాచారం. ఈ సంఘటన బహిర్గతం కాకుండా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్వాహకులు రహస్యంగా చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ సంఘటన జరిగిన వెంటనే యాడికి పోలీస్‌స్టేషన్ నుంచి పోలీసులు అధికారులు, సిబ్బంది ఫ్యాక్టరీకి తరలి వెళ్లారు. యాడికి మండలం బోరెడ్డిపల్లి వద్ద ఉన్న పెన్నా సిమెంట్ ఫ్యాక్టరీని అదాని సంస్థ కొనుగోలు చేసినట్లు తెలియవచ్చింది.

## రైల్వే ఆర్‌పిఎఫ్ సిబ్బందికి జీవన్ రక్షాపధక్ అవార్డులు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 18,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు రైల్వే రక్షక దళం సిబ్బందికి రైల్వే మంత్రి జీవన్ రక్షాపధక్ అవార్డులు లభించాయి. విధుల నిర్వహణలో నిత్యం అప్రమత్తంగా ఉంటూ అసాధారణమైన అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నందుకు గుర్తింపుగా రైల్వే మంత్రి అవార్డు లభించింది. సికింద్రాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ పోస్ట్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులను నిర్వర్తిస్తున్న టి నాగార్జునరెడ్డికి, రైల్వే మంత్రి మహిళా, బాల్ సురక్షా పదక్, హైదరాబాద్‌లో ఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులను నిర్వర్తిస్తున్న దూదేకుల హుసేనయ్యకు జీవన్ రక్షా పధక్ లభించాయి. టి నాగార్జునరెడ్డి, ఆర్‌పిఎఫ్ సబ్-ఇన్‌స్పెక్టర్ : సికింద్రాబాద్‌లోని ఆర్‌పిఎఫ్ పోస్ట్ సబ్-ఇన్‌స్పెక్టర్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్‌కి ఇంచార్జ్ టి.నాగార్జునరెడ్డి మానవ అక్రమ రవాణా ముప్పును ఎదుర్కోవడంలో అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శించారు. అతని నాయకత్వంలో 67మంది పిల్లలను వెట్టిచాకిరి, లైంగిక వేధింపుల కోసం బంధించబడిన మానవ అక్రమ రవాణాదారుల నుండి రక్షించబడ్డారు. అదనంగా అతని 'బృందం ఆపరేషన్ నాన్హే ఫరిస్తే' ద్వారా సంరక్షణ, రక్షణ అవసరమైన 187మంది మైనర్ పిల్లలను రక్షించింది, సామాజిక బాధ్యత మరియు దుర్బల జీవితాల రక్షణ పట్ల అతని అచంచలమైన నిబద్దతను ఉదాహరణగా చూపింది. అదనంగా, సామాజిక బాధ్యత, దుర్బల జీవితాల రక్షణ పట్ల అతని అచంచలమైన నిబద్దతకు నిదర్శనంగా ఆయన బృందంచే ఆపరేషన్ నాన్హే ఫరిస్తే ద్వారా సంరక్షణ, రక్షణ అవసరమైన 187మంది మైనర్ పిల్లలు రక్షించబడినారు. ఆయన సేవలకు గుర్తింపుగా 'మహిళా బాల్ సురక్షా పదక్' అవార్డును అందుకున్నారు. ఉమ్దానగర్ రైల్వేస్టేషన్‌లో దూదేకుల హుసేనయ్య, ఆర్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్, హైదరాబాద్, డ్యూటీలో ఉండగా లోకో పైలెట్ పదే పదే హెచ్చరించినప్పటికీ రైలు సమీపిస్తున్నట్లు తెలియక, రైలు పట్టాలు దాటుతున్న వ్యక్తిని గమనించి ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గుర్తించి సమయస్ఫూర్తితో వ్యక్తి వద్దకు పరుగెత్తి అతన్ని సురక్షితంగా రక్షించారు. తన వ్యక్తిగత ప్రమాదాన్ని సైతం లెక్కచేయకుండ ప్రదర్శించిన అతని సాహసోపేతమైన చర్య విజయవంతంగా ఒక ప్రాణాన్ని కాపాడింది. ఆయన సేవలకు గుర్తింపుగా 'జీవన్ రక్షా పదక్' అవార్డును అందుకున్నారు.

నేరస్తులను శిక్షించటమే ప్రధానం కాదు. నేరం చేయడానికి ఏ పరిస్థితులు పురికొల్పుతున్నాయో వాటిని తొలగించడం ముఖ్యం.

-ఆల్బర్ట్ కామూ

# చలి పంజా

ప్రకృతి బీభత్సాలను తట్టుకోవడానికి అలవాటు పడిన తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఇప్పుడు చలి పంజా విసిరింది. గత ఏడాది అత్యధిక ఉష్ణోగ్రతల మధ్య కొట్టుమిట్టాడిన జనం ఈసారి మరో కొత్త అనుభవాలను చవిచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కైతే బంగాళాఖాతంలో అల్పపీడనాలతో ఉష్ణోగ్రతలు తగ్గిపోయి సరిగ్గా పంట పనలమీదనో, కళ్లాల్లోనో ఉండగా రైతాంగం విలవిల్లాడే సమయం. గత రెండు నెలలుగా పదేపదే వర్ష సూచనలున్నాయి. అదే రైతాంగానికి శాపమైంది. ఇక తెలంగాణను చలి గాలులు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. ఇలాంటి వాతా వరణాల మధ్య రెండు రాష్ట్రాల ప్రజలు బాగా సతమతమవుతున్నారు. జనం గజగజ వణుకుతున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పది డిగ్రీల్లోపు ఉష్ణోగ్రతలు నమోదవడం ప్రమాదకర సంకేతాలు. మంగళ, బుధవారాల్లో చలి తీవ్రత ఎక్కువగానే ఉంటుందని వాతావరణశాఖ ముందుగానే పసికట్టింది. బారెడు పొద్దెక్కినా బయటికి రాలేకపోతున్న జనం ఇప్పటికే అనారోగ్య ఇబ్బందులతో సతమతమౌతున్నారు. భయం భయంగా మంచం మీద దుప్పటి ముసుగుతన్ని పడుకున్నా వారి పరిస్థితి ఆందోళనకరమే. ఇలాంటి సందర్భంలో మధుమేహగ్రస్తులకు డాక్టర్ల హెచ్చరికలు ఉండనే ఉన్నాయి. ఇవన్నీ వృద్ధులు స్వయంగా అనుభవిస్తున్న బాధలే. ఈ చలిగాలులకు ఇంతవరకు దేశంలో 269 మంది వృద్ధులు చనిపోయారని నమో దు. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలులతో ఏపీ, తెలంగాణాలో ఉష్ణోగ్రతలు కనిష్టానికి పడిపోయాయి. తెలంగాణలో మరో రెండు రోజుల పాటు పలు జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించిన విషయం విదితమే. సోమవారంతో పోలిస్తే మంగళవారం తెలంగాణలోని ఉమ్మడి ఏడు జిల్లాల్లోని ఉష్ణోగ్రతలు మరింతగా తగ్గినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఆదిలాబాద్ జిల్లాబేలాలో 5.8 డిగ్రీలలో చలితీవ్రత ఎక్కువగా ఉంది. చలి ధాటికి తట్టుకోలేని ఇద్దరు మావల వాసులు మృతి చెందారు. అత్యల్పంగా సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు తక్కువగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తూనే ఉంది. తెలంగాణలోని ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో శీతలగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో ఎల్లుండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పలు ప్రాంతాల్లో కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం రానున్న 2 రోజుల్లో మరింత బలపడి పశ్చిమ వాయువ్య దిశగా తమిళనాడు తీరం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ అధికారుల అంచనా. దీని వలన ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి కష్టకాలమే. ధాన్యం కళ్ళాలలో ఉంది. వాతావరణ హెచ్చరికలున్నా రైతు తమ కళ్లాల్లోని ధాన్యాన్ని జాగ్రత్త పెట్టుకునేందుకు నానా అవస్థలు పడుతున్నాడు. ఇప్పుడు ప్రభుత్వం పూనుకుని టార్పాలిన్‌లిస్తామనడం ఆహ్వానించదగినది. ఈ చలికి మూగజీవాలు కూడా తట్టుకునే పరిస్థితి లేదు. వాటి సంగతి పట్టించుకునే పరిస్థితి పెంపకందారులకు లేకపోవడం విచారకరం. ఈ వాతావరణంలో ఉదయం వేళల్లో పొగమంచు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖహెచ్చరిస్తోంది. ఈపొగమంచుకు మామిడిపూతపై పెద్దగా ప్రభావం చూపుతుంది. ఇదికూడా నష్టదాయకమే. ఉపరితల ఈశాన్య దిశలో చలిగాలులు గంటకు 26 కి.మీ వేగంతో వీచే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్‌లో బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత29.6 డిగ్రీలు కాగా, కనిష్ఠ ఉష్ణోగ్రత 11.9డిగ్రీల సెల్సియస్. ఇప్పుడు గాలిలో తేమ 65 శాతంగా పేర్కొన్నారు. తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో రాగల మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. పలుజిల్లాల్లో భారీవర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలో సోమవారం 3.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఈ ఏడాది తొలిసారి సోమవారం ఏజెన్సీలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతకు గిరిజనులు వణుకుతున్నారు. అల్పపీడనం ఏజెన్సీ ప్రాంతాలలో మరింతగా చలి వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 16 ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలలోపే నమోదయ్యాయి. తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని అన్ని జిల్లాల్లో మంగళవారం చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య తిరిగే బస్సులు, రైళ్లు కూడా ముందు దారి కానక ఆలస్యమవుతున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడన పీడనంతో మూడు రోజుల తర్వాత వాతావరణంలో కొంత మార్పు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎండాకాలం ఎండలు, వానాకాలం వర్షాలు మాత్రమే వస్తాయన్న గ్యారంటీ ఏమీ లేదు. అసలే గ్లోబల్ వార్మింగ్‌లో ప్రపంచమంతా వాతావరణ పర్యావరణ సమతుల్యత విషయమై ఆందోళన చెందుతున్న పరిస్థితుల్లో ఈ చలి గాలులకు జాగ్రత్తలు తీసుకోవడం ఒక్కటే ముందున్న పరిష్కారం.



ఇంద్రియపరమైన విషయాలతో ఎంతగా మనిషి తెగతెంపులు చేసుకుంటాడో, అంతగా అతడు భగవంతుని పట్ల ఆకర్షితుడవుతాడు.

రమణ మహర్షి



ధనం ఉండి మిత్రులను సంపాదించడం సులభం. అది లేకుండా మిత్రులను కలిగి ఉండటం గొప్పతనం.

బెర్ట్రండ్ రస్సెల్

## ప్రజావాక్కు



### కల్తీ ఆహారంలో తెలుగు రాష్ట్రాలు ముందు

కల్తీ ఆహారంలో మాత్రం మన తెలుగు రాష్ట్రాలు దేశంలోనే అగ్రస్థానంలో నిలిచాయి. కల్తీ ఆహారం తినడం వల్ల వలన వేలాదిమంది అనారోగ్యం పాలవుతున్నారు. మానవాళికే ప్రమాదకరంగా మారిన ఈ కల్తీని సమర్థవంతంగా నిరోధించి, కల్తీసురుల ఆటకట్టించే చట్టాలే కరువయ్యాయి. నేషనల్ క్రైమ్స్ బ్యూరో ఇటీవల 19 నగరాల్లో ఆహార నాణ్యతపై తనిఖీలు చేయగా హైదరాబాద్ దేశంలోనే 246 కేసులతో అగ్రస్థానంలో నిలిచిందని, ఇది దేశ వ్యాప్త కేసుల్లో 84శాతమని బ్యూరో గణాంకాలతో సహా ప్రకటించడం ఆరోగ్యరంగ నిపుణులను ఆందోళనపరుస్తోంది. ఈపరిస్థితుల్లో ప్రభుత్వపర్యవేక్షణపెరగాలి. ఆహార భద్రత, పరిరక్షణ, ప్రమా ణాలను ఎప్పటికప్పుడు తనిఖీచేయాలి. దీనికి ప్రత్యేకంగా ప్రభుత్వం ఆహార భద్రత, ప్రమాణాల అధికారులను (ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల) నియమించాలి.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### స్వయంకృతాపరాధం

నిన్న మొన్నటివరకు తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్‌ఎస్ పాలించింది. ఇప్పుడు కాంగ్రెస్ పాలిస్తోంది. నాలుగేళ్ల తరువాత మరో పార్టీ వారెవరో పాలనా పగ్గాలను అందుకోవచ్చు. అయితే బిఆర్‌ఎస్ నాయకులు ఇవేమీ ఆలోచించడం లేదు. తెలంగాణ ఎప్పటికీ తమదేనని పాలన ఎలా ఉన్నా ప్రజలు తమనే ఎన్నుకుంటారని కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి అని భావించారు. తీరా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేసరికి భరించలేకపోతున్నారు. అధికారం లేకుండా ఉండలేకపోతున్నారు. దీక్షలు చేస్తున్నారు. సమస్యలు సృష్టిస్తున్నారు. ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారు.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అంతం కాని అవినీతి

అవినీతిని అంతం చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన బిజెపి అవినీతిని అంతం చేయలేకపోయింది. పైపెచ్చు ఆ పార్టీ నాయకులే అవినీతి కూపంలో కూరుకుపోయారు. అవినీతి పరులతో స్నేహం చేస్తూ వారి నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. ఎన్నికల సమయంలో ఆ డబ్బులను వినియోగిస్తూ గొప్ప విజయాలు సాధిస్తున్నారు. అవినీతిని అంతం చేస్తామని వాగ్దానాలు మాత్రమే చేస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### సంపదొక్కటే కాదు..

నేడు సమాజంలో ప్రతివారూ సంపాదన కోసం సంపద కోసం పరుగులు తీస్తున్నారు. ఇది కొంత వరకు మంచిదే. కష్టపడి సంపాదించిన డబ్బునిలుస్తుంది. కానీనేడు అడ్డదారిలో అక్రమంగా ధనం సంపాదిస్తున్నారు. ఇలా సంపాదించిన డబ్బుతో జల్సాలు విలాస జీవితం గడుపుతున్నారు. వీరికి విలువలూ పట్టవు. డబ్బే ప్రధానం. వీరివల్ల సమాజానికి ఎంతో హాని కలుగుతుంది. ఇక వారిని చూసి సామాన్యులు సైతం ఆ విధమైన విలాస జీవితం గడపాలని నానా తిప్పలు పడుతున్నారు. చేయరని పనులన్నీ చేస్తున్నారు. డబ్బే ప్రధానంగా మానవ సంబంధాలకు రక్త సంబంధాలకు తిలోదకాలు ఇస్తున్నారు. మోసాలు అక్రమాలు హత్యలు ఇవ్వన్నీ మనిషిలో డబ్బు పట్ల పెరిగిన అతి వ్యామోహం వల్ల కలుగుతున్న చెడు పరిణామాలు. సంపద కోసం మంచి మార్గాన్ని ఎంచుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### దేశంలో తొలగని పేదరికం

పౌష్టికాహారం లభించక ప్రతిరోజు ఎంతో మంది చిన్నారులు మరణిస్తున్నారు. లెక్కకుమించి ఆకలి చావులు నమోదు అవుతున్నాయి. నిత్యావసర ధరలు అందుబాటులో లేకపోవడం, నిరుద్యోగం వంటివి ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చేసాయి. అన్నదాతలు వంచనకు గురై మరోసారి ఉద్యమబాట పట్టారు. పరిస్థితులు ఇలా ఉంటే అంతా బావుందని భారత్ వికసిస్తోందంటూ కేంద్రప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది.

-మిథునం, హైదరాబాద్

### నియంత పాలన నుండి విముక్తి

నియంత పాలన నుండి బయటపడ్డ సిరియా ఒకవైపు మతచాందస వాదంలో చిక్కుకోకుండా ఉండాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు సిరియా ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాల్ అదే. ఒకవైపు అభివృద్ధి చెందిన దేశాలు సహజ వనరులు కలిగి ఉండి చిన్న పరిమాణంలో ఉన్న దేశాల పైన ఆధిపత్యం వహించడం వల్లనేసిరియా యుద్ధం సంభవం అయ్యింది. అయితే ఇది ఎంత మంది మానవాళికి మానవ వనరులుకు విఘాతం కలిగించింది అనేది ఇక్కడ ఆలోచించాల్సిన విషయం. మానవ వనరులు లేని అభివృద్ధి లేదా మానవ వనరులు లేని మనుషులు లేని ప్రపంచం ఎందుకు అనిపిస్తుంది. ప్రపంచం ఒక సప్త చేతనావస్థలోకి జారుకుంటుందేమో అన్న అనుమానం కలుగుతోంది. మరొకవైపు ప్రపంచాన్ని సంకటపరిస్థితులలోకి నెడుతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

మనవి
ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# పేదరికమే బాలకార్మిక వ్యవస్థకు మూలం!

**పేదరికానికి, బాలకార్మిక వ్యవస్థకు అవినాభావ సంబంధం ఉంది. పేదరికం పోకుండా బాలకార్మిక వ్యవస్థ తొలగిపోదు. పేద కుటుంబాలు, తమ ఆర్థికపరిస్థితుల వల్లే పిల్లలను పను లకు పంపుతున్నారు. పేదల ఆర్థిక పరిస్థితి మారితే, వారి పిల్లలు బాలకార్మికులుగా మారరు. అందుకు పేదలు ఎదు ర్కొంటున్న మౌలికసమస్యలు పరిష్కారం కావాలి. గ్రామీణ పేదలకు భూమి పంపిణీ జరగాలి. ఫ్యాక్టరీల్లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి. గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించాలి. నిరుద్యోగ సమస్య పరిష్కారంకావాలి. పాలకుల వర్గ స్వభావం ఇందుకు విరుద్ధమైంది. గ్రామీణ, పట్టణ పేదలు ఐక్యంగా ఉద్యమించటం ద్వారా వాటిని సాధించుకోవాలి.**

బొల్లిముంత సాంబశివరావు

కాలం చక్రం తిరుగుతూనే ఉంది. పేదల, ధనికుల వ్యత్యాసం కొనసాగుతూనే ఉంది. ప్రజల విభజనే కాకుండా ప్రపంచదేశాల మధ్య అవిభజన ఏర్పడింది. పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు, వెనుకబడిన దేశాలుగా ప్రపంచం విభజించబడింది. సామ్రాజ్యవాద దేశాలు మిగతా దేశాల, ముఖ్యంగా వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను తరలించుకుపోతుంటే, సామ్రాజ్యవాదంతో కుమ్మక్కు అయిన వివిధ దేశాల బడా పెట్టుబడిదారులు, బడాభూస్వాములు, ఆవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజావ్యతిరేక ప్రభుత్వాలుప్రజా సంపదలను దోచుకుంటున్నాయి. ఫలితంగా ప్రపంచంలో పేదరికం ఒకపక్క, కొద్దిమంది వద్ద సంపద కేంద్రీకరణ మరో పక్క ఉంది. పేదరికం ఫలితంగా, పేద కుటుంబాలు ముఖ్యంగా వెనుకబడిన దేశాల పేదలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఫ్యాక్టరీల్లో, సేద్యపు భూముల్లో పగలు, రాత్రి పనిచేసినా వారి కుటుంబ పోషణ సమస్యగా మారింది. ఆటపాటలతో, బడికివెళ్లి చదువుకోవాల్సిన వారి పిల్లలను కుటుంబ పోషణలో భాగస్వాములుగా పనులకు పంపుతున్న ఫలితంగా వారు బాలకార్మికులుగా మారుతున్నారు. పేద కుటుంబాల ఆదాయంలో, పిల్లలద్వారా వచ్చే ఆదాయం 25 నుండి 40శాతంగాఉంది. ప్రపంచంలో పేద కుటుంబాల్లో కోట్లాది మంది పిల్లలు ఉన్నారు. 19వ, 20వ శతాబ్దంలో అనేక దేశాల్లోని 5నుంచి 14సంవత్సరాల వయస్సుగల బాలకార్మికులు ఒకే విధంగా పనిచేస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం, గృహ ఆధారిత, కర్మాగారాల, మైనింగ్, రెస్టారెంట్లు, పాడిపరిశ్రమ, న్యూస్ పేపర్లబాయ్స్, ఇంటి పనులు చేస్తున్నారు. 2023నాటికి ప్రపంచంలోని అత్యంత పేదదేశాల్లో ప్రతిఐదుగురిలో ఒకరు బాలకార్మికునిగా ఉన్నారు. వీరిలో అత్యధిక సంఖ్యలో సబ్-సహారా ఆఫ్రికాలో నివసిస్తున్నారు. ఇక్కడ ప్రతినలుగురిలో ఒకరికన్నా ఎక్కువ మంది పిల్లలు బాలకార్మికులుగా ఉన్నారు. 2017లో ఆఫ్రికా దేశాలైన నమాలి, బెనిన్, చాడ్, గినియా బస్సాలలో 5నుంచి 14 సంవత్సరాల పిల్లల్లో 50 శాతంపైగా బాలకార్మికులు పనిచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది బాలకార్మికులు వ్యవసాయరంగంలో పనిచేస్తున్నారు. యునిసెఫ్, అంతర్జాతీయ కార్మిక సంస్థల లెక్కల ప్రకారం 2021లో ప్రపంచవ్యాప్తంగా 5 నుంచి 17 సంవత్సరాల వయస్సుగల బాలకార్మికులు 168మిలియన్ల మంది ఉన్నారు. వీరితో పాటు కొవిడ్19 కాలంలో మరో 9 కోట్లమంది బాలకార్మికులుగా మారారు. ఆసియా ఖండంలో 22, ఆఫ్రికాలో 32, లాటిన్ అమెరికాలో 17 మంది బాలకార్మికులుగా పని చేస్తున్నారు. ఆసియాలోనే 114 మిలియన్ల మంది బాల కార్మికులు ఉన్నారు. లేబర్ ఇండెక్స్ 2012ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న 76 కంపెనీలు విపరీతంగా బాలకార్మికుల చేత పనిచేస్తున్నాయి. ఫ్యాక్టరీ యజమానులు, పెద్ద యజమానులు, రెస్టారెంట్ల యజమానులు తక్కువ వేతనాలతో బాలకార్మికుల చేతఎక్కువ పనిచేయిస్తున్నారు. వారిశ్రమద్వారా అధికంగా లాభం పొందుతున్నారు. బాలలు మాత్రం శ్రమదోపిడీకి గురౌతున్నారు. భారతదేశంలో పేదరికం, అధిక నిరక్షరాస్యత, నిరుద్యోగం వంటి కారణాలతో లక్షలాదిమంది పిల్లలు బాలకార్మికులుగా మారుతున్నారు. సేవ్‌ది చిల్డ్రన్ నివేదిక ప్రకారం 1417 సంవత్సరాల మధ్య వయస్సుగల పిల్లలు ప్రమాదకరమైన పనుల్లో ఉన్నారు. భారతశ్రామిక శక్తిలో బాలకార్మికశక్తి 62.8 శాతంగా ఉంది. బాలికల కంటే బాలురు ఎక్కువగా ఉన్నారు. బాలకార్మికులు గ్రామీణ భారతంలో ఎక్కువగా ఉన్నారు. ఇక్కడ 80 మంది పిల్లలకు పనికల్పించింది. భారతదేశం వ్యవసాయ దేశం కావటం, అత్యధిక ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉండటమే




అందుకు కారణం. పాలకుల విధానాల వల్ల గ్రామీణ ఉపాధి తగ్గుతూ ఉండటంవల్ల, బాలకార్మికులు గ్రామీణ ప్రాంతం నుంచి పెద్ద పట్టణాలకు వలసపోతున్నారు. ఫలితంగా పట్టణాల్లో బాలకార్మికుల సంఖ్య పెరుగుతూ ఉంది. బాల కార్మికులపై జరిగిన ఒకఅధ్యయనం ప్రకారం భారతదేశంలో 1,26,66,377 మంది బాలకార్మికులున్నారు. ఉత్తరప్రదేశ్‌లోనే 19,27,997 ఉండగా, దేశరాజధాని ఢిల్లీలో 10 లక్షలకుపైగా ఉన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ శాంపిల్ సర్వే ప్రకారం దేశంలోని ముస్లిమ్ జనాభాలోనే ఎక్కువ మంది బాల కార్మికులున్నారు. అందుకు కారణం ఆర్థికంగా, సాంఘికంగా బాగా వెనుకబడి ఉండటం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉండటమే. పిల్లలు బాలకార్మికులుగా మారటం వల్ల, వారిని బాల్యానికి దూరం చేస్తుంది. వారిభద్రత, శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ప్రపంచ వ్యాప్తంగా వంద మంది పిల్లల్లో 16 మంది బాలకార్మికులుగా దోపిడీకి గురౌతున్నారు. గనులు, కర్మాగారాల్లో ప్రమాదకరమైన పనులు చేస్తున్నారు. అక్రమ రవాణా ద్వారా శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కుటుంబ అప్పులు తీర్చటానికి పిల్లల చేత బలవంతంగా పనిచేయిస్తున్నారు. గనుల్లో పనిచేసే పిల్లలు సొరంగం కూలిపోవటం వల్ల, ప్రమాదవశాత్తు పేలుళ్ల జరగటం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రమాదకర పదార్థాల వాసనలు పీల్చటంవల్ల ఊపిరితిత్తుల వ్యాధులకు లోనౌతున్నారు. పెద్దకార్మికులు ప్రవేశించలేని చిన్న సొరంగాల్లోకి బాలకార్మికులను పంపుతున్నారు. ఫలితంగా వెన్నెముక గాయాలకు గురౌతున్నారు. నేరుగా నడవలేకపోతున్నారు. బాలికలు లైంగిక దోపిడీకి గురికావటమే కాకుండా వ్యభిచారంలోకి లాగబడుతున్నారు. బాలకార్మిక ( నిషేధం, నియంత్రణ) చట్టం1986లో ఈ చట్టం చేయబడింది. ఈచట్టం 14 సంవత్సరాలు పూర్తిగాని పిల్లలను గుర్తించి, బాలకార్మికుల పనిగంటలు, పని పరిస్థితులను నియంత్రించటం, ప్రమాదకరమైన పరిశ్రమల్లో బాలకార్మికులను ఉపయోగించకుండా నిషేధించటం ఈచట్టం లక్ష్యం. ఈ చట్టనిర్దేశాలు మాత్రం అమలు జరగటం లేదు. 14 సంవత్సరాలలోపు పిల్లలు అనేక పరిశ్రమల్లో బాలకార్మికులుగా పనిచేస్తూనే ఉన్నారు. 2016లో సవరించబడిన ఈ బాలకార్మికచట్టం ఈ విధంగా పేర్కొంది. అన్ని వృత్తులలో పిల్లలచే పనిచేయించటాన్ని నిషేధించటం, ప్రమాదకర పనుల్లో, ప్రక్రియల్లో యుక్త వయస్కులు నిమగ్నమవ్వటాన్ని నిషేధించటంగా చెప్పింది. ఈ చట్టాన్ని ఉల్లంగించిన యజమానులకు కఠినమైన శిక్షలు విధిస్తుంది. అనేకసార్లు సంప్రదింపులు జరిపిన తర్వాత చట్టంలో మరిన్ని సవరణలు చేస్తున్నట్లు భారతప్రభుత్వం ప్రకటించింది. చైల్డ్ లేబర్( నిషేధంనియంత్రణ) సవరణ నియమాల కింద నిబంధనలు ఇలాఉన్నాయి. పిల్లలు, కౌమార దశలో ఉన్న కార్మికుల నివారణ, నిషేధం పునరావాసాన్ని విస్తృతం చేయటం, పనిగంటలు, పనిపరిస్థితులకు సంబంధించి చట్టప్రకారం పనిచేయటానికి అనుమతించబడిన కార్మికుల రక్షణ కల్పించటం. బాలకార్మికుల కోసం చేసిన కార్మిక చట్టాలు, వారిహక్కులకోసం చేసిన చట్టాలు ఏవీ ఆచరణలో అమలు జరగటం లేదు. ప్రభుత్వాలు చట్టాలు చేయటానికే పరిమితం అవుతూ ఆచరణను పక్కన పెడుతున్నాయి. అసలు చట్టాల పట్ల పాలకులకు చిత్తశుద్ధే లేదు. అందువల్ల పాలక ప్రభుత్వాలు చేసిన చట్టాలు, బాలకార్మికులకు నిరుపయోగంగా మారాయి. చట్టవిరుద్ధంగా బాలకార్మికుల చేత పనిచేయిస్తున్న ఫ్యాక్టరీల యజమానులు సంపన్న కుటుంబాల యజమానులు ఎటువంటి శిక్షలకు గురికావటం లేదు. పేదరికానికి, బాలకార్మిక వ్యవస్థకు అవినాభావ సంబంధం ఉంది. పేదరికం పోకుండా బాలకార్మిక వ్యవస్థ తొలగిపోదు. పేద కుటుంబాలు, తమ ఆర్థికపరిస్థితుల వల్లే పిల్లలను పనులకు పంపుతున్నారు. పేదల ఆర్థిక పరిస్థితి మారితే, వారి పిల్లలు బాలకార్మికులుగా మారరు. అందుకు పేదలు ఎదుర్కొంటున్న మౌలికసమస్యలు పరిష్కారం కావాలి. గ్రామీణ పేదలకు భూమి పంపిణీ జరగాలి. ఫ్యాక్టరీల్లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలి. గ్రామీణ, పట్టణ పేదలకు ఉపాధి కల్పించాలి. నిరుద్యోగ సమస్య పరిష్కారంకావాలి. పాలకుల వర్గ స్వభావం ఇందుకు విరుద్ధమైంది. గ్రామీణ, పట్టణపేదలు ఐక్యంగా ఉద్యమించటం ద్వారా వాటిని సాధించుకోవాలి. ●

# అగ్రరాజ్యంలో అక్రమ వలసలా!

కనుమ ఎల్లారెడ్డి

డొనాల్డ్ ట్రంప్ అధికారం చేపట్టిన తరువాత అమెరికాలోకి వచ్చిన అక్రమ వలస దారులను వారివారి స్వదేశాలకు పంపుతామని చెప్పడం ఒకింత ఆశ్చర్యం కలిగించే విషయమే. ఎందుకంటే దుర్భేద్యమైన, శత్రువు కూడా చొరబడని దేశంలో అక్రమ వలసలు అంటే అది ఆ దేశానికేఒక సవాల్ వంటిది. అమెరికాలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారంటే వారిసరిహద్దులు, రక్షణవ్యవస్థ అంతా లోపభూయిష్టంగా ఉన్నాయా అనే అనుమానం కలుగుతుంది. విమానాల ద్వారా వచ్చే విదేశీపర్యాటకులను ఎయిర్ పోర్ట్‌లో ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తింపు పొందిన పాస్ పోర్ట్‌లు, విస్తృత తనిఖీ చేసిన తరువాతనే అమెరికాలో అడుగు పెడతారు. ఇక సరిహద్దులలో వివిధ దేశాల వాళ్ళను అక్కడి అధికారులు వారి గుర్తింపు చూసి చూడకనే పంపుతున్నారా అనే ప్రశ్న ఉదయిస్తోంది. ఏ దేశంలోనైనా సరిహద్దులు చాలా పటిష్టంగా ఉంటాయి. అందులోను అమెరికా దేశంలో పహారా చాలా, చాలా పటిష్టం. మరి అక్రమంగా విదేశీయులు ఎలా వస్తున్నారు. అక్కడి అధికారులు అంత బలహీనులా లేక కావాలనే అలా చేస్తున్నారా ఈ విషయం అంత తేలికగా వదలకూడదు. అక్రమంగా వచ్చిన వారు అమెరికా వీధులలో స్వేచ్ఛగా తిరుగుతున్నారు అని ట్రంప్ చెప్పడం, ఆయన గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఈ విషయం తెలియదా! అక్రమంగా వచ్చిన వారి జాబితా మా దగ్గర ఉంది అని చెప్పడం, వారిని త్వరలోనే అమెరికా నుంచి వెళ్లగొడతామనడం హాస్యాస్పదంగా ఉంది. ఇంతకు ముందు అమెరికా పీఠం ఎక్కినవారు, ప్రస్తుతం బైడెన్ వంటి వారు ఆ పని చేయలేకనా అనే విషయం ట్రంప్ ఆలోచించాలి. మిగతా దేశాల్లోకి అక్రమంగా వెళ్లవచ్చేమో కాని అమెరికా వంటి దేశంలో అక్రమంగా వచ్చారు అంటే నమ్మశక్యం



కాకుండా ఉంది. గుర్తింపు పాస్‌పోర్ట్ ఉన్న పర్యాటకులు కేవలం ఆరు నెలలు లేక ఆరు నెలలలోపే తమ స్వదేశాలకు వెళ్లి, మళ్ళీ రావడం సబబే. ఎందుకంటే వారికి పాస్‌పోర్ట్ పదేళ్ల వరకు ఉంటుంది. ఈ లోపురావడం, పోవడం అంతా ఓ పద్ధతిగా జరుగుతుంది. పర్యాటకులు అక్రమంగా రానేరారు. వచ్చినా ఇమ్మిగ్రేషన్ వాళ్ల దృష్టిలో పడతారు. కనుక అటువంటి సాహసం ఎవరూ కూడా చేయరు. కెనడా, మెక్సికొ, ఎల్ సాల్వడర్ దేశాల నుంచి అక్రమ వలసలు ఉన్నాయని ట్రంప్ భోగట్టా. ఇందులో భారత్ కూడా ఉందని చెప్పడం బాధాకరం. మిగతా దేశాల మాటేమోకాని అమెరికాలోకి భారతీయులు ఎవరూ అక్రమంగా వచ్చే సాహసం చేయరు, అటువంటి పనికి పూనుకోరు. అమెరికాలో ఉండే భారతీయులు గ్రీన్ కార్డు కలిగి ఉన్నారు. మిగతా వారు వారి చట్టం నిర్దేశించిన ప్రకారం చదువుకోవడమో, ఉద్యోగం చేయడమో చేస్తున్నారు. ఒక క్రమ పద్ధతిగా భారతీయులు ఉన్నారు. వాళ్లను ఏమి తప్పు పట్టవలసిన అవసరం లేదు. ఏది ఏమైనా ఒక దేశంలోకి అక్రమంగా వచ్చారు అంటే అక్కడి అధికారుల బాధ్యతా రాహిత్యం కిందకే వస్తుంది. తాజాగా ఉక్రెన్‌లోని భారీ విద్యుత్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని రష్యా అనేక క్షిపణులను ప్రయోగించింది. అమెరికా మద్దతు లేకపోతే ఈ పాటికి ఉక్రెన్ చేతులు ఎత్తేసి ఉండేది. ఇది రష్యా, ఉక్రెన్ యుద్ధం లాలేదు రష్యా, అమెరికా పరోక్ష యుద్ధంగా ఉంది. ఒక దశలో ఉక్రెయిన్ విజృంభించిన అది అమెరికా అండవల్లనే. బైడెన్ కూడా ఉక్రెన్‌కుసహాయ సహకారాలు ఇవ్వరాదు. నూతన అధ్యక్షుడిగా అధికారం చేపట్టబోతున్న ట్రంప్ చెప్పినట్లుగా తాను అధ్యక్షుణ్ణి అయితే యుద్ధాన్ని నివారించి శాంతి నెలకొల్పుతానన్న మాట నిజం చేయాలి. ప్రస్తుత బైడెన్, పశ్చిమ దేశాలు ఆయుధాలు, ఆర్థిక సహకారం నిలిపి వేయాలి. అప్పుడే ఉక్రెన్ దారికి వస్తుంది. ట్రంప్ అదే చేయవచ్చేమోనని పలువురి అభిప్రాయం. ●

# భారతీయ గ్రంథాలు కీర్తి సంకేతాలు

రామ కిష్టయ్య సంగన భట్ల

అక్షర రూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలిక' అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులుస్పష్టంగా చదువగలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి ఆయు ప్రమాణం వందేళ్లయితే, గ్రంథ ఆయుప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సరస్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగుతున్నది. గ్రంథం పొరపాటున కాలికితగిలితే, కళ్లకు అద్దుకునేసత్సంప్రదాయం భారతావనిలో ఉంది. గ్రంథానికి వయసు అనేది లేదు. అ పౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300ఏళ్ల క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరంపాణిని అష్టాధ్యాయి', పతంజలి యోగశాస్త్రం, భరతముని నాట్య శాస్త్రం, హాలుని గాథా సప్తశతి, ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. గ్రంథానికి మృతి లేదు. అక్షర రూపం దిద్దుకున్న ఆలోచన, రాసిన వస్తువును బట్టి ఎంత కాలం మనగలుగుతుందో నిర్ణయమవుతుంది. తాళపత్ర, బూర్జపత్ర, తామ్రపత్ర, చర్మపత్ర రూపాలలో ఉన్నవి. శిథిలాలైతే, తిరిగి ప్రతి లేఖనాలవుతాయి. మనిషి అజ్ఞానంతోనో, తెలియకో, విలువ స్వార్థపరుడై విధ్వంసం చేస్తే తప్ప, తామ్ర, శిలా రూపాలకు చావే లేదుకదా. భారతీయ సాహిత్య సంబంధిత అనేకానేక అపురూప గ్రంథాలు విదేశీయులను ఆకర్షించాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావాలనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడానికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్, మన దేశ తత్వసాహిత్యాన్ని తిరిగి వచ్చేప్పుడు తెమ్మన్నాడు. బుద్ధబోధన గ్రంథాలు, విదేశీ యాత్రికుల సందర్శనలకు హేతువులైనాయి, చైనా, టిబెట్, అఫ్ఘానిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతోపాటు, ఇక్కడి బౌద్ధసాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరంకనుగొనబడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శ్రౌతం లిఖితం కావడం మానవ సంస్కృతీ వికాస పరిణామ క్రమంలో ముఖ్యఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు, ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు, ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం, గ్రంథరూపం సంతరించుకున్నాక, ప్రపంచంలో ఏ జాతి, ఏదేశం, భారత దేశానికి సాటిరావని, సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన



తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తదితర విశ్వవిద్యాలయాలలో భద్రపరచబడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి. మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వవిద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభైవేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధమయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకుముందు రాజా స్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండేవారు. అయితే మానవ నిర్మిత గ్రంథ తయారీ పని బహుకష్టంతో కూడుకునేది. గురువుకు ప్రాధాన్యత ఉండడం వల్లే గురు: బ్రహ్మ, గురుర్విష్ణు అన్న సూక్తి పుట్టుకొచ్చింది. దానిని ప్రస్తుతం గ్రంథానికి వర్తింపచేయవచ్చు. గ్రంథాలయం అందుబాటువల్ల దూరవిద్యా విధానం కూడా అమలు లోనికి వచ్చింది. ముద్రణా యంత్రాల ఆధునీకరణ జరిగింది. మరీ ముఖ్యంగా డిజిటలైజేషన్ వల్ల ముద్రణ నాణ్యమైన, అందమైన ముద్రణలతో పాటుగా నేడు "ఈ గ్రంథాలు ఉపయోగపడుతున్నాయి. అయినా ముద్రిత గ్రంథ ఉపయోగం ఇంకా తగ్గుముఖం పట్టలేదు. గ్రంథస్థ విషయాలు ప్రపంచ మంతా విస్తృతం, ప్రపంచవ్యాప్తం అవుతున్నాయి. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసికోల్లాస ప్రధానాలు, ఒకటేమిటి వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం. ప్రతివ్యక్తి, ప్రత్యేక గ్రంథంలోకి వెళితే, అది బాహ్యప్రపంచాన్ని మరిపించే, ఒక ప్రత్యేక ప్రపంచం అవుతున్నది. అందుకే మనిషికి అక్షరమన్నా, గ్రంథమన్నా అంత ప్రేమ, మమకారాలు. ముద్రణవల్ల గ్రంథానికి విలువ ఏర్పడింది కనుక, డిమాండును బట్టి, వ్యాపారాత్మకత కారణంగా అధిక ధరల ప్రపంచం ఏర్పడుతున్నది. తొలి హైదరాబాద్ బుక్ ఫెయిర్ 1985లో హైదరాబాద్‌లోని అశోక్ నగర్ సిటీ సెంట్రల్ లైబ్రరీలో జరిగింది. అనంతరం నిజాం కాలేజీ గ్రౌండ్స్, పబ్లిక్ గార్డెన్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, కేశవ్ మెమోరియల్ హైస్కూల్ గ్రౌండ్స్ తదితర ప్రాంతాల్లో బుక్ ఫెయిర్లు జరిగాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి తెలంగాణ కళాభారతి (ఎన్టీఆర్ గ్రౌండ్స్)లో పుస్తక ప్రదర్శన నిరంతరం కొనసాగుతోంది. బహుభాషలు, రచయితలు, గ్రంథాలు, ముద్రాపకులు, ఒక్కచోట చేరితే అదొకవిజ్ఞాన విశ్వమే కదా. అందుకే చాలామందికి ప్రీతిపాత్రం గ్రంథాల జాతరా. దేవున్ని జాతరలో కొలిచినట్లే, గ్రంథాలను పరమపవిత్రంగా భావించే సంస్కృతి భారతీయులది. కొనేవారు, చదివే వారు, సంరంభాన్ని కన్నుల పండువగా తిలకించే వారు, కౌటుంబిక, స్నేహ, ప్రేమికుల, విద్యార్థుల, రచయితల, కవుల, సాహితీకారుల బృందాలు ఒక్కచోట కలిసి పండుగ చేసుకునేభాగ్యనగర పుస్తక మేళాకు వెళ్ళినవారికి మరచిపోలేనిఅనుభూతులను మిగులుస్తుంది అనేది నూటికి నూరు పాళ్లనిజం. ●

# అమిత్‌షా రాజీనామా చేయాల్సిందే



## పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్ ఎంపీల ధర్నా

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పార్లమెంటు ఆవరణలలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించింది. అంబేద్కర్ చిత్రపటాలను చేతపట్టుకుని నినాదాలుచేస్తూ అమిత్‌షా వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసాయి. అంబద్కర్‌ను అధికార బిజెపి, ఎన్డీయే సర్కారు ఘోరంగా అవమానించిందని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టారు. అలాగే హోం మంత్రి అమిత్‌షా బహిరంగ క్షమాపణలు చెప్పాలని, పార్లమెంటులో కూడా తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్‌నేతలు నిలదీశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ అమిత్‌షా వెంటనే రాజీనామాచేసి జాతికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్‌చేసారు. కాంగ్రెస్ ఎంపి నీరజ్ డాంగి మాట్లాడుతూ తమ పార్టీ అమిత్‌షా వ్యాఖ్యలపై క్షమాపణలు డిమాండ్ చేస్తున్నదన్నారు. రాజ్యసభలో అమిత్‌షా బాబాసాహెబ్ అంబేద్కర్‌జీ పేరును ప్రస్తావిస్తూ ఇదొక ఫ్యాషన్‌గా మారిపోయిందంటూ చులకన చేసారని అన్నారు.

దేశంలోని దళిత సమాజానికి, బాబాసాహెబ్‌ను నేరుగా అవమానించినట్లుగా ఈ వ్యాఖ్యలున్నాయన్నారు. షావ్యాఖ్యలు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నేతల మనోగతాన్ని స్పష్టంచేస్తున్నాయని డాంగే పేర్కొన్నారు. దళితులను అవమానించినందుకే ఆ వర్గాలు బుద్ధిచెప్పాయని అందువల్లనే వారి సంఖ్య 240 నుంచి 40కి పడిపోయిందని డాంగి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున తాను అమిత్‌షా క్షమాపణలు కోరుతున్నట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఆయన కొనసాగేందుకు అనర్హులని పేర్కొన్నారు. హోం మంత్రిత్వపదవికి వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. కాంగ్రెస్ మాజీచీఫ్ రాహుల్ గాంధీ మాట్లాడుతూ మనుస్మృతిని పాటించేవారే అంబేద్కర్‌ను వ్యతిరేకిస్తారని అన్నారు.

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అమిత్‌షా రాజ్యసభలో చేసిన ప్రసంగాన్ని ఎక్స్‌లో పోస్టుచేసారు. రాజ్యసభలో అమిత్‌షా మాట్లాడూతూ రాజ్యాంగాన్ని ఒకకుటుంబం తమ ప్రైవేటు ఆస్తిగా పరిగణించిందని, పార్లమెంటులో అనేక మోసాలు చేసిందని అమిత్‌షా వ్యాఖ్యలు చేయడంతో సభలో పెద్ద ఎత్తున దుమారం రేగింది.



# సరిహద్దుల్లో రైతుల రైల్‌రోకో

**చండీఘర్, డిసెంబరు 18:** పంజాబ్ రైతులు ఇచ్చిన రైల్‌రోకో ఆందోళన మరింత ఉద్రిక్తంగా మారింది. తమ డిమాండ్లను కేంద్రం అంగీకరించినా ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని, వెంటనే కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలంటూ రైతులు నాలుగు గంటలపాటు రైల్‌రోకోను నిర్వహించారు. సంయుక్త కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాలు ఇచ్చిన పిలుపుమేరకు పంజాబ్‌రైతులు ఈ ఆందోళనను నిర్వహించారు. పంజాబ్ రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రైల్వేట్రాక్‌లపై రైతులు మధ్యాహ్నం 12 గంటలనుంచి మూడు గంటలవరకూ అలాగే బైఠాయించి నిరసన తెలిపారని కెఎంఎం నేత స్వరణ్‌సింగ్ పాంథర్ తెలిపారు. మోగా, ఫరీద్‌కోట్, కడియన్, బటాలా ప్రాంతాల్లో రైతులు ఈ ఆందోళన నిర్వహించారు.

అలాగే ఫిల్లౌర్, తాండా, మహిల్‌పూర్ ప్రాంతాల్లోను, లూథియానా జిల్లాలోని మాఖు, తల్వాండి భాయ్ సహ్నేవాల్, పాటియాలా జిల్లాలోని శంభు, మొహాలి, సంగ్రూర్ జిల్లాలో సూనమ్, లెహ్రా ప్రాంతాల్లో రైల్‌రోకో ఆందోళనల్లో రైతులు అందరూ పాల్గొన్నారని తెలిపారు. సంయుక్త కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాలు శంభు, ఖానౌరి సరిహద్దు పాయింట్లవద్దధర్నాల్లో పాల్గొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానాల్లో రైతులు ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నారు. వారు నిర్వహించతలపెట్టిన ఢిల్లీమార్చిని భద్రతా దళాలు అడ్డుకున్నాయి.

గడచిన మూడు వారాల్లో పంజాబ్ రైతునేత జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ ఖనౌరి సరిహద్దుల్లో ఆమరణదీక్షకు పూనుకున్నారు. కేంద్రం రైతుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలంటూ ఆయన నిరవధిక దీక్షను కొనసాగిస్తున్నారు. కనీస మద్దతుధరకు చట్టబద్ధతతోపాటు రుణమాఫీ, రైతులకు, రైతు కూలీలకు పింఛన్లు ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్ పెంపు రద్దుచేయాలని పోలీసు కేసులు ఉపసంహరించాలని, లఖింపూర్ ఖేరీ హింసలో బాధిత రైతు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. 2013 భూసేకరణ చట్టాన్ని అమలుచేయాలని, 2020–21 సంవత్సరంలో రైతుల ఆందోళనలో మరణించిన కుటుంబాలకు పరిహారం చెల్లించాలని రైతులు రైల్‌రోకోను చేపట్టారు.




## ఎఫ్1 విద్యార్థి వీసాలు హెచ్1బి వీసాలుగా మార్చుకునే ఛాన్స్

### చివరలో బైడెన్ సర్కారు టాలెంట్ హంట్

**వాషింగ్టన్, డిసెంబరు 18:** అమెరికాలో ఉద్యోగాల కోసం కలలు కనే యువలోకానికి బైడెన్ సర్కారు గుడ్‌న్యూస్‌చెప్పింది. తెలిగ్గా ప్రత్యేక నిపుణులను నియమించుకునేందుకు అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ నిబంధనల్లో మార్పులుచేసింది. అంతేకాకుండా ఎఫ్‌వన్ విద్యార్థి వీసాలను హెచ్‌వన్‌బీ వీసాలుగా మార్చుకునే ఛాన్స్ ఇచ్చింది. లక్షలమంది భారతీయ వృత్తి నిపుణులకు ఇది ఎంతో ప్రయోజనం కలుగుతందని అంచనా. హెచ్‌వన్‌బి వీసా నాన్ ఇమ్మిగ్రేంట్ కేటగిరీలోకి వస్తుంది. టెక్నాలజీ కంపెనీలు విదేశీ వృత్తి నిపుణులను దీనిసాయంతోనే నియమించుకుంటుంటాయి. భారత్, చైనా దేశాలు ఈ వీసానుంచి చాలా లబ్ధిపొందాయి. ఈక్రమంలో కంపెనీలకు సౌలభ్యం కల్పించేలా డిపార్టుమెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ సరికొత్త నిబంధనలు తెచ్చింది. నాన్‌ప్రాఫిట్ ప్రభుత్వేతర పరిశోధన సంస్థల నిర్వచనం నిబంధనల్లో మార్పులుచేసింది. ఈప్రకారం సంస్థలు అవసరాలకు తగినట్లు నియామకాలుచేసి ప్రపంచ మార్కెట్‌లో పోటీపడే అవకాశం కలుగుతుంది. వచ్చేనెలలో ట్రంప్‌ప్రమాణ స్వీకారం చేస్తున్న తరుణంలో బైడెన్ కార్యవర్గం ఈ మార్పులకు శ్రీకారంచుట్టింది. ఈ కొత్త నిబంధన ప్రకారం ఎఫ్‌వన్ విద్యార్థి వీసాలను తేలిగ్గా హెచ్‌వన్‌బి వీసాలుగా మార్చుకునే ఛాన్స్ వస్తుంది.

ఇప్పటివరకూ ఎఫ్‌వన్ వీసాలకు ఉన్న చట్టపరమైన అడ్డంకులు తొలగినట్లయింది. దీనితోపాటు గతంలోనే హెచ్‌వన్‌బి వీసా పొందినవారి పౌరసత్వం, ఇమ్మిగ్రేషన్ సేవల దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేస్తున్నారు. అమెరికాలోనివ్యాపార సంస్థలకు కార్మికుల అవసరాలు తీర్చేందుకు బైడెన్ ఈనిర్ణయం తీసుకున్నారు. ఆ సంస్థలపై పడుతున్న అనవసర ఆర్థికభారాన్ని కూడా తగ్గిస్తుంది. ఇక కొత్త విధానంలో లేబర్ కండిషన్ అప్లికేషన్ ఖచ్చితంగా హెచ్‌వన్‌బి వీసా పిటిషన్‌తరహాలోనే ఉండాలి. ఈ నిబంధనలు 2025 జనవరి 17 నుంచి అమలవుతాయి. అమెరికాలో ఏటా 65 వేల హెచ్1బి వీసాలకు అనుమతి ఉంటుంది. అదనంగా మరో 20వేల అడ్వాన్స్ డిగ్రీ వీసాలను కూడా జారీచేస్తుంది.

# ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికే కేంద్రం ప్రాధాన్యమా?

## మండిపడిన రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 18:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించకుండా, చట్టప్రకారం జరిగే వ్యాపారాలను పట్టించుకోకుండా, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ అవలంభించే ఇటువంటి చర్యల ఫలితంగా దేశంలో తయారీరంగం బలహీనపడుతోందని, కరెన్సీ విలువ పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రికార్డు స్థాయిలో గరిష్ట వాణిజ్య లోటు, అధిక వడ్డీ రేట్లు పెరుగుతాయని తెలిపారు. ఈ కారణంగా వస్తువుల వినియోగం తగ్గి ద్రవ్యోల్బణం పెరుగుదల వంటివన్నీ చూస్తామని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. దేశంలో వాణిజ్య లోటు, దిగుమతులు గతంలో ఎన్నడూ లేనంతగా ఉన్నాయని వస్తున్న వార్తా కథనాలను ఉటంకిస్తూ కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రభుత్వాలు ఆశ్రిత పెట్టుబడిదారీ విధానాలకు ప్రాధాన్యమిస్తే ఇలాకాక ఇంకేం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. వాణిజ్య మంత్రిత్వశాఖ డేటా ప్రకారం నవంబరులో దేశీయ వాణిజ్య ఎగుమతులు ఏడాదిక్రితం ఇదే నెలతో పోలిస్తే 4.88 శాతం తగ్గి 32.11 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు 27శాతం పెరిగి రికార్డు స్థాయి ప్రధానంగా పసిడి దిగుమతులు గణనీయంగా పెరగడంవల్లే, వాణిజ్యలోటు ఇంతగా నమోదైందని వాణిజ్యశాఖ గణాంకాలు వెల్లడించాయి. పసిడి దిగుమతులు గత నెలలో రికార్డు గరిష్టమైన 14.86 బిలియన్ డాలర్లకు చేరాయి. 2023 నవంబరులో పసిడి దిగుమతులు 3.44 బిలియన్ డాలర్లతో పోలిస్తే, ఇవి 4 రెట్లు అధికం. విలువ పరంగా చూస్తే ఏడాది వ్యవధిలో 331శాతం పెరగడం గమనార్హం. ఏప్రిల్, నవంబర్‌లో పసిడి దిగుమతులు 49 బిలియన్ డాలర్లకు చేరాయి.

2023లో దిగుమతులు 32.93 మిలియన్ డాలర్లతో పోలిస్తే, ఇవి అధికం. వంటనూనె, ఎరువులు, వెండి అధిక ఇన్‌బౌండ్ షిప్‌మెంట్ల కారణంగా దిగుమతులు సంవత్సరానికి 27 శాతం పెరిగి రికార్డు స్థాయిలో 69.95 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.

## శాశ్వత నివాస నిబంధనలు కఠినతరం చేస్తున్న కెనడా

**ఒట్టావా, డిసెంబరు 18:** శాశ్వత నివాసానికి సంబంధించిన నిబంధనలను కెనడా కఠినతరం చేయనుంది. ఉద్యోగాల పేరుతో శాశ్వత, తాత్కాలిక నివాసం పొందే వారిపై ఆ దేశ ఇమ్మిగ్రేషన్ అధికారులు దృష్టిసారించనున్నారు. జాబ్ ఆఫర్ చేతిలో ఉందన్న పేరిట జరుగుతోన్న మోసాలను కట్టడి చేసే దిశగా చర్యలు తీసుకోనున్నారు. లేబర్ మార్కెట్ ఇంపాక్ట్ అసోసియేషన్ కింద ఈ ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. విదేశీ వ్యక్తిని నియమించుకోవాలనుకున్నప్పుడు సంస్థలు ఈ ఎల్‌ఎంఐకు దరఖాస్తు చేసుకుంటాయి. కెనడా పౌరుడు, అప్పటికే శాశ్వత నివాసం కలిగిన వ్యక్తి ఆ పోస్టుకు సరిపోనప్పుడు యాజమాన్యం ఈ దరఖాస్తు చేసుకుంటుంది. ఈ రకంగా జాబ్ ఆఫర్ పొందిన వ్యక్తి శాశ్వత నివాసం కోరుకుంటే అది అదనపు ప్రయోజనం అవుతోంది. ఈ క్రమంలో మోసాలు చోటుచేసుకుంటున్నాయని, ఆ ప్రయోజనాన్ని తొలగించే అంశాన్ని పరిశీలిస్తున్నామని కెనడా మంత్రి మార్క్ మిల్లర్ వ్యాఖ్యానించారు. జాబ్ ఆఫర్ ద్వారా ఎక్స్‌ప్రెస్ ఎంట్రీ పొందడం కోసం లభించే 50 పాయింట్లను తీసివేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం. ఆ మోసాలను తగ్గించే దిశగా తదుపరి చర్యలు ప్రవేశపెట్టాలని యోచిస్తున్నాం అని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది కెనడాలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో చేపట్టిన సర్వేలో ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో నేతృత్వంలోని లిబరల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫలితాలు వెలువడ్డాయి. వలసల కారణంగా నిరుద్యోగం పెరిగిపోతుండటంతో పాటు, దేశీయంగా ఇళ్ల కొరత విపరీతంగా ఉంది. దీంతో అధికార ప్రభుత్వం దిద్దుబాటు చర్యలుచేపట్టింది. అందులో భాగంగా ఇటీవల విదేశీ విద్యార్థులకు స్టడీ పర్మిట్లు, వర్కర్లకు పని అనుమతులపై మరిన్ని ఆంక్షలు తీసుకురానున్నట్లు ప్రకటించింది. వలసదారుల సంఖ్యను తగ్గించేచర్యలపైనా దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఎల్‌ఎంఐఏ మోసాల గురించి చర్చ జరుగుతోంది. ఈ తరుణం లోనే మంత్రి స్పందన వచ్చింది.

## జెఎన్‌యు నేత ఉమర్ ఖలీద్‌కు తాత్కాలిక బెయిల్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 18:** జెఎన్‌యు విద్యార్థి నాయకుడు ఉమర్‌ఖలీద్‌కు అదనపు సెషన్స్ కోర్టు తాత్కాలిక బెయిల్ మంజూరుచేసింది. జడ్జి సమీర్ బాజ్‌పాయి ఖలీద్ ఒక వివాహ వేడుకకు హాజరయ్యేందుకు వీలుగా ఏడురోజులపాటు తాత్కాలిక బెయిల్ మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉమర్ ఖలీద్‌పై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంప్రయోగించిన సంగతి తెలిసిందే. 2020లో జరిగిన ఈశాన్య ఢిల్లీలో జరిగిన అల్లర్లకు సంబంధించి ఖలీద్ ప్రమేయం ఉందని ఆనాడు ఎన్ఐఎ కేసులు నమోదు చేసింది. 2020 సెప్టెంబరునుంచి ఖలీద్ కస్టడీలోనే ఉన్నారు. గతంలో దాఖలు చేసిన బెయిల్ దరఖాస్తులన్నిం టినీ దిగువకోర్టు 2022 మార్చిలోనే కొట్టి వేసింది. దీనితో ఖలీద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనితో ఢిల్లీపోలీసులు వివరణ ఇవ్వాలని గత ఏడాది మేనెలలో ఆదేశించింది. అయితే అనేక వాయిదాలు పడిన తర్వాత ఖలీద్ తన అభ్యర్థనలను విరమించుకున్నాడు. పరిస్థితులకారణంగా రద్దుచేసకున్నానని చెపుతూ కొత్తగా మళ్లీ అప్పీలు చేసుకున్నాడు. ఉమర్ ఖలీద్‌తోపాటు తాహిర్ హుస్సేన్; ఖలీద్ సైఫీ, ఇష్రత్‌జహాన్, మీరన్ హైదర్ తదితరులపై ఈ కేసులు నమోదయ్యాయి.



# భారత్‌పై ప్రతీకార పన్నులు తప్పవు

## ఫ్లోరిడా నివాసంలో డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్,డిసెంబరు 17:** అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధం అవుతున్న రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ మరోసారి భారత్ సుంకాలను ప్రస్తావించారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ అత్యధిక సుంకాలు వసూలు చేస్తోందని ఆరోపించారు. ఇందుకు ప్రతీకార పన్ను తప్పదంటూ మళ్లీ హెచ్చరికలు చేసారు. ఫ్లోరిడాలోని తన ఎస్టేట్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసారు. అమెరికా ఉత్పత్తులపై భారత్, బ్రెజిల్ వంటి దేశాలు అత్యధిక ట్యారిఫ్‌లు విదిస్తున్నాయని, 100,200శాతం పన్నులు వసూలుచేస్తున్నాయని అంటూ దేనికైనా ప్రతిచర్య ఉంటుంది. వాల్లు మాపై పన్నులు విధిస్తే మేం కూడా అంతేస్థాయిలో పన్నులు వసూలుచేస్తామన్నారు. ఒకవేళ భారత్ 100శాతం పన్నులు వసూలు చేస్తే మేం వారిపై అలాగే ఛార్జి చేయకూడదా ఆయా దేశాలు సుంకాలు వసూలుచేయడం అనేది వారి ఇష్టమే కానీమేం కూడా అలాగే స్పందిస్తామని ట్రంప్ వివరించారు. అధ్యక్ష ఎన్నికలకు ముందు ట్రంప్ పలుసార్లు సుంకాలపై ఇదే తరహా వ్యాఖ్యలుచేసారు.

తాను అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అత్యధిక సుంకాలు విధిస్తానని గతంలోనూ హెచ్చరించారు. తాజా వానయఖ్యలతో అధ్యక్ష బాధ్యతలుచేపట్టాక ట్రంప్ ఎలాంటి నిర్ణయం అమలుచేస్తారనేది చర్చకు దారితీసింది. 2019లో ట్రంప్ అమెరికా అధ్యక్షుడుగా ఉన్న సమయంలో భారత్‌ను ఆయన టారిఫ్ కింగ్ అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే భారత్‌కు జిఎస్పీని రద్దుచేసారు. ఈ హోదావల్ల భారత మార్కెట్‌లోకి సమాన హేతుబద్ధ హోదా లభించలేదని ఆయన అప్పట్లో ఆరోపించారు. జిఎస్పీకింద అమెరికాకు అర్హత కల అభివృద్ధిచెందుతున్నదేశాఉల సుంకాలు లేకుండా ఎగుమతులు చేసే వీలుంది. ఈ హోదా పునరుద్ధరణకు రెండు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి.

## వ్యోమగామి సునీతా విలియమ్స్‌రాక మరింత ఆలస్యం




**న్యూయార్క్, డిసెంబరు 18:** రోదసిలోకి మూడో సారి వెళ్లిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ సాంకేతిక కారణాలతో రోజుల తరబడి అక్కడే చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమెరాక మరింత ఆలస్యం అవుతోంది. వచ్చే ఏడాది మార్చివరకూ ఆమె అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉంటుందని నాసా తెలిపింది. సునీత విల్‌మోర్ ఎనిమిదిరోజుల మిషన్‌లో భాగంగా జూన్ ఆరున బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి జూన్14వ తేదీనే వీరిద్దరూ భూమికి రావాలి. అయితే వ్యోమనౌకలో హీలియం లీకేజి కారణంగా సాంకేతిక లోపాలతో అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు. స్పేస్ ఎక్స్ క్రూ–9అనే మిషన్‌ను ప్రయోగించింది. అందులో ఇద్దరు హాగ్, గోర్బునోవ్ వ్యోమగాములున్నారు.

అంతరిక్షంలో చిక్కుకున్నవారిని తిరిగి భూమీమీదకు తీసుకొచ్చేందుకు రెండు సీట్లు ఖాళీగా పంపించారు. సెప్టెంబరులోనే అంతరిక్ష కేంద్రానికిచేరింది. నలుగురు ఫిబ్రవరిలో తిరిగి వస్తారని నాసా తొలుత ప్రకటించింది. అయితే క్రూ–9 సిబ్బందిని రిలీవ్‌చేసేందుకు వెళ్లే క్రూ–10 ప్రయోగం మార్చికంటే ముందుజరిగే అవకాశాలు లేవు. అందువల్లనే సునీతా విలియమ్స్, బుచ్‌విల్‌మోర్ ఆలోగా భూమిపైకి తిరిగొచ్చే ఛాన్స్‌లేదని తెలుస్తోంది. సునీతా విలియమ్స్‌కు ఇది ముచ్చటగా మూడో రోదసి యాత్ర అవుతుంది. గతంలో ఆమె 2006 లోను, 2012లో కూడా ఎస్ఎస్‌కు వెళ్లారు. మొత్తం 50 గంటల 40 నిమిషాలపాటు స్పేస్ వాక్ నిర్వహించారు. 322 రోజులపాటు అంతరిక్షంలో గడిపారు. ఐఎస్ఎస్‌లో ఓసారి మారథాన్‌కూడా చేసారు. ఈసారి అంతరిక్షంలోకి వెళ్లగానే ఆమె ఆనందంతో డ్యాన్స్‌చేసిన విడియోకూడా ఒకటి వైరల్ అయింది.

# 99వ రాకెట్ ప్రయోగానికి షార్‌లో చురుగ్గా ఏర్పాట్లు

- నెలాఖరులో పిఎస్ఎల్‌వి-సి60 ద్వారా స్పేడెక్స్ ప్రయోగం
- 100వ ప్రయోగం కూడా జనవరిలోనే
- జిఎస్ఎల్‌వి-ఎఫ్15తో ఇస్రో సరికొత్త రికార్డు
- మరోవైపు గగన్‌యాన్ ప్రయోగానికి కీలక పరికరాలు సిద్ధం



గగన్‌యాన్ ప్రయోగంలో హెచ్‌ఎల్‌విఎం3 రాకెట్‌లో కీలక పరికరం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 18 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గతంలో ఎన్నడూ లేనివిధంగా అత్యంత వేగంగా రాకెట్లను ప్రయోగించే దిశలో పరుగులు తీస్తోంది. ఈ నెల 5న పిఎస్ఎల్‌వి–సి59 రాకెట్‌ను ప్రయోగించిన శాస్త్రవేత్తలు, ఈ నెల చివర్లో పిఎస్ఎల్‌వి–సి60 పేరుతో మరో రాకెట్ ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి బెంగళూరులోని యుఆర్ రావు శాటిలైట్ సెంటర్లో రూపొందించిన స్పేడెక్స్ ఉపగ్రహాన్ని అత్యంత బందోబస్తు మధ్య షార్‌కు తరలించారు. ఈ ఉపగ్రహాన్ని రాకెట్లో అనుసంధానం చేయాల్సి ఉంది. శ్రీహరికోటలో మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరగనుంది. ఇంతకుముందు జరిగిన పిఎస్ఎల్‌వి–సి59ని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగించారు. పిఎస్ఎల్‌వి ఇంటిగ్రేషన్ బిల్డింగ్ (పిఐబి) అందుబాటులోకి రావడంతో ఒకేసారి రెండు రాకెట్లను అనుసంధానం చేసే అవకాశం శాస్త్రవేత్తలకు అందుబాటులోకి వచ్చింది. పిఎస్ఎల్‌వి–సి60 రాకెట్ శ్రీహరికోట నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లే 99వ రాకెట్. ఎస్ఎల్‌వి, ఎఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి, జిఎస్ఎల్‌వి మార్క్3, ఎల్‌విఎం3, ఎస్ఎస్ఎల్‌వి లాంటి విభిన్న రాకెట్లను తయారు చేసి ఇప్పటికే శ్రీహరికోట నుంచి వివిధ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చారు. ఆర్ఎల్‌వి, ఎయిర్ బ్రీతింగ్ టెస్ట్ వంటివి కూడా ఉన్నాయి. ఈ మొత్తం సంఖ్య ఇప్పటికి 98 కాగా, 99వ రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివర్లోనే జరిపి, అనంతరం ప్రతిష్టాత్మకమైన 100వ ప్రయోగానికి జనవరిని ముహూర్తంగా ఎంచుకున్నారు.

**100వ ప్రయోగం జిఎస్ఎల్‌వి-ఎఫ్15**

శ్రీహరికోట నుంచి ఇస్రో ప్రయోగించనున్న 100వ రాకెట్ జిఎస్ఎల్‌వి–ఎఫ్15. ఎన్‌విఎస్–02 ఉపగ్రహాన్ని జియో స్టేషనరి ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ఈ రాకెట్ ప్రవేశపెట్టాల్సి ఉంది. ఇది 100వ రాకెట్ కావడంతో ఇస్రో పెద్దలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించినట్లు సమాచారం. షార్‌లో వివిధ అంతరిక్ష కేంద్రాలను పరిశీలించడంతో పాటు నూతన ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రధానిచే శ్రీకారంచుట్టాలని ఇస్రో వారు భావిస్తున్నారు. మొదటి 50 ప్రయోగాలకు సమయం ఎక్కువగా తీసుకున్నప్పటికీ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రెండవ 50 ప్రయోగాలకు అతి తక్కువ సమయం మాత్రమే తీసుకోవడం విశేషం.

**కీలక గగన్‌యాన్ కూడా కొన్నిరోజుల్లోనే..**

మనుషులను కాకుండా ముందుగా రోబోలను పంపించే మానవ రహిత గగన్‌యాన్ ప్రయోగం షార్ నుంచి వచ్చే ఏడాది ప్రథమార్థంలో జరగనుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఎన్నో పరిశోధనలు, మరెన్నో సరికొత్త పరికరాలు రూపొందించారు. తాజాగా ఈ ప్రయోగానికి సంబంధించి స్ట్రాపాన్ బూస్టర్‌ను సిద్ధం చేశారు. ఎల్‌విఎం3ఎక్స్/కేర్ రూపొందించి ఇప్పటికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ బాహుబలి రాకెట్‌ను మరింత అభివృద్ధి చేసి హెచ్‌ఎల్‌విఎం3గా రూపొందిస్తున్నారు. దీనిద్వారానే గగన్‌యాన్ మొదటి మానవ రహిత ప్రయోగం జరగనుంది.


ఆ తర్వాత అసలుసిసలైన మానవ సహిత రాకెట్‌ను ఈ సిరీస్‌లోనే ప్రయోగించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి వ్యోమగాములను ఎంపిక చేసిన ఇస్రో..ఇప్పటికే వారికి శిక్షణ ఇస్తోంది. ఇంకోవైపు చంద్రుడిపై మరిన్ని పరిశోధనల కోసం శాస్త్రవేత్తలు సరికొత్త ఉపగ్రహాలను రూపొందిస్తున్నారు. అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ నిర్మాణం సాధ్యమే అంటూ ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పలుమార్లు ప్రకటించారు.

ఇన్ని కార్యక్రమాలతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శ్రీహరికోటతో పాటు ప్రధాన కార్యాలయం బెంగళూరు, ఇతర ఇస్రో కేంద్రాల్లో క్షణం తీరికలేని పనులు చేసుకుపోతోంది.

# కథువాలో ఘోర అగ్నిప్రమాదం

## మంటల్లో ఆరుగురు సజీవ దహనం

**శ్రీనగర్, డిసెంబరు 18:** జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదంజరిగింది. ఇంట్లో నిద్రిస్తున్న ఆరుగురు ఈ మంటల్లోనే చిక్కుకుని సజీవ దహనం అయ్యారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారి పరిస్థితికూడా విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వివరాలప్రకారం కథువాలోని ఒక ఇంట్లో బుధవారం తెల్లవారు ఝామున మంటలు చెలరేగాయి. అయితే మంటల్లో చిక్కుకుని ఇంట్లో నిద్రిస్తున్న ఆరుగరు సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదం కారణంగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. వారిపరిస్థితి మరింత విషమంగా ఉంది. అయితే మంటలు చెలరేగాయన్న సమాచారంతో హుటాహుటిన ఆప్రాంతానికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు చేరుకున్నారు. బాధితులను ఆసుపత్రులకు తరలించారు.



మృతదేహాలను పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో పోలీసులు విచారణచేస్తున్నారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని పోలీసులు వెల్లడించారు. అగ్నిప్రమాదానికి షార్ట్ సర్క్యూటే కారణమై ఉంటుందని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# బడేటి బుజ్జి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

## - ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు టౌన్, డిసెంబర్ 18,ప్రభాత వార్త :** ప్రజలగుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి అని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరులో నూతనంగా ఏర్పాటు చేస్తోన్న ఆయన కాంస్య విగ్రహావిష్కరణా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు నియోజకవర్గ అభివృద్ధిలో, ప్రజా సంక్షేమంలో తనదైన పాలనతో ముందుకెళ్ళిన ఏలూరు మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జి 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన స్మారకార్థం ఏలూరు జెడ్పి సెంటర్‌లో స్మరణ క్షేత్రం పేరుతో బడేటి బుజ్జి కాంస్య విగ్రహ ఏర్పాటు పనులు ఫ్లాష్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను సైతం సిద్ధం చేశారు. సన్నిహితుడా సలామ్ అనే పేరుతో చేపట్టిన కార్యక్రమ బ్రోచర్లను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి బుధవారం ఆవిష్కరించారు. ఏలూరు పవర్ పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, బడేటి అభిమానులు, ఫ్లాష్ టీం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బడేటి చంటి బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏలూరు ఎమ్మెల్యేగా తన సోదరులు బడేటి బుజ్జి చేసిన అభివృద్ధిని, చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ప్రజల గుండెల్లో ఆయన సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఫ్లాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తోన్న బడేటి బుజ్జి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆవిష్కరణను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు, బడేటి అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు చోడే



వెంకటరత్నం, ఎస్సెమ్మార్ పెదబాబు, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, టిడిపి నాయకులు ఎమ్మార్డీ బలరాం, పెద్దిబోయిన శివప్రసాద్, ఇసుకపల్లి తాతారావు, బాబాజీ, పూజారి నిరంజన్, దాసరి ఆంజనేయులు, నెరుసు గంగరాజు, ఆర్నేపల్లి తిరుపతి, దాకారపు రాజేశ్వరరావు, బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు, తవ్వా అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కేర్ హోమియో వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

**ఏలూరు టౌన్, డిసెంబర్ 18,ప్రభాత వార్త :** అన్ని రకాల వ్యాధులకు హోమియోపతి వైద్యం శాశ్వత పరిష్కారం ఇస్తుందని ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య అన్నారు. ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్ కేర్ హోమియో వైద్య బృందం చే ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య ,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడుతూ చర్మ సమస్యలు,కీళ్ల నొప్పులు,శ్వాస సమస్యలు, థైరాయిడ్,లివర్ సమస్యలు కిడ్నీ సమస్యలు మైగ్రేన్,తలనొప్పి,షుగర్ వ్యాధి మొదలగు సమస్యలకు హోమియో వైద్యం శాశ్వత పరిష్కారాన్ని ఇస్తుందన్నారు. అయితే హోమియో వైద్యం ద్వారా వ్యాధి స్పీడ్ గా కాకుండా కొంత సమయం తీసుకుంటుంది అన్నారు. శాస్త్ర చికిత్స చేయవలసిన వ్యాధులకు కూడా శస్త్ర చికిత్స అవసరం లేకుండా హోమియోపతిలో వైద్యం ఉందన్నారు. మున్సిపల్ సిబ్బంది పని ఒత్తిడితో ఉంటారని వారి కొరకు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే నగర ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ. భాను ప్రతాప్,మాజీ డిప్యూటీ మేయర్, కో-ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, అదనపు కమిషనర్ జి. చంద్రయ్య,కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు,వంకదారు ప్రవీణ్, షబ్బనబ్బన శ్రీనివాసరావు,గునుపూడి శ్రీనివాసరావు,బత్తిన విజయ్ కుమార్,దేవరకొండ శ్రీనివాసరావు, నున్న కిషోర్,పాము శామ్యూల్,దారపు తేజ, తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ కేర్



హాస్పిటల్ ఏలూరు బ్రాంచ్ మేనేజర్ ఎం. సుష్మ ఆధ్వర్యంలో డాక్టర్ అజయ్ బాబు,డాక్టర్ ప్రసాద్, ఫార్మసిస్టులు వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు పొందిన వారికి శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

# పేరుపాలెం బీచ్ లో పర్యటకులకు మత్స్యకారులకు భద్రతపై చర్యలు : కలెక్టర్ నాగరాణి


**భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త :** పేరుపాలెం బీచ్ పర్యాటకులకు, మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సంయుక్తంగా మెరైన్, మత్స్యశాఖ అధికారులతో పేరుపాలెం బీచ్ పర్యాటకుల భద్రతపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బీచ్ లో స్నానాలు చేసే వారి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈతగాళ్ళు ఏర్పాటు, బోట్లతో పహరా, ప్రమాద హెచ్చరిక బోర్డులు, తదితర చర్యలను తీసుకోవాలన్నారు. ఇస్రో రూపొందించిన పరికరాలను ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 40 - 60 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని, సముద్రంలో వేటకు వెళ్లే ఫిషింగ్ బోట్లకు ట్రాన్స్పాండర్స్ పరికరాలను బిగించుకోవడం వలన తుఫాను సమయాల్లో బోట్లు ఏ ప్రాంతంలో ఉన్నది సులువుగా తెలుసుకోవచ్చన్నారు. ఈ విషయంపై మత్స్యకారుల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అంతర్వేది మెరైన్ పిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్



ఏఎన్ఎం మూర్తి సముద్ర పర్యాటకుల ప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై ప్రతిపాదనలను సభలో వివరించారు. మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎల్ ఎల్ ఎన్ రాజు మత్స్య రంగం బలోపేతానికి అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, కోస్టల్ స్ట్రెచ్ మెరైన్ అడిషనల్ ఎస్పీ జిబిఆర్ మధుసూదన రావు, అంతర్వేది మెరైన్ పిఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏఎన్ఎం మూర్తి, మత్స్య శాఖ ఏడి ఎల్ ఎల్ ఎన్ రాజు, కాకినాడ కోస్టల్ గార్డ్ ఎస్.పి గుప్తా, ఐబి డి సి ఐ ఓ సందీప్ సుదర్శన్, మెరైన్ ఎస్ఐ నాగార్జున రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు మానవతకు అంబులెన్స్ బహూకరణ

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ స్వర్గీయ తల్లాడ సత్యనారాయణ (సత్తిపండు) ఐదో వర్ధంతి సందర్భంగా విశాఖపట్నానికి చెందిన ఆయన అల్లుడు సూరగాని రవిశంకర్ నారాయణ గీతా నారాయణ్ దంపతులు స్థానిక మానవత సంస్థకు అంబులెన్స్‌ను బహూకరించనున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు ఎంబీ సోషల్ క్లబ్ ఆవరణలో మానవత అధ్యక్షుడు అయినాల రమణమూర్తి ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమంలో అంబులెన్స్‌ను మానవతకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా సూరగాని గీతానారాయణ్ బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ తమ తండ్రి తల్లాడ సత్తిపండు జ్ఞాపకార్థం ప్రజల ఆరోగ్యం కోసం, ప్రజాసంక్షేమం కోసం రూ. 18లక్షల విలువ గల అంబులెన్స




మానవతకు అందజేస్తున్నామన్నారు. స్థానిక బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలోని ఉత్తమ విద్యార్థుల స్కాలర్ షిప్‌లు అందజేస్తున్నామని తెలిపారు. స్వర్గీయ సత్తిపండు జంగారెడ్డిగూడెం పట్టణాభివృద్ధికి సర్పంచ్‌గా ఎంతో సేవలందించారన్నారు. ఆయన జిల్లా, రాష్ట్ర గౌడ సంఘాల అభివృద్ధికి నాయకుడిగా పనిచేశారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

# వరి కోతలు వాయిదా వేసుకోండి .

**అత్తిలి - డిసెంబర్ 18 ల( ప్రభాత వార్త ):** అల్పపీడన ప్రభావంతో రెండు రోజులు వరి కోతలు వాయిదా వేసుకోవాలని అత్తిలి తహసీల్దార్ దశిక వంశీ కోరారు. ప్రస్తుతం కళ్ళా లలో ఉన్న ధాన్యాన్ని తడవకుండా ఉ ండేందుకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు .రైతు సేవా కేంద్రంలో తేమ శాతం కి అనుగుణంగా అమ్ముకోవటానికి వీలు కల్పించినట్లు తెలిపారు. అధిక వర్షం కురిస్తే పంటచేలనుండి నీరు బైటకు వెళ్లేలా చూసుకోవాలని కోరారు. తడిసిన ధాన్యం మొలకలు రాకుండా ఉండేందుకు 5 శాతం ఉప్పు నీటి ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు. రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు .

# కేంద్ర మంత్రిని కలిసిన శేషు

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును బుధవారం జంగారెడ్డిగూడెంకు చెందిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌నాయుడుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న గణేష్ తదితరులు ఉన్నారు.



# ఆకట్టుకున్న భవాని దీక్షాదారుల అటవిక నృత్యం

**పెనుమంట్ర, డిసెంబర్-18, ప్రభాతవార్త:** పెనుగొండ భవాని దీక్షదారుల పేటతుళ్ళి, శ్రీ భవాని పీఠం నందు భవాని దీక్ష దారులచే ఆటవిక నిత్య ప్రదర్శన కార్యక్రమం బుధవారం అందరిని ఆకట్టుకుంది. పిల్లి శంకరం నక్కా వేదవ్యాస శాస్త్రి గురుభవానీల ఆధ్వర్యంలో పెనుగొండ చెరుకువాడ పురవీధుల నందు గ్రామోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భవాని కాళీ, శక్తి ,కనక దుర్గమ్మ, అఘోర, ఆంజనేయస్వామి వివిధ రకాల వేషధారలతో ప్రజలను ఆకట్టుకున్నాయి. వాయిద్య కళాకారులతో కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కట్టంగ శ్రీనివాస్, కొక్కిరి రవి, మామిడిశెట్టి సతీష్, పోసంశెట్టి రాజు, నౌడు చిన్న



చిన్న, నాంధ్ర పూర్ణచంద్రారెడ్డి, చల్లంగి సతీష్, తమనంపూడి అచ్చిరెడ్డి, మారిశెట్టి రాము, రామోజీ బాబి, దొరబాబు, ఇళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



**ప్రభాతవార్త నరసాపురం :** నర్సాపురం పట్టణంలో ఇటీవల జరుగుతున్న రహదారి మరమ్మతు పనులను ప్రభుత్వ విప్,నర్సాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పరిశీలించారు. దాదాపు మూడు కోట్ల రూపాయలతో నర్సాపురం పట్టణం నుండి, కరింశెట్టి పాలెం వరకు నిర్మిస్తున్న రహదారి పనులను, బుధవారం పీచుపాలెంలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ తో ఆయన మాట్లాడుతూ, నర్సాపురం మండలంలో గల గ్రామాల నుండి పట్టణానికి అనుసంధానం గల, ప్రధానమైన రహదారి అని, నాణ్యత విషయంలో రాజీ





పడవద్దని, పనులను సక్రమంగా, నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. రోడ్డు ప్రక్కన గల వ్యాపారస్తులకు ఏమైనా సమస్యలు ఉంటే, వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

# మండల పంచాయతీ కార్యదర్సులు అధ్యక్షులుగా వెంకటరెడ్డి నియామకం

**పోడూరు, డిసెంబర్-18, ప్రభాతవార్త:** పోడూరు మండల పంచాయతీ కార్యదర్శులు కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. కార్యవర్గం అధ్యక్షులుగా సిహెచ్. కె. వెంకటరెడ్డి పండిత విల్లూరు కార్యదర్శి, ఉపాధ్యక్షులుగా పి. రవి జిన్నూరు కార్యదర్శి, కార్యవర్గ కార్యదర్శిగా పి. శేఖర్ బాబు మట్టపర్రు సెక్రటరీ, ట్రెజరర్ గా డి. సుధీర్ కుమార్ అప్పన్న చెరువు కార్యదర్శి, సాంస్కృతిక కార్యదర్శిగా కె. బెనర్జీ పి.పోలవరం కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యదర్శి గా ఎం.సిహెచ్ సత్యనారాయణ తూర్పు పాలెం కార్యదర్శి, మహిళా కార్యదర్శిగా ఎండి. కరీమున్నీసా బేగం రావిపాడు కార్యదర్శి వారిని కార్యవర్గంగాఎన్నుకో బడ్డారు.మండల విస్తరణ



అధికారి కేయం వైభవతి సమక్షంలో పైవారిని ఎన్నుకోవడం జరిగినది.

# చాట్రాయి మండలంలో యదేచ్ఛగా బియ్యం దందా

## - గ్రామాలలో ఆగని అక్రమ రేషన్ బియ్యం - 5వ తేదీ నుండి 10లోపే రేషన్ బియ్యం హంపట్

**ప్రభాతవార్త చాట్రాయి :** చాట్రాయి మండలంలో అక్రమ రేషన్ బియ్యం దందా యదేచ్ఛగా కొనసాగుతోంది. చాట్రాయి మండలంలో నాలుగు గ్రామాల నుండి బియ్యం దందా విచ్చలవిడిగా జరుగుతున్నా రెవెన్యూ పోలీస్ అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదని విమర్శలు సర్వత్రా విన వస్తున్నాయి. ప్రతి నెల ఐదో తారీకు నుండి పదో తారీకు లోపే మండలం నుంచి బియ్యం తరలి వెళ్ళిపోతున్నాయని పలువురు తెలియజేస్తున్నారు. రాత్రి సమయాల్లో రేషన్ డీలర్ల ఇంటి వద్ద నుండి టాటా ఏసీలు ద్వారా ఒకచోటకు చేర్చుకొని లారీకి లోడ్ చేస్తున్నారని తెలుస్తోంది. రాత్రి సమయంలో లోడ్ చేసిన కూలీలకు రెట్టింపు కూలీ ఇవ్వటంతో పాటు విషయాన్ని బయటకి పొక్కకుండా ఉండేందుకు వారికి పలు తాయిలాలు కూడా అందిస్తున్నట్టు తెలుస్తోంది. చాట్రాయి మండలంలో చిన్నంపేట, మంకొల్లు, మర్లపాలెం, సోమవారం గ్రామాల నుండి దందా జరుగుతోందని సమాచారం. మండల స్థాయిలో జరుగుతున్న అక్రమ వ్యాపారంపై అధికారులు దృష్టి పెట్టకుండా కాకినాడ పోర్ట్ లోకి అక్రమ బియ్యం ఎలా వస్తున్నాయని హడావిడి చేయడం విచిత్రంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు.




గ్రామస్థాయి నుండి వెళ్లకుండా అక్రమ బియ్యం ఒకేసారి ఎలా చేరుతున్నాయని విచారించకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతినెలా చాట్రాయి మండలానికి 18 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 18వేల రేషన్ కార్డులు నుండి 30 వేల క్వింటాళ్ల వరకు రేషన్ బియ్యం వస్తుండగా దీనిలో 80 శాతం దళారులే కొనుగోలు చేస్తున్నారు. ప్రతి కార్డు దారుడు దగ్గర నుండి కేజీ 10 రూపాయల వరకు కొనుగోలు చేస్తుండగా అక్రమ వ్యాపారుదారులు 15 నుండి 20 రూపాయలు వరకు ఎగుమతి చేస్తున్నట్టు తెలుస్తోంది. మీ అక్రమ వ్యాపారం వల్ల లక్షల రూపాయలు దళారులు లబ్ధి పొందుతుంటే దీనిని చూసి మరి కొంతమంది ఈ వ్యాపారం బాగుందని ఉద్దేశంతో అక్రమ వ్యాపారం వైపు దృష్టి సారిస్తున్నారు. నిఘా లేకపోవడంతో రోజురోజుకీ అక్రమ వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. అక్రమ బియ్యం దందా దారులు ఎవరనే విషయం అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవటం లేదని విమర్శలు కూడా వినవస్తున్నాయి. ఇటీవల మంకొల్లు గ్రామం వద్ద అక్రమ బియ్యం దందా వ్యవహారం ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నాడని అనుమానంతో ఒక వ్యక్తిని చితకబాదిన సంగతి అందరికీ తెలిసిందే. ఇటువంటి వారిపై కూడా పోలీసులు రెవెన్యూ అధికారులు నిఘా పెట్టకపోవడంతో అక్రమ వ్యాపారానికి అడ్డంకి లేకుండా పోయింది. ఏది ఏమైనా చాట్రాయి మండలం అక్రమ బియ్యం వ్యాపారానికి అడ్డగా మారింది అనడంలో సందేహం లేదు.

# వశిష్ట గోదావరిపై వారధి నిర్మాణానికి నిధులు కేటాయించండి,

## నితిన్ గడ్కరిని కోరిన ఎమ్మెల్యే పితాని,

**పెనుమంట్ర, డిసెంబర్-18, ప్రభాతవార్త:** వశిష్ట గోదావరి లంక గ్రామాల చిరకాల స్వప్నం వశిష్ట గోదావరిపై పి గన్నవరం- కోడేరు వారధి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి లంక వాసుల కలను నెరవేరాలని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కేంద్ర జాతీయ రహదారుల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కోరారు. బుధవారం ఢిల్లీలో ఆయన కలిసి వారధి డిజైన్ ఈ బ్రిడ్జి నిర్మాణం ద్వారా ఉభయ గోదావరిలో ప్రయాణం సులభతరం కావడంతో పాటు లంకలో పండించిన పంటను మార్కెట్ కు సులభంగా తరలించవచ్చునని దీంతో గోదావరి వరద సమయంలో ప్రాణ నష్టం జరగకుండా నివారించవచ్చునని నితిన్ గడ్కరికి వివరించామన్నారు. ఇందుకు నితిన్ గడ్కరి నిధులు మంజూరు చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించారు. నితిన్ గడ్కరిని కలిసిన వారిలో కేంద్ర భారీ



పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కలిసిన వారిలో ఉన్నారు.

# రథానికి మరమ్మత్తులు చేయించడం అభినందనీయం

పెనుమంట్ర, డిసెంబర్-18, ప్రభాతవార్త: దాతల సహకారంతో శ్రీ రామేశ్వర స్వామి రథానికి మరమ్మత్తులు రంగులు వేసేందుకు ప్రవాసాంధ్రులు సహకరించడం అభినందనీయమని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట అన్నారు. పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరం లో బుధవారం రామేశ్వర స్వామి రథానికి మరమ్మత్తులు, రంగులు వేసేందుకు దాతల సహకారంతో మూడు లక్షల రూపాయల తో పనులు జరిపించేందుకు పూజా అధికారి నిర్వహించారు.నత్తా రామేశ్వరం వాస్తవ్యులు ద్వారంపూడి వీర్రెడ్డి సుశీల దంపతుల కుమారులు ప్రవాసా ఆంధ్రులు ఈశ్వర్ ప్రకాష్ బాపిరెడ్డి, శ్రీనివాసరెడ్డిలు ముందుకు రావడం అభినందనీయమని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ అన్నారు. నత్త రామేశ్వరం శ్రీ పార్వతీ సమేత రామేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు రామేశ్వరపు రామలింగేశ్వర శర్మ అభిషేక పురోహితులు కాశీభట్ల సూర్యనారాయణ మూర్తి దాతల అల్లుళ్లు వాసంశెట్టి వెంకట మురళి కృష్ణారెడ్డి దంపతులు, శ్రీనివాసరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి యాళ్ల సూర్యనారాయణ మూర్తి, ఎంపీటీసీ తమనం పూడి నాగ వెంకట సత్యనారాయణ రెడ్డి( పెద్దబ్బు లు) తెలుగు యువత మండల అధ్యక్షులు తమనంపూడి శ్రీరామ దుర్గారెడ్డి, గరువు మాజీ సర్పంచ్ కర్రీ సుబ్బారెడ్డి, వీఆర్వోల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి రాజు శ్రీనివాసరాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.32,735/- లు చెక్కు

**భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త :** బుధవారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి కి వీరవాసరం ఎంపీడీవో కార్యాలయం మరియు సచివాలయం సిబ్బంది నుండి ముఖ్యమంత్రి సహాయనిధికి సేకరించిన మొత్తం రూ. 32,735/- లు చెక్కును వీరవాసరం ఎంపీడీవో కె. కిరణ్ కుమార్ అందజేయడం జరిగింది.



# నియోజకవర్గ జనసేన స్పోక్స్ పర్సన్ గా గడ్డ మణుగు నియామకంపలువురు అభినందనలు

జీలుగుమిల్లి-ప్రభాతవార్త : జనసేన పోలవరం నియోజకవర్గ స్పోక్స్ పర్సన్ గా సీనియర్ నాయకులు గడ్డమణుగు రవికుమార్ ను నియమించినట్లు స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చిర్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి, తన విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేసిన రవికుమార్ అభినందనీయులని అన్నారు. రవికుమార్ నియామకం పట్ల పలువురు జనసైనికులు, నాయకులు అభినందించారు. రానున్న రోజు ల్లో నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి మరింత కృషిచేసి, పార్టీని బలమైన శక్తిగా మార్చేందుకు కృషి చేస్తానని రవికుమార్ తెలిపారు. వర్తమాన రాజకీయాలపై ఎప్పటికప్పుడు మంచి విశ్లేషణ చేయగల గొప్ప నాయకుడు రవికుమార్ అని, అంతేకాకుండా అభివృద్ధిపై, ప్రజాసేవపై రవికుమార్ గొప్ప విజన్ ఉన్న నాయకుడని ఇప్పటికే ఎంతోమంది నుండి ప్రశంసలు అందుకుంటున్న తరుణంలో ఎమ్మెల్యే బాలరాజు జనసేన పార్టీకి రవికుమార్ చేసిన సేవలను గుర్తించి స్పోక్స్ పర్సన్ గా బాధ్యతలు అప్పగించడంపై ఎమ్మెల్యే బాలరాజు కు కూడా అభినందనలు వ్యక్తం



అవుతున్నాయి. దీంతో .స్పోక్స్ పర్సన్ గా అన్ని అర్హతలు ఉన్న సరైన నాయకుడికి సరైన పదవే లభించిందని నియోజవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# రవళి స్పిన్నర్స్ సంస్థకు అవార్డు

**తణుకు, డిసెంబర్ 18 (ప్రభాత వార్త):** తణుకు పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఎమ్మెల్సీ వంక రవీంద్రన్యాద్ పెరవలి మండలం ఖండవల్లిలో స్థాపించిన రవళి స్పిన్నర్స్ సంస్థకు అరుదైన గౌరవం దక్కింది. విద్యుత్ వినియోగంలో ఇంధన సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు టెక్స్‌టైల్స్ విభాగంలో ప్రభుత్వ ఇంధన సంరక్షణ మిషన్ అవార్డు ప్రకటించింది. సాంప్రదాయేతర విద్యుత్ ఉత్పత్తి చేసి రూఫ్ టాప్ సోలార్, విండ్ మిల్స్ ద్వారా తయారు చేసి ప్రభుత్వ విద్యుత్‌ను తక్కువ వినియోగించడం తద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించినట్లు వంక రవీంద్రన్యాద్ తెలిపారు. సంస్థ పైకప్పులపై సోలార్ పలకలు అమర్చి మూడు మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు అనంతపురం జిల్లాలో సైతం రెండు పవన విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు సంస్థ డైరెక్టర్, వైస్ ఛైర్మన్ వంక రవళి ఈనెల 20న విజయవాడలో



జరిగే కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్నట్లు సంస్థ జనరల్ మేనేజర్ ఈశ్వరన్ తెలిపారు.

# చెత్త సేకరణకు 16 రిక్షాలు అందజేత



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుదలకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద చెత్త రిక్షాలను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నాగలక్ష్మి మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా చెత్త నిల్వలు పేరుకుపోకుండా 16 రిక్షాలను మున్సిపల్ సాధారణ నిధులు రూ.4లక్షలతో కొనుగోలు చేశామన్నారు. వైస్‌చైర్మన్ కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి అంజి, కమిషనర్ కేవి.రమణ, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అన్నదానానికి విరాళం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన భక్తురాలు అడ్డగర్ల కస్తూరి లలిత సాహితీ రూ.50,121లు విరాళంగా అందజేశారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు బుధవారం తెలిపారు. తొలుత ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించారు. దాత, వారి కుటుంబ సభ్యులకు స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందించి వేదాశీర్వచనంతో సత్కరించారు.

# అత్తిలి నీటి పంపిణి కమిటీ చైర్మన్ గా నల్లూరి



. అత్తిలి – డిసెంబర్ 18:(ప్రభాత వార్త ):అత్తిలి నీటి పంపిణి కమిటీ చైర్మన్ గా నల్లూరి సురేష్ కుమార్ అత్తిలినీటి సంఘం అధ్యక్షుడు ఎన్నికయ్యారు .అత్తిలి డిసి వైస్ చైర్మన్ 1 గా ఆరవల్లి నీటి సంఘం అధ్యక్షుడు గాదిరాజు శ్రీనివాసరాజు అత్తిలి డిసి వైస్ చైర్మన్ 2 గా మోగల్లు నీటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి వెంకట సత్య సూర్యనారాయణ రాజు ఎన్నికయ్యారు. అత్తిలి సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వారిని తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ,అత్తిలి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణరావు ,మండల టీడీపీ కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు , కేతా సత్యనారాయణ , పూతి నీ డి శ్రీనివాసరావు పోలిశెట్టి రంగారావు తదితరులు అభినందించారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

## - తహసిల్దార్ ప్రశాంతి



చాట్రాయి, డిసెంబర్ 18, ప్రభాతవార్త : గ్రామాలలో రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టిందని రైతులు ఈ సదస్సులను సజీవినియోగం చేసుకోవాలని చాట్రాయి తహసీల్దార్ డి ప్రశాంతి అన్నారు. చాట్రాయి మండలం చనుబంద,నరసింహారావు పాలెం గ్రామలలో రెవెన్యూ సదస్సులను బుధవారం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని సదస్సులను నిర్వహిస్తోందని గ్రామాలలో రెవెన్యూ సమస్యలు ఎవరికైనా ఉంటే నేరుగా వచ్చి లిఖితపూర్వకంగా అర్జీలు సమర్పించాలని ఆమె కోరారు. ఈ సదస్సులో ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారం చేస్తారని చెప్పారు. గతంలో రీ సర్వే వల్ల ఎవరికైనా ఇబ్బందులు జరిగి ఉంటే వాటిని కూడా సవరించేందుకు అవకాశాలు ఉన్నాయని ఆమె చెప్పారు. మండలంలో అన్ని గ్రామాలలో ఈ సదస్సులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ సదస్సులో చనుబంద, నరసింహారావు పాలెం గ్రామలలో 16 అర్జీలు వచ్చినట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నరసింహారావు పాలెం లో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి, మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ, రెవెన్యూ కార్యదర్శి శోభనబాబు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధిపై ముగిసిన శిక్షణ



అత్తిలి – డిసెంబర్ 18 ( ప్రభాత వార్త ):అత్తిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అత్తిలి మండలం లోని మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు, గ్రామ సచివాలయ కొన్ని శాఖల సిబ్బందికి సుస్తిర అభివృద్ధి లక్ష్యములు పై 2వ బ్యాచ్ రెండో వ రోజు శిక్షణ ఇచ్చారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి తీసుకొనవలసిన చర్యలు, 9 థేమ్స్ లక్ష్యములు ప్రజారోగ్య లక్ష్యములకు సంబందించి రెండో రోజు శిక్షణ నిర్వహించారు. ఎంపీపీ సుంకర నాగేశ్వరావు శిక్షణ తరగతుల ను ప్రారంభించారు.ఎంపీడీఓ పి.శ్యామ్యూల్ , విస్తరణ అధికారి ఎం.శ్రీనివాసరావు ,మండలంలోని మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ కొన్ని శాఖల సిబ్బంది కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవిన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరణ



పోడూరు, డిసెంబర్–18, ప్రభాతవార్త: పోడూరు మండలం వద్దిపర్రు గ్రామంలో " రెవిన్యూ సదస్సులు " గ్రామ సభ" నిర్వహించనట్లు పోడూరు తహసిల్దార్ సయ్యద్ మోలనా పాజిల్ బుధవారం తెలిపారు. ఈ సదస్సులో ప్రజల / రైతుల నుండి 51 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె. రాంబాబు, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది, ఎండోమెంట్ డిపార్ట్మెంట్ అధికారులతో పాటుగా ఎంపీటీసీలు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నట్లు తెలిపారు.

# విద్యుత్ పొదుపు సామాజిక బాధ్యత .. ఎలక్ట్రికల్ డిఈ వెంకటేశ్వరరావు



భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త :ఇంధన వనరుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని, ఇంధనాన్ని పొదుపు చేసి భావితరాలకు వెలుగునిద్దామని భీమవరం ఎలక్ట్రికల్ డిఈ వెంకటేశ్వరరావు అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యుత్ పొదుపుపై వాకర్స్ తో అవగాహన సదస్సు నిర్వహించారు. డీఈ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ వాడకాన్ని తగ్గించాలని, బల్బుల స్థానంలో ఎల్ ఈడి బల్బులను వాడితే తద్వారా 60 శాతంకుపైగా విద్యుత్ ఆదా చేయవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరూ అవసరం లేని సమయంలో స్విచ్ ఆఫ్ చేయాలని, ఒక యూనిట్ విద్యుత్తును ఆదా చేస్తే రెండు యూనిట్లు ఉత్పత్తి భారం తగ్గుతుందన్నారు. ఎలక్ట్రికల్ ఎడి కే రాంబాబు, జేఏవో ఎన్ శ్రీనివాస్ రాజు, వాకర్స్ అసోషియషన్ అధ్యక్షులు కటికల పల్లరావు మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపైనా ఉందని, భవిష్యత్తులో విద్యుత్ చాలా అవసరమవుతుందని అన్నారు. అనంతరం బార్డోలీ స్కూల్లో ఇంధన పొదుపు అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ గంధం శ్రీదేవి మాట్లాడుతూ వారంరోజుల పాటు అవగాహన వారోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో డిఎన్నార్ కళాశాల పాలకవర్గ సహాయ కార్యదర్శి రామకృష్ణంరాజు (బోస్), కొత్త శ్రీనివాస్, కాఫీ క్లబ్ కన్వీనర్ బోండా రాంబాబు, భట్టిప్రోలు శ్రీనివాసరావు, చెరుకువాడ రంగసాయి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎంవి రమణ, బొక్కా రామ్మోహన్ రావు విద్యార్థులు పాల్గొన్నారు.

# సుందరికరనలో భీమవరం రాష్ట్రానికి తలమానిక కావాలి :కలెక్టర్ నాగరాణి

భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త : రాష్ట్రానికి తలమానికంగా భీమవరం సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి భీమవరం సుందరీకరణ పనులుపై జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ అధికారులతో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.రాహుల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, లైన్ ఇంటర్నేషనల్ కె.కృష్ణంరాజు, మున్సిపల్ ఈఈ పి.త్రినాధ రావు, డిఈలు అప్పలరాజు, శ్రీనివాస్, రెహమాన్, ఎఈలు రవితేజ, శరత్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి వారికి పంచామృతాభిషేకం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీఅయ్యప్ప స్వామివరి దేవస్థానంలో బుధవారం స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. స్వామి వారికి ప్రీతికరమైన రోజు కావడంతో భక్తులు విశేషంగా దర్శించుకున్నారు.

# భగవంతుని అనుగ్రహానికి నామస్మరణ సులభమార్గం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : కలియుగంలో భగవంతుని అనుగ్రహానికి భగవాన్ నామ సంకీర్తనే సులభమార్గమని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవికుమాచార్యులు అన్నారు.బుధవారం ఆలయ ప్రాంగణంలో తిరుప్పావై మూడవ పాశురం అర్థాన్ని వివరించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు పర్యవేక్షించారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నిరసన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : పెంచిన విద్యుత్ ఛార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు తగ్గించాలని, అదానీ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. సీపీఎం పట్టణ కమిటి సభ్యురాలు సుబాషిణి, మండల కార్యదర్శి ఎం.జీవరత్నం పాల్గొని మాట్లాడుతూ దేశంలో జిమిలి ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేసే విధంగా నరేంద్రమోడీ బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుంటే సీఎం చంద్రబాబు, జగన్మోహన్‌రెడ్డి నోరు మెదపడం లేదని విమర్శించారు. మండల కమిటి సభ్యులు జోడే సూర్యచంద్రరావు, అందుగుల ప్రభాకరరావు, యాగంటి సీత, వామిశెట్టి నరసారావు, పట్టణ కమిటి సభ్యులు ఎస్‌కే.మాబు సుభాని, వంగ గోపీ నాయకులు ఆరేటి రామచంద్రరావు, నాని, ఎం.సునీల్, స్టాలిన్, డి.ఆశీర్వాదం, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం చక్రదేవరపల్లి గ్రామంలో సురక్షిత తాగునీరు పథకాన్ని బుధవారం ప్రారంభించారు. మొండలీజ్, ఆక్ఫ్రో సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించేందుకు వాటర్ ప్లాంట్ ప్రారంభించినట్లు కంపెనీ మేనేజర్ రాజేష్ రామచంద్రన్, అసిస్టెంట్ మేనేజర్ రవీంద్రరావు, గ్రామ సర్పంచ్ సాయిల సత్యనారాయణ, మొండలీజ్ ఎగ్జిక్యూటివ్ సిబ్బంది పాల్గొన్నారు.

# గణపవరం ఎంఈఓ గా రాజేష్.



అత్తిలి – డిసెంబర్ 18( ప్రభాత వార్త ): గణపవరం మండలం ఇంచార్జి మండల విద్యాశాఖాధికారి గా ఎన్ . రాజేష్ పదవి భద్రతలు స్వీకరించారు పెంటపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా ఉన్న ఆయన ను నియమించారు. గణపవరం ఎంఈఓ పి. శేషు గతనెలాఖరున పదవీ విరమణ చేయటం తో రాజేష్ ను మండల విద్యాధికారి –1 గా నియమిస్తూ జిల్లా విద్యా శాఖాధికారి ఈ . నారాయణ ఉత్తరువులు జారీ చేసారు.రాజేష్ ను ఎంఈఓ – 2 గొర్లె బాలయ్య , ఎమ్ ఐ ఎస్ కోఆర్డినేటర్ వై . శ్రీనివాస్ , నరసింహరాజు తదితరులు అభినందించారు.

# ద్వారకాతిరుమలలో ట్రాన్స్‌ఫార్మర్ రాగి దొంగల ముఠా అరెస్ట్

ఏలూరు టౌన్, డిసెంబర్ 18,ప్రభాత వార్త : ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్. ఆదేశాల మేరకు, భీమడోలు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ నేతృత్వంలో, ద్వారకాతిరుమల ఎస్సై మరియు పోలీసు సిబ్బంది సాంకేతిక సహాయంతో దాడులు నిర్వహించి, 41 ట్రాన్స్‌ఫార్మర్ల రాగి వైర్లను దొంగిలించిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరిని విచారించగా, దొంగిలించిన రాగిని జంగారెడ్డిగూడెం లోని ఉక్కుర్తి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి వద్ద విక్రయించినట్లు వెల్లడించారు. మొత్తం 639.75 కిలోల రాగి, నేరానికి ఉపయోగించిన వాహనాలు, సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. రాగి విలువ రూ.6,39,750గా అంచనా. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పట్టణ సుందరీకరణకు చర్యలు :జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం డిసెంబరు18 ప్రభాతవార్త :జిల్లా కేంద్రం భీమవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుందరీకరణకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం భీమవరం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ప్రయాణికులకు, పాస్ పోర్ట్ కార్యాలయానికి వచ్చేవారికి షెల్టర్ ఏర్పాటు, జువ్వలపాలెం రోడ్డు అడ్డ వంతెన సమీపంలో బస్ షెల్టర్, ఏ ఎస్ ఆర్ నగర్ వాటర్ ట్యాంక్ ఆవరణలోని పార్కు అభివృద్ధికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలను జారీ చేశారు. ఏ ఎస్ ఆర్ నగర్ లో హెడ్ వాటర్ ట్యాంక్ ఆవరణలో పార్కు సుంద్రీకరణ చేయుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డిని ఆదేశించారు. జువ్వలపాలెం రోడ్డు అడ్డ వంతెన వద్ద ప్రయాణికులు కొరకు బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయుట ప్రతిపాదనలను తయారు చేయాలన్నారు. అలాగే భీమవరం పాత బస్టాండు ప్రయాణికులు కొరకు మరియు సమీపంలో ఉన్న పాస్ పోర్ట్ కార్యాలయమునకు సుదీర్ఘ ప్రాంతాల నుండి ప్రజలు వస్తుంటారని వారు వేచి ఉండుటకు షెల్టర్ నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జెసి మున్సిపల్ శాఖ అధికారులును ఆదేశించారు. అనంతరం దశాబ్దకాలం నుండి పాత బస్టాండ్ లో ప్రయాణికులు ఉపయోగించే బాత్ రూములను ఆయన పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబదిత శాఖల అధికారులును ఆదేశించారు.ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఈ.ఈ త్రినాధ రావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీలక్ష్మి, డి ఈ అప్పారావు, టౌన్ ప్లానింగ్ అధికారి, తదితరులు ఉన్నారు.

# జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి:కలెక్టర్ నాగరాణి



భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం విజన్ కు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలని, విరివిగా రుణాలను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన డిసిసి, డి.ఎల్.ఆర్.సి (బ్యాంకర్ల) సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విజన్ కు అనుగుణంగా బ్యాంకులు జిల్లా అభివృద్ధికి సహకరించాలని స్పష్టం చేశారు. మన జిల్లా వరి సాగు ఆధారిత జిల్లాగా పేరుగాంచిన విషయం మీ అందరికీ తెలిసిందేనని, ఇందుకు అనుగుణంగా కౌలు రైతులకు విరివిగా రుణాలను మంజూరు చేయాలని తెలిపారు. వివిధ కారణాలతో రుణాల మంజూరులో జాప్యం చేయడం సరైనది కాదన్నారు. అవసరమైన ఏ పత్రాలనైనా అందజేయడానికి వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. రైతుకు వున్న వ్యక్తిగత రుణాలను వ్యవసాయ రుణాలకు సాకుగా చూపించరాదని, వ్యవసాయ రుణము అనేది తప్పనిసరిగా మంజూరు చేయాల్సిన విషయం అన్నారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి 1,08,330 సిసిఆర్సి కార్డులు జారీ లక్ష్యం కాగా ఇప్పటివరకు 87,178 కార్డులను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, ఆర్బిఐ ఏజీఎం ఆర్.కె. హనుమ కుమారి, యు బి ఐ ఆర్.ఎం పి.సంగీత కుమారి, నాబార్డ్ డీడీఎం టి.అనిల్ కాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకు కంట్రోలర్స్, బ్యాంకు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి కొనుగోలు విషయంలో అలసత్వం వద్దు



**తణుకు, డిసెంబర్ 18(ప్రభాతవార్త):**

మైనార్టీ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగం ప్రకారం హక్కులు, బాధ్యతలకు సంబంధించి బుధవారం తణుకులో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. నాలుగో అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి ఆదేశాల మేరకు తణుకులోని హనీపేట్ మసీదులో నిర్వహించిన ఈ సదుస్సులో వక్తలు మాట్లాడుతూ మైనార్టీల హక్కులు, ఆస్తి కొనుగోలు విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఉచిత న్యాయ సలహా కోసం మండల న్యాయ సేవల కమిటీను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కామన మునిస్వామి, ఎస్‌కే మోతీ, కోలా దుర్గాభవాని, టి.సత్యనారాయణరాజు, ఎస్‌కే అహ్మద్ ఆలీఖాన్ బాజీ, ధనుంజయ్, పొట్ల సురేష్, మసీదు అధ్యక్షులు రహీముద్దీన్ పాల్గొన్నారు.

# దోసపాడు దళితులకు పేదలకు న్యాయం చేయాలి



ఏలూరు టౌన్,డిసెంబర్ 18, ప్రభాత వార్త : దోసపాడు దళితులకు అర్హులైన అసైన్దారులకు ఫ్యామిలీ సర్టిఫికెట్స్ మరియు చనిపోయిన వారికి మరణ ధ్రువీకరణ పత్రాలు వారి వారసులకు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం నాడు జిల్లా కలెక్టరేట్ వద్ద డిఆర్ఓ విశ్వేశ్వర రావుకి వ్యవసాయ కార్మిక సంఘం మరియు దోసపాడు భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ దోసపాడులో దళితులు పేదలు గత రెండు సంవత్సరాలపైగా వారి యొక్క అసైన్డ్,సీలింగ్ భూములు పంచాలని ఆక్రమించుకున్న అక్రమ దారుల నుండి వారికి రక్షణ కల్పించాలని, భూములలో సాగుకు అవకాశం కల్పించాలని పోరాడుతున్న మండల రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. తాతలు తండ్రులు చనిపోతే వారికి వారసులుగా ఉన్న మాకు చనిపోయిన వారి మరణ ధ్రువీకరణ పత్రాలు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్స్ ఇవ్వకుండా పేదలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక సార్లు రెవెన్యూ శాఖ అధికారులు కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన నేటికీ సమస్య పరిష్కారం కాలేదని దుయ్యాబెట్టారు. ఇప్పటికైనా మీరు (ప్రభుత్వం )స్పందించి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. పేదలు అడుగుతున్న పట్టాలు, పాసుబుక్ వారి వారసులుగా గుర్తించడానికి ఫ్యామిలీ సర్టిఫికెట్స్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసైన్డ్ భూములు చట్టం ప్రకారం అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ ద్వారా భూములు పంపిణీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ సమస్యలు పరిష్కారాలు వంటి కార్యక్రమంలో ఈ ప్రస్తావన అసలు రావడం లేదని విమర్శించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గారు ఏలూరు జిల్లాలో భూములు సమస్యలు లేవని ప్రకటన చేయడం ఆస్యాస్పదంగా ఉందన్నారు. కానీ ఈ జిల్లాలో లక్షలాది ఎకరాలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని మండిపడ్డారు. తూ తూ మంత్రంగా రెవిన్యూ సదస్సు గ్రామాల్లో నిర్వహిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. భూ సమస్యకు ఉన్న దానికి సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో అధికారులు ఆ సమస్యను ఎక్కడ వేసిన గొంగళి ఎక్కడ అన్నట్లుగా పరిష్కారం చేయకుండా తాస్సారం చేస్తున్నారని దియబట్టారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన గ్రామ రెవెన్యూ సదస్సులు సక్రమంగా జరపాలని అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ ద్వారా భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఎం దోసపాడు లాంటి గ్రామాల్లో దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనవరి 15 నుండి జరిగే భూ పోరాటంలో అధికారులు ప్రజాప్రతినిధులు రాబోయే కాలంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈ సమస్య మండల తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్తానని వారి చేత పని జరిగేలా మీకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు అంతగాని ఆనందరావు, డి నాగేంద్ర తో పోరాట నాయకులు రాజు, భూషణం లక్ష్మి, మాణిక్యం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక సమావేశం.

## - మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం.

ఏలూరు టౌన్,డిసెంబర్ 18, ప్రభాత వార్త :ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల అభ్యర్థన మేరకు జెడ్పి చైర్ పర్సన్ వారు ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జెడ్పి సమావేశపు మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జెడ్పి ఇన్ చార్జి సిఇఓ డా. ఆర్. విజయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కావున సదరు సమావేశానికి గౌరవ సభ్యులు, హాజరు కావాలని కోరారు. అదే విధంగా ఈనెల 21వ తేది శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ వారి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున సదరు సమావేశానికి గౌరవ సభ్యులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

# ప్లాస్టిక్ వినియోగం విడనాడాలి - గుడ్డ సంచుల ప్రదర్శన



భీమవరం డిసెంబర్ 18 ప్రభాతవార్త : ప్లాస్టిక్ వినియోగం విడనాడి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. భీమవరం రైతు బజార్ లో శ్రీవిజ్ఞాన వేదిక, పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రైతులు, వినియోగదారులతో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ, నమూనా గుడ్డ సంచుల ప్రదర్శన నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగం విడనాడాలని పిలుపునిచ్చారు. నిషేధిత ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం అందరి బాధ్యత అని అన్నారు.

# 'బచ్చల మల్లి' ప్రీ రిలీజ్ ఈవెంట్

హీరో అల్లరి నరేష్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా




ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు. హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ సంయుక్త ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. దర్శకులు మారుతి, త్రినాథ్ రావు నక్కిన, వశిష్ట, విజయ్ కనకమేడల, యదు వంశీ, కార్తిక్ వర్మ దండు, బలగం వేణు అతిధులు పాల్గొన్న ఈ ప్రీరిలీజ్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో హీరో అల్లరి నరేష్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఇది ఒక సక్సెస్ మీట్ లా అనిపిస్తుంది. ఈవెంట్‌కి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమా అంటే పాషన్‌తో ఇక్కడికి వచ్చారు. డీవోపీ రిచర్డ్ ఈ సినిమాతో హైదరాబాదులో సెటిల్ అయిపోతారు. చాలా అద్భుతమైన కెమెరామెన్. ఈ సినిమాకి ఆయన లాంటి కెమెరామెన్ రావడం మా అదృష్టం. ఈ చిత్రానికి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చిన విశాల్ చంద్రశేఖర్‌కి ధన్యవాదాలు అన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, ఇంతమంది ఒకే వేదికపై కలవడం ఆనందంగా ఉంది. రాజేష్ సినిమాపై ప్యాషన్ ఉన్న వ్యక్తి. ఆయనతో ట్రావెల్ అవుతున్నప్పుడు సినిమా పట్ల ఆయనకున్న ఇష్టం అర్ధమైయింది. ఈ చిత్రం మంచి విజయం అందుకుంటుందనే నమ్మకం నాకుంది అన్నారు. హీరోయిన్ సంయుక్త మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఒక మంచి మూవీని సపోర్ట్ చేయడం నాకు చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్ నాకు చాలా నచ్చింది. నేను ప్రతి సినిమాని ఫాలో అవుతాను. ఈ సినిమాలో ప్రతి కంటెంట్ చాలా ప్రామిస్‌గా ఉంది. ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు. డైరెక్టర్ సుబ్బు మంగాదేవి మాట్లాడుతూ, ఈ రోజు నేనిక్కడ ఉండటానికి కారణమైన సాయి దుర్గాతేజ్‌కి ఎప్పుడూ కృతజ్ఞతలు తెలియజేస్తూనే ఉంటా. నా జీవితంలో మరో ముఖ్యమైన వ్యక్తి మారుతి. అమ్మలేని బాధలో ఉన్న నన్ను దాన్నుంచి బయటకు తీసుకొచ్చింది ఆయనే. లవ్ యు సార్ అన్నారు. డైరెక్టర్ మారుతి మాట్లాడుతూ, చాలా టాలెంట్ ఉన్న డైరెక్టర్ సుబ్బు. సోలో బ్రతుకే సో బెటరు కథని తను చెప్పిన విధానం నాకు చాలా నచ్చింది. ఈ కథ కూడా నాకు చెప్పినప్పుడు చాలా ఎక్సైటింగ్ అనిపించింది. ఎంత అద్భుతంగా చెప్పాడో అంత అద్భుతంగా స్క్రీన్ మీదకు తీసుకొచ్చాడు. నా ఫస్ట్ సినిమా జర్నీ అల్లరి నరేష్‌తోనే స్టార్ట్ అయింది. ఆయన ప్రాణం సినిమా డిస్ట్రిబ్యూషన్ లో నేను కలిశాను. ఆ సినిమా ఆశించిన ఫలితం ఇవ్వక పోయినప్పటికీ ఎక్కడైతే పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలనే కసిని పెంచింది.

# 'గోదారి గట్టు' సాంగ్‌కి అద్భుతమైన రెస్పాన్స్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్‌లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాం. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తు న్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన గోదారి గట్టు సాంగ్ 27 మిలియన్ వ్యూస్ క్రాస్ చేసి చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. రమణ గోగుల పాడిన ఈ పాట సోషల్ మీడియాతో పాటు అన్నీ మ్యూజిక్ చార్ట్స్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతూ వైరల్‌గా మారింది. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా సింగర్ రమణ గోగుల విలేకరుల సమావేశంలో సంక్రాంతికి వస్తున్నామ్ విశేషాల్ని పంచు కున్నారు. **గోదారి గట్టు ఆల్రెడీ 27 మిలియన్ వ్యూస్ దాటేసింది. ఈ రెస్పాన్స్ ఎలా అనిపిస్తుంది?** చాలా గ్రేట్ ఫుల్‌గా ఉంది. నా పాటని అభిమానించే ఎంతోమంది అభిమానులు ఉన్నారు. మళ్లీ నేనెప్పుడూ పాడుతానా అని ఎదురు చూశారు. నేను నా వ్యక్తిగత జీవితంలో బిజీ అయిపోయాను. యూఎస్‌లో ఉన్నాను. నేను ఎవరి సంగీతంలో ఇప్పటివరకు పాడలేదు. కానీ అనిల్, భీమ్స్ చాలా లవింగ్ పర్సన్స్. ఫెంటాస్టిక్ యాటి ట్యూడ్‌తో ఉంటారు. వెంకటేష్ నాకు చాలా మంచి ఫ్రెండ్. నా తొలి సినిమా వెంకటేష్ ప్రేమంటే ఇదేరా. ఇలాంటి మంచి కాంబినేషన్లో వస్తున్న ఈ పాటని పాడాలని అనుకున్నాను. భీమ్స్ లవ్లీగా కంపోజ్ చేశారు. పాటకి ఇంత అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందం ఇచ్చింది. లైఫ్ ఫుల్ సర్కిల్ అయిందనే ఫీలింగ్ వచ్చింది.

**ఈ పాట మీ వద్దకు ఎలా వచ్చింది?**

నేను యూస్‌లో ఉన్నాను. భీమ్స్ కాల్ చేసి తప్పకుండా ఈ సినిమాలో పాట పాడాలని కోరారు. సాంగ్ పంపించమని అడిగాను. పాట ఒక రెండు సార్లు విన్నాను. చాలా నచ్చింది. పాటలో ఒక హార్ట్ ఉంది. డెఫినెట్‌గా పాడాలి అనిపించింది. అలా ఈపాట పాడాను. ఈ పాట పాడటానికి చాలా క్రియేటివ్ ఫ్రీడం దొరికింది. ఈ పాటకు వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందం ఇచ్చింది. ఓ వ్యక్తి ఫోన్ చేసి మా ఊర్లో పొద్దున లేస్తే ఇదే పాట వేస్తున్నారు అందరూ డాన్స్ చేస్తున్నారని చెప్పడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. వాయిస్ లోఅదే మ్యాజిక్ ఉందని ఆడియన్స్ చెప్పడం చాలా హ్యాపీనెస్ నిచ్చింది. సంక్రాంతికి వస్తున్నామ్ గ్రేట్ ఫిల్మ్. అనిల్ అద్భుతంగా తీశారు. సినిమా అందరినీ ఎంటర్ టైన్ చేస్తుంది.


సింగర్ రమణ గోగుల

**వెంకటేష్ రెస్పాన్స్ ఎలా ఉంది?**

వెంకటేష్ కాల్ చేశారు. నేను మళ్లీ పాట పాడడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఆయనకి పాట చాలా నచ్చింది. ఆయనలో అప్పటికి ఇప్పటికి ఎలాంటి మార్పు లేదు. ఆయన రాక్ స్టార్. **మళ్లీ మీరు ఎప్పుడు కంపోజ్ చేయబోతున్నారు?** నేను సిద్ధంగా ఉన్నాను. అయితే అన్నీ కుదరాలి. ఇప్పుడున్న మ్యూజిక్ డైరెక్టర్స్ అందరూ చాలా అద్భుతంగా సంగీతం చేస్తున్నారు. అయినా ఒక న్యూ కైండ్ ఆఫ్ మ్యూజిక్ ఎక్కడో చిన్న గ్యాప్ ఉంది. ఆ గ్యాప్‌ని ఫిల్ చేయడానికి నేను రెడీగా ఉన్నాను. నా దగ్గర కొన్ని వినూత్నమైన ఐడియాలు వున్నాయి. యాక్టర్, స్టోరీ, డైరెక్టర్ సరైన సమయంలో పర్ఫెక్ట్‌గా కుదరాలి.

# 'పరాక్' మూవీ అనౌన్స్‌మెంట్

రోరింగ్ స్టార్ శ్రీమురళి పుట్టినరోజు సందర్భంగా బ్రాండ్ స్టూడియోస్ హాలేష్ కోగుండి టీమ్ రూపొందిస్తున్న ఎక్సయిటింగ్ న్యూ మూవీ పరాక్'ని అనౌన్స్ చేశారు. ఇది అభిమానులకు ప్రేక్షకులకు గొప్ప విజువల్ ట్రీట్ అవుతుందని ప్రామిస్ చేసింది.



ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ ప్రాజెక్ట్ మార్చిలో సెట్స్ పైకి రానుంది. పరిశ్రమలో కొత్త బెంచ్ మార్క్‌లను సెట్ చేస్తూ భారీ బడ్జెట్‌తో బిగ్ కాన్వాస్‌పై రూపొందుతోంది. ఈ ప్రత్యేకమైన రోజును పురస్కరించుకుని, శ్రీమురళికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ, బ్రాండ్ స్టూడియోస్ టీం ఈ చిత్రం పోస్టర్‌ను రిలీజ్ చేశారు, ఇది అభిమానులలో, సినీ ప్రేక్షకులలో క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఈ చిత్రానికి సంబధించిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

# తెలుగు నేటివిటీతో 'విడుదల-2'

విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన విడుదల 1 చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్‌సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం విడుదల2. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. ప్రముఖ నిర్మాత, శ్రీ వేదాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు. ఈ చిత్రాన్ని తెలుగులో ఎంతో ప్రతిష్టాత్మకంగా విడుదల చేస్తున్నారు.


నిర్మాత చింతపల్లి రామారావు

నిర్మాత చింతపల్ల రామారావు ఈ సందర్భంగా ఆయన బుధవారం చిత్ర విశేషాలను విలేకరులతో పంచుకున్నారు.

**విడుదల2 చిత్రం ఎలా ఉండబోతుంది?**

పరిపాలకుల అహంకారానికి అణచివేయబడిన సామాన్యుల నుంచి ఉద్భవించిన ఒక అసామాన్యుడి వీర విప్లవ గాథే విడుదల2. మనతో మిళితమైన అంశాలతో కూడిన కథ.. ఇలాంటి కథలు మన నేటివిటీకి సరిపోతుంది అని ఈ సినిమా తెలుగు హక్కులను దక్కించుకున్నాను. యదార్ధ సంఘటనల ఆధారంగాతీసిన చిత్రమిది. అణగారిని వర్గాల నుంచి ఉద్భవించిన ఓ విప్లవ కెరటం అందరిని పెట్టుబడిదారి వ్యవస్థ నుంచి ఎలా బయటపడేలా చేశారు అనేది ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది. **ఈ చిత్రం తెలుగు నేటివిటికి ఎలా సరిపోతుంది?** ఈ చిత్రం తమిళంలో తీసిన తెలుగు నేటివిటి కథ. తెలుగు రాష్ట్రాల్లోని సమస్యలు, ఇక్కడ జరిగిన సంఘటనలు ఆధారంగా తీసిన చిత్రమిది. ఇది తమిళ దర్శకుడు తీసిన తెలుగు వారి కథ. **విజయ్ సేతుపతి పాత్ర ఎలా ఉండబోతుంది?** నటుడిగా ఆయన గురించి ఎంత చెప్పిన తక్కువే.. ఈ చిత్రంలో పెరుమాళ్‌కు పాత్రకు ఆయన నూటికి నూరు శాతం సరిపోయాడు. నక్సెలైట్ పాత్రలో విజయ్ సేతుపతి నటన, పాత్రలోని ఎమోషన్ ఆయన పండించిన విధానం అద్భుతం. నటుడిగా విజయ్ సేతుపతి ప్రేక్షకుల్లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. **ఇళయరాజా సంగీతం గురించి?** ఈ చిత్రానికి ఆయన నేపథ్య సంగీతం ప్రాణంగా నిలుస్తుంది. ఈ చిత్రంలో ఆయన సంగీతంతో ప్రళయరాజాలా అనిపిస్తాడు.

**ఇంకా ఈ చిత్రంలో ప్రధాన హైలైట్స్ ఏమిటి?**

ఈ చిత్రంలో పీటర్ హెయిన్స్ ఇప్పటి వరకు ఇండియన్ స్క్రీన్‌పై చూడని పోరాటాలు సమాకూర్చాడు, మంజు వారియర్ సహజ నటన ఈ చిత్రానికి ప్లస్ అవుతుంది. విజయ్,మంజు వారియర్ మధ్య ఎమోషన్స్ సీన్స్ అద్భుతంగా ఉంటాయి. ఆ సన్నివేశాలు అందర్ని కంటతడిపెట్టిస్తాయి. **మీరు ఈ చిత్రాన్ని తీసుకోవడానికి మహారాజా చిత్రం సాధించిన విజయం కూడా కారణం అనుకోవచ్చా?** మహారాజా చిత్రం విజయం సాధించడం కూడా ఒక కారణం. ఈ కథాంశం కూడా నాకు నచ్చడంతో ఈ సినిమా తీసుకున్నాను.సీక్వెల్స్‌కు హిట్స్ అవుతున్నాయి ఆ సెంటిమెంట్ కూడా ఉంది. ఆ కోవలోనే ఈ చిత్రం కూడా విజయం సాధిస్తుంది.

# జనవరి 1న 'క్రావెన్: ది హంటర్'

మైండ్ బ్లోయింగ్ యాక్షన్ డ్రామా, క్రావెన్: ది హంటర్ ఇంకో రెండు వారాల్లో థియేటర్లలో విడుదల కానుంది. సోనీ సంస్థ నుంచి రానున్న సూపర్ హీరో సినిమాల్లో ఇది కూడా ఒకటి. ఈ సినిమాకి ఆర్ రేటింగ్ వచ్చిన నేపథ్యంలో డైరెక్టర్ చందూర్ మీడియాతో మాట్లాడారు. ఈ చిత్రానికి ఆర్ రేటింగ్ రావడం ఒక వరంగా భావిస్తున్నాను. దీని ద్వారా కథకి నేను న్యాయం చేయగలను అని అనిపిస్తుంది. క్రావెన్ కథని అత్యద్భుతంగా చెప్పడం అవసరం. అందుకే ఈ సినిమాకి ఆర్



రేటింగ్ రావడం శుభ పరిణామం అని నేను భావిస్తున్నాను. అని అన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, కోపం, ఆవేశంతో సెర్గీ ఇద్దరు పిల్లలని టీనేజ్‌లో చంపేస్తాడు. ఆ తర్వాత అతను ఈజీగా ఎస్కెప్ అయ్యే అవకాశం ఉన్నప్పటికీ అతనలా చేయకుండా ఉన్నాడు. అందుకు కూడా ఒక జస్టిఫికేషన్ ఉంది: చనిపోయిన ఇద్దరూ చెడ్డ వ్యక్తులు అని అతను భావించడంతో, ఆపుకోలేనటువంటి కోపావేశంతో అతను ఈ భూమి మీద నుంచి ఇద్దరిని చంపేశా అని భావించాడు. ఆ కోపమే ఈ కథకి ఆయువుపట్టు అని చెప్పారు. క్రావెన్: ది హంటర్ సినిమా ఆద్యంత యాక్షన్ ఎలిమెంట్స్‌తో అలరిస్తుంది. మార్వెల్‌కి సంబందించిన ఒక ఐకానిక్ విలన్ కథని మనం ఇందులో చూడొచ్చు. ఆరాన్ టేలర్‌జాన్సన్, అతని గ్యాంగ్స్టర్ తండ్రి నీజ్కౌతో ఉండే పగ, ప్రతీకారం ఈ సినిమాలో చూడొచ్చు. చాందర్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అరియానా డీ బోస్, ఫ్రెడ్ హెచ్చింగర్, అలెసాంద్రో నీవోలా, క్రిస్టోఫర్ అబ్బాట్ మరియు రస్సెల్ క్రౌ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా జనవరి 1 న ఇంగ్లీష్, హిందీ,తమిళ్, తెలుగు భాషల్లో విడుదల కానుంది.


శ్రీలీల నయా లుక్

# 'కెసిఆర్' సక్సెస్ మీట్

రాకింగ్ రాకేష్ కథానాయకుడిగా నటించిన ఎమోషనల్ బ్లాక్ బస్టర్ కేశవ చంద్ర రమావత్ (కెసిఆర్). గ్రీన్ ట్రీ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రానికి గరుడవేగ అంజి దర్శకత్వం వహించారు. రాకింగ్ రాకేష్ స్వయంగా నిర్మించారు. అన్నన్య కృష్ణన్ కథా నాయికగా నటించింది. నవంబర్ 22న విడుదలైన ఈ చిత్రం అందరినీ ఆకట్టుకొని ఘన విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. సక్సెస్ మీట్‌లో హీరో రాకింగ్ రాకేష్ మాట్లాడుతూ, ఈ సినిమా ఆలోచనని ఓ మిత్రుడికి చెప్పినప్పుడు తను ఇచ్చిన సమాధానం, నాకు ఎదురైన బాధ, అవమానం నన్ను ఈ సినిమాని ఎట్టి పరిస్థితుల్లోనైనా చేయాలనే



కసి రేకెత్తించింది. ఒక కసితో ఈ సినిమా చేశాను. ఈ సినిమా చేయడానికి కారణం రాఘవన్న పుష్ప వదిన వాళ్ళు లేకపోతే ఈ సినిమా లేదు. వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా భార్య సుజాత కారణంగానే నేను ఈరోజు ఈ వేదికపై ఉన్నాను. నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది. ఈ సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. చరణ్ చాలా మంచి మ్యూజిక్ ఇచ్చారు. డైరెక్టర్ అంజి అన్న నన్ను తలెత్తుకునేలా చేసే సినిమా తీశారు. ఈ నెలలోనే మరో సినిమాని ప్రకటించబోతున్నాను. ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ రుణపడి ఉంటాను. ఈ సినిమాతో రెండేళ్ల పాటు జర్నీ చేశాను. ఈ సినిమా ఆహాలో ప్రసారమవుతుంది. అక్కడినుంచి మరింత అద్భుతంగా ఈ సినిమా జర్నీ కొనసాగుతుంది. ఈ సినిమాకి ఖచ్చితంగా అవార్డ్స్ వస్తాయి. గొప్ప పండగ చేసుకుంటాం. ఈ సినిమాకి పార్ట్ 2 కూడా ఉంటుంది. ఇదే టీం మరో మంచి సినిమాతో మీ ముందుకు వస్తాం. మీ అందరి ఆశీర్వాదంతో డెఫినెట్‌గా మరో హిట్ కొడతాం. థాంక్యూ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్ మాట్లాడుతూ, ఫాన్స్ విజువల్స్ వేస్తూ థియేటర్లో పేపర్లు ఎగరేసే మాస్ సినిమా చేయాలనే కోరిక నాకు ఉండేది. ఈ సినిమాతో ఆ కోరిక తీరింది. సంధ్యా థియేటర్లో ఈ సినిమా చూసినప్పుడు ఫ్యాన్స్ రెస్పాన్స్ మర్చిపోలేను. ఇలాంటి మంచి సినిమాని నాకు ఇచ్చిన రాకేష్‌కి థాంక్యూ సో మచ్. కెసిఆర్ పేరు రాగానే రాకేష్ చేసిన పర్ఫార్మెన్స్‌కి థియేటర్స్‌లో విజిల్స్ పడ్డాయి. ఈ సినిమాకి నేనే మ్యూజిక్ చేయాలని రాకేష్ మా స్టూడియో కి వచ్చినప్పుడు నాకు చాలా ఆనందంగా అనిపించింది. ఆ రోజు నుంచి ఇది నా సినిమాగా పని చేశాను. రాకేష్ నాకు మా తమ్ముడు రూపంలో కనిపించాడు. నా తమ్ముడు సినిమాకి పనిచేస్తే ఎలా చేస్తానో ఈ సినిమాకి ఎలా చేశాను. ఈ సినిమా నాకు ఊహించిన దానికంటే ఎక్కువ పేరు తీసుకొచ్చింది. రాకేశ్ నా జర్నీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాని హిట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్ గరుడవేగ అంజి మాట్లాడుతూ, ఈ సిని మాని ఘన విజయం చేసిన ఆడియన్స్ అందరికీ పేరుపేరునా ధన్య వాదాలు. చాలా హార్డ్‌వర్క్ చేసి ఈ సినిమా చేశాను. ఈ సినిమాని రిలీజ్ చేసిన దీపా ఆర్ట్స్ శ్రీనివాస్ గౌడ్‌కి ధన్యవాదాలు. ఆయన లేకపోతే ఈ సినిమా రిలీజ్‌అయ్యేది కాదు. రాకేష్ నిర్మాతగా యాక్టర్‌గా ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు. ఇలాంటి చిన్న సినిమా మూడు వారాలు ఆడి నాలుగు వారంలో కడుగు పెట్టడమంటే మామూలు విషయం కాదు. ఆహా లాంటి సంస్థ సినిమా నచ్చి తీసుకోవడం చాలా అభి నందనీయం. అందరికీ ధన్యవాదాలు. చరణ్ అర్జున్ ఈ సినిమాకి మెయిన్ పిల్లర్. ఆయన మ్యూజిక్ లేకపోతే సినిమా ఈ రేంజ్‌కి వచ్చేది కాదు. మధు చాలా అద్భుతంగా ఎడిట్ చేశాడు. ఈ సినిమాల నటించే పెర్ఫాం చేశారు. నా ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు. ఆహా అక్విజిషన్స్ హెడ్ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ, రాకింగ్ రాకేష్ కామెడీ షోస్ లో చిన్న పిల్లల్ని తీసుకుని సరదాగా నవ్విస్తారని అనుకున్నాను కానీ ఈ సినిమా చూసిన తర్వాత పెద్దవాళ్లని కూడా ఏడిపిస్తారని తెలుసుకున్నాను. 35, మసూద, ప్రేమలి ఈ సినిమాలకి ఎంత మంచి పేరు వచ్చిందో ఈ సినిమాతో ఆహాకి అంత మంచి పేరు వస్తుంది. ఈ సినిమాలో పార్ట్ అవడం చాలా ఆనందంగా ఉంది. ప్రేక్షకులు కూడా అంత గొప్పగా ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

# ఆడియన్స్ థ్రిల్ అయ్యే 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్'

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. అనన్య నాగళ్ల, సీయా గౌతమ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని లాస్యారెడ్డి సమర్పణలో శ్రీ గణపతి సినిమాస్ బ్యానర్‌పై వెన్నపూస రమణారెడ్డి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సాంగ్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. క, పొలిమేర 2, కమిటీ కుర్రోళ్ల చిత్రాలతో విజయాలు అందుకున్న వంశీ నందిపాటి ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ రైటర్ మోహన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ ఎలా స్టార్ట్ అయ్యింది? వెన్నెల కిషోర్‌ని టైటిల్ రోల్‌కి తీసుకోవడానికి కారణం?** ఇది ఏడుగురికి సంబధించిన కథ. వెన్నెల కిషోర్ గారిది డిటెక్టివ్ రోల్. రైల్‌కి ఇంజన్ లాంటి క్యారెక్టర్. మిగతా బోగీలు కూడా ముఖ్యమే. ప్రతి పాత్ర కథలో చాలా కీలకంగా వుంటుంది. ఇందులో డిటెక్టివ్ రోల్ కొంచెం హ్యూమర్‌తో వుంటుంది. ఆ పాత్రకు వెన్నెల కిషోర్ గారు పర్ఫెక్ట్‌గా ఫిట్ అయ్యారు. ఆయన ఉత్తరాంధ్ర యాసని ఒక ఛాలెంజ్ తీసుకొని కష్టపడి నేర్చుకొని సినిమా చేశారు. సినిమాలో శ్రీకాకుళం యాస పట్ల చాలా కేర్ తీసుకున్నాం. **శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్‌ని తీసుకోవడానికి కారణం?** ఇది 1991లో జరిగే కథ. టీజర్‌లో చెప్పినట్లు రాజీవ్ గాంధీ వైజాగ్ పర్యటన ముగించుకొని అదే రోజు శ్రీపెరంబుదూర్ వెళ్లి అక్కడ చనిపోయారు. ఒక పెద్ద ఇన్సిడెంట్ జరిగినప్పుడు చిన్నసంఘటనలని ఎవరూ పట్టించుకోరు. అదే రోజు ఇంకొన్ని సంఘటనలు జరిగాయి. వీటి మధ్య వున్న సంబంధం ఏమిటనేది షెర్లాక్ హోమ్స్ అనే ఫిక్షనల్ క్యారెక్టర్‌తో చాలా ఇంట్రస్టింగ్ స్క్రీన్‌ప్లేతో చేయడం జరిగింది. ఈకథని ఎవరూ ప్రెడిక్ట్ చేయలేరు. చాలా సస్పెన్స్, థ్రిల్ వుంటుంది.

**చంటబ్బాయ్ తాలూక అని ట్యాగ్ పెటడానికి కారణం?** తెలుగులో డిటెక్టివ్ సినిమా అనగానే చిరంజీవి గారి చంటబ్బాయ్ గుర్తుకు వస్తుంది. షెర్లాక్ హోమ్స్ అనేది హాలీవుడ్ ఫిక్షనల్ క్యారెక్టర్. అది కొందరికి పరిచయం లేకపోవచ్చు. అందుకే అందరికీ కనెక్ట్ అయ్యేవిధంగా వంశీ నందిపాటి సూచన మేరకు ఆ ట్యాగ్‌ని పెట్టడం జరిగింది. అందులోనూ తాలూకా అనేది ఇప్పుడు ట్రెండింగ్.

**శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?** ఈ సినిమాలో డిటెక్టివ్‌కి అమ్మనాన్నలలే సహాయకులిగా వుంటారు. అమ్మ పేరు షర్మిల, నాన్న పేరు లోకనాథ్, తన పేరు ఓంప్రకాష్. ఈ మూడు పేర్లలో ఫస్ట్ లెటర్ సౌండింగ్ తో షెర్లాక్ హోమ్స్ అనిపెట్టడం జరిగింది.


డైరెక్టర్ రైటర్ మోహన్

**రైటర్ మోహన్ పేరు ఎలా వచ్చింది?** నా కెరీర్ ఇవివి దగ్గర మొదలైయింది. తర్వాత పోసాని దగ్గర చేశాను. తర్వాత రాజశేఖర్ సినిమాలకి చేశాను. ఆయనే రైటర్ మోహన్ అనే పేరు వేశారు.

## బ్యూటీ బీట్‌రూట్!



రక్తం వృద్ధి చెందాలంటే బీట్‌రూట్ తినండి.. ఇది పాత ముచ్చట. చర్మం మిలమిలా మెరవాలంటే బీట్‌రూట్ రాయండి.. ఇది కొత్త ముచ్చట. అవును, బీట్‌రూట్‌కు చర్మ సౌందర్య సాధనలోనూ మంచి స్థానం ఉంది. ఇందులోని బీటా లిన్, విటమిన్‌సిలు చర్మాన్ని యవ్వ నంగా ఉంచేందుకు సాయపడతాయి. బీట్‌రూట్‌లోని ఇతర పోషకాలు పిగ్మెంటే షన్‌ను, మచ్చలను తొలగించి తేమను నిలిపి ఉంచేందుకు తోడ్పడతాయి. అందుకే దీంతో ఫేస్‌మాస్క్‌లు వేసుకోవడం చలికాలంలో ఎంతో మేలు చేస్తుంది. బీట్‌రూట్ రసంలో కొంచెం వేపపొడి, రోజ్‌వాటర్, బేకింగ్ సోడాలు కలిపి మిశ్రమంగా చేసి ముఖానికి రాసి ఆరిన తర్వాత కడిగేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది. ముల్తానీ మట్టి, రోజ్‌వాటర్‌లను బీట్‌రూట్ పేస్ట్‌కు జోడించి మెడ, ముఖం మీద అప్లై చేయాలి. పావుగంట తర్వాత గోరు వెచ్చటి నీటితో కడిగేస్తే జిడ్డు చర్మం నుంచి ఉపశమనం పొందొచ్చు. చందనం పొడిని, మెత్తగా రుబ్బిన బీట్‌రూట్ ముద్దతో కలిపి ముఖానికి మందమైన మాస్క్‌లా వేసి, కాస్త ఆరిన తర్వాత కడిగేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే మెరిసే చర్మం సొంతమవుతుంది.

# గ్రామీణ బాలికల సదుపాయాల కోసం..

**గ్రామీణ ప్రాంతాల ఆంగ్లాలు దాటి ఆడపిల్లలు బడికెళ్లడమే గగనమనుకుంటే.. నెలసరి వాళ్లను చదువుకు పూర్తిగా దూరమయ్యేలా చేస్తుంది. ఈ పాఠశాలల్లో పారిశుద్ధ్య సౌకర్యాల కొరత కారణమైతే.. నెలసరిపై అవగాహన లేకపోవడం మరో కారణం. తన స్వీయానుభవంతో ఈ విషయాలు తెలుసుకుంది ప్రీతి శర్మ.** బాలికల్లో పీరియడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించి వారు నిరాటంకంగా చదువు కొనసాగిస్తున్నారు. ఈ విధంగానే ఓ స్వచ్ఛంద సంస్థను నెలకొల్పిన ఆమె.. ఈ వేదికగా పలు కార్యక్రమాలను చేపడు తోంది. ఇందులో ఒక్కటైన 'ప్రాజెక్ట్ కిశోరి' ద్వారా ప్రస్తుతం రాజస్థాన్ వ్యాప్తంగా ఉన్న స్కూళ్లలో బాలికల నెలసరి సమస్యలు తీర్చుతున్న ప్రీతి స్ఫూర్తి గాథ ఇది!



**ఆ సదుపాయాల్లేక..!** ఉత్తరప్రదేశ్లోని గోకుల్ అనే చిన్న నగరంలో 1990లో పుట్టి పెరిగింది ప్రీతి. ఆ సమయంలో సమాజంలో నెలసరిపై అపోహలు, మూఢనమ్మకాలు ఎక్కువగా ఉండేవి. తాను వెళ్లే స్కూల్లోనూ వాష్రూమ్స్ సదుపాయాల్లేకపోవడం, నీటి కొరత అధికంగా ఉండడంతో... నెలసరి సమయంలో తన తోటి విద్యార్థినులు స్కూల్ మానేయడం గమనించింది ప్రీతి. నేను స్కూల్లో చేరినప్పుడే అబ్బాయిలతో పోల్చితే అమ్మాయిల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. అలాంటిది రజస్వల అయ్యాక బాలికల సంఖ్య మరింత తగ్గింది. స్కూల్లో కనీస పారిశుద్ధ్య సదుపాయాల్లేక, నెలసరిని ఓ సమస్యగా భావించి చాలామంది అమ్మా యిలు స్కూల్ మానేసేవారు. ఇదంతా చూసీ చూడనట్లుగా వదిలేయాల నిపించ లేదు. ఈ పరిస్థితుల్లో ఎలాగైనా మార్పు తీసుకురావాలను'కున్నా. అయితే అప్పటికీ ఇప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్ సదుపాయాలు మెరుగు పడినా.. నెలసరి సమయంలో బాలికలు సౌకర్యంగా ఉండేలా, తమ సమస్యల గురించి బహిరంగంగా




మాట్లాడేలా చాలా స్కూళ్లలో వాళ్లకు అనువైన వాతావరణం లేదనే చెప్పాలి. ఈ సౌకర్యాలు కల్పించా లన్న ముఖ్యోద్దేశంతోనే 2018లో ప్రజ్ఞా ఫౌండేషన్‌ఖి పేరుతో ఓ స్వచ్ఛంద సంస్థను స్థాపించా.. అంటోంది. ప్రీతి.

**.. కిట్లో ఏమున్నాయంటే?** బీఈడీ పూర్తయ్యాక ఎంఏ ఇంగ్లిష్ చదివిన ప్రీతి.. పెళ్లయ్యాక రాజస్థాన్లోని జైపూర్లో స్థిరపడింది. తొలుత ఇంటి బాధ్యతలపైనే ఎక్కువ దృష్టి సారించిన ఆమె.. తన పిల్లలు కాస్త పెద్దవాళ్లయ్యాక ఎన్జీవో ప్రారంభించి.. సమాజ సేవపై దృష్టి పెట్టింది. నెలసరి ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం ప్రతి ఒక్కరి హక్కు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద బాలికలు, మహిళలకు అడ్డుపడుతోన్న మూసధోరణులు, అపోహలు బద్దలుకొట్టడమే మా ఎన్జీవో లక్ష్యం! దీన్ని చేరుకోవడానికే 2019లో 'ప్రాజెక్ట్ కిశోరి' పేరుతో ఓ ప్రత్యేక కార్యక్రమానికి తెరతీశాం ఈ వేదికగా ఇక్కడి పాఠశాలల్లో చదివే బాలికలు, అమ్మాయిలకు ఓవైపు నెలసరిపై అవగాహన కల్పిస్తూనే.. మరోవైపు మెన్స్ట్రువల్ హైజీన్ కిటిని అందిస్తున్నాం. ఇందులో భాగంగా శ్యానిటరీ న్యాప్కిన్లు, ప్యాంటీస్, వాడిన ప్యాడ్లను నిర్వీర్యం చేసేందుకు డిస్పోజల్ పేపర్ బ్యాగ్స్, యాంటీ సెప్టిక్ ద్రావణాలు, చేతులు శుభ్రం చేసుకునేందుకు పేపర్ సోప్స్, వంటివెన్నో ఈ కిట్ ఉన్నాయి. అంతేకాదు. జైపూర్తో పాటు జైపూర్ చుట్టుపక్కల ఉన్న పాఠశాలల్లో 'కిశోరి క్లబ్స్' ఏర్పాటుచేసి, అందులో చదివే బాలికలు తమ నెలసరి అనుభవాలు, సమస్యల్ని నిర్మొహమాటంగా బయట పెట్టేలా ప్రోత్సహిస్తున్నాం. దీనివల్ల మరింత మంది అమ్మాయిలు స్ఫూర్తి పొందుతున్నారు.. అంటోన్న ప్రీతి ఇప్పటివరకు సుమారు వంద పాఠశాలలకు తన ఎన్జీవో సేవల్ని విస్తరించింది. తద్వారా దాదాపు 20 వేల మంది బాలికల్లో నెలసరి ఆరోగ్యం పరిశుభ్రత తదితర అంశాల్లో అవగాహన కల్పించింది. అలాగే స్థానిక మహిళల్లో నెలసరిపై అవగాహన పెంచడానికి తనవలంటీర్ల బృందంతో కలిసి పలు ప్రత్యేక కార్యక్రమాలూ నిర్వహిస్తోందామె.

## తిరుప్పావై

## 4వ పాశురము



ఆళి మళైక్కణ్ణా ! ఒన్లు నీ
కైకరవేల్,
ఆళియుళ్ పుక్కుముకన్దు
కొడార్తేఱి,
ఊళిముతల్వన్ ఉరువమ్బోల్
మెయ్కఱుత్తు
పాళియన్దోలుడై ప్పఱ్పనాపన్
కైయిల్
ఆళాపోల్ మిన్ని వలమ్బురిపోల్
నిన్ఱతిర్న్దు
తాళాదే శార్ఙముదైత్త శరమళై పోల్
వాళవులకినిల్ పెయ్ డాయ్
నాంగళుమ్
మార్గళి నీరాడ మకిళ్ న్దేలో
రెమ్బావాయ్

వరుణదేవుడు గంభీరస్వభావము కలవాడు. సముద్రములోని నీటిని పీల్చుతాడు. ఆకాశమును అధిరోహి స్తాడు. నీలిమేఘశ్యాముడు సర్వవ్యాపి, విశాలమైన సుందర భుజములు గలవాడు. పద్మనాభుడు. అతని చేతిలోని చక్రమువలె ప్రకాశించునట్లుగా మెరియాలి. పాంచజన్యము చేయు శబ్దములా ఉరుమాలి. దక్షి ణబాహువునగల సుదర్శన చక్రమువలె మెరయాలి. శార్ఙ్గమునుండి వెలువడు బాణ ములవలె ఆలస్యముకాకుండ వర్షించాలి. లోకములు సుఖించాలి. సంతోషంగా ఆ వర్షములో మార్గశిరస్నానముచేద్దాం అనుచు గోపికలను రండి అంటు కోరుతున్నది.

ఫలం: 'సత్సంగం లభిస్తుంది'

# చెవులకింపుగా ఆభరణాలు..


## ఫ్యాషన్ ఫ్యాషన్







ముఖాన్ని ఎంత అందంగా తీర్చిదిద్దినా... చెవులకు ఆభరణాలు పెట్టాలంటే నిండుదనం రాదు. అలాగని ఏదో కనీకనిపించనట్లు పెట్టుకునే రోజులూ కవివి. నిన్నటిదాకా భారీ పనితనంతో చేసిన రకాలను ఇష్టపడింది యువత. నేడు అభిరుచి మారిందని పొడవుగా "పాపులర్ అయిన షోల్డర్ డస్టర్ రకాలకు కాస్త భారతీయ శైలిని మెరుగుపరిచారు. వైద్యులు. సందర్భం ఏదైనా సరే... అన్ని రకాల దుస్తుల మీదుగా నప్పి మురిపిస్తోంది. కాదు... సాధారణ యువతనూ ఫిదా చేస్తున్నారు. వాటినోసారి మీరూ చూడండి. చూపు తిప్పుకోలేరు.









# బ్రెడ్ స్నాక్స్

**కావలసిన పదార్థాలు:** బ్రెడ్ స్లైసెస్: ఆరు, శనగపిండి: ఒక కప్పు, పచ్చిమిర్చి: ఆరు, జీలకర్ర: ఒక టీస్పూన్, కారం: ఒక టీస్పూన్, అల్లంవెల్లుల్లి పేస్ట్: అర టీస్పూన్, పసుపు, చాట్ మసాలా, గరం మసాలా: పావు టీస్పూన్ చొప్పున, కొత్తిమీర, పుదీనా తరుగు: పావు కప్పు చొప్పున, వంటసోడా: చిటికెడు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.




**తయారీ విధానం:** మిక్సీ జార్‌లో పుదీనా, కొత్తిమీర, పచ్చిమిర్చి, జీలకర్ర, ఉప్పు వేసి కొద్దిగా నీళ్లపోసి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఒక గిన్నెలో శనగపిండి, కారం, అల్లం వెల్లుల్లి పేస్ట్, పసుపు, చాట్ మసాలా, గరం మసాలా, ఉప్పు, వంటసోడా వేసి.. కొద్దిగా నీళ్లపోసి బజ్జీల పిండిలా జారుగా కలపాలి. బ్రెడ్ ముక్కలపై పుదీనా మిశ్రమం రాసి ఒకదానిపై ఒకటి పెట్టి అంచులు కట్ చేసి.. మూలగా రెండు ముక్కలు చేసి పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించ డానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక బ్రెడ్ ముక్క లను శనగపిండిలో ముంచి విడివిడిగా వేయిస్తే వేడివేడి బ్రెడ్ పకోడీ సిద్ధం.

## చెలి చిట్కా

- అరటి పండును మెత్తగాచేసి కాలిన ప్రాంతములో లేదా గాయమైన ప్రాంత ములో అద్దుటవలన బాధ త్వరగా తగ్గుతుంది.
- ఉదయాన్నే అరటి పండు తినుటవలన సుఖవిరోచనం అవుతుంది.

# రంగవల్లి



17 చుక్కలు
1 వరకు
సరి చుక్కలు



**ఎం.ధనలక్ష్మి**
కెహెచ్‌బి కాలని, నెల్లూరు.

## ముగ్గులకు ఆహ్వానం



**మా చిరునామా**
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్, డిబిఆర్ మిల్స్
పక్కన, హైదరాబాద్-80.
e mail: cheli@vaartha.com

## ముఖం ఎలా కడగాలంటే!



అందంగా కనిపించాలంటే... చర్మ సంరక్షణ విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా ముఖం శుభ్రపరచుకునే విషయంలో మనం తెలియకుండా చేస్తే కొన్ని పొరబాట్లు చిక్కుల్ని తెచ్చిపెడతాయి. అవేంటో చూద్దాం.

- మేకప్ తొలగించడానికి చాలా వరకు క్లెన్సర్ని వాడుతుంటాం. కానీ దానితో వాటర్‌ప్రూఫ్ మేకప్ సులభంగా వదలదు. దాని తాలూకు అవశేషాలు చర్మంపై పేరుకునే ఉంటాయి. అందుకే క్లెన్సర్తో శుభ్రం చేయడానికంటే ముందు నూనె ఆధారిత మేకప్ రిమూవర్లను వాడాలి. మేకప్ రిమూవింగ్ వైపు వాడితే మాత్రం ఆ తర్వాత చల్లటి నీళ్లతో ముఖం తప్పనిసరిగా కడగాలి.
- ఫేస్‌వాష్ వాడితే ఇబ్బంది లేదు కానీ సబ్బుల్ని నేరుగా ముఖం మీద రుద్దకూడదు. ముందు చేతులపై రుద్ది ఆ నురుగునే ముఖానికి రాయాలి. అది కూడా సున్నితంగా మర్దన చేస్తూ రాయాలి.
- జుట్టుకే, మిగిలిన శరీరానికి ఒకే తువ్వాలు ఎట్టిపరిస్థితుల్లో వాడకూడదు. దానివల్ల తలలో ఉండే జిడ్డూ, చుండ్రు లాంటివి మిగిలిన భాగాలకి అతుక్కుంటాయి. దానివల్ల ముఖంపై మొటిమలు వచ్చే అవకాశం కూడా ఎక్కువే
- కొంతమంది చర్మం ఆరోగ్యంగా ఉండాలనీ మృతకణాలు తొలగించేందుకు రోజూ స్క్రాబ్బ వాడుతుంటారు. దీనివల్ల మంచి జరగకపోగా చర్మంపై దద్దుర్లు రావొచ్చు. చర్మం గరుకుగా మారొచ్చు. అందుకే, వారానికి ఒకట్రెండుసార్ల కన్నా ఎక్కువ స్క్రాబింగ్ చేయాల్సిన అవసరం లేదు.
- పేషియల్ చేయించుకున్నా, దుకాణాల్లో దొరికే పిల్అప్ మాస్కులు వాడినా... ఆ తరువాత ఆరు గంటల వరకు సబ్బుతో ముఖం శుభ్రపరచుకోకూడదు. అయితే మాస్క్ వేసుకునే ముందు ముఖం కడుక్కోవడం మాత్రం తప్పనిసరి. అంతేకాదు, ఫేస్ వాష్ చేసిన ప్రతిసారీ సబ్బుని వాడాల్సిన అవసరం లేదు. చల్లటి నీళ్లతో కడిగితే చాలు.

# ఒత్తిడి వల్లే పీడ కలలు

## వ్యథ



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**



**ప్రశ్న:** నా వయస్సు 24 ఏళ్ళు. బి.టెక్. చదివి ఓ బహుళ జాతీయ కంపెనీలో ఉన్నత స్థాయి ఉద్యోగం చేస్తున్నాను. రెండు లక్షలపైగా జీతం వస్తోంది. మా తల్లిదండ్రులు పెళ్ళి చేసుకోమని ఒత్తిడి చేస్తున్నారు. మా బంధువుల అబ్బాయి ఒకరు నన్ను పెళ్లి చేసుకోవడానికి ఆసక్తి చూపుతు న్నాడు. అతను ఎం.టెక్ చదివి ఓ పెద్ద సంస్థలో మేనేజర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆయనకు రెండు లక్షల వరకు జీతం వస్తోంది. అయితే నాకు ఇప్పుడే పెళ్ళి చేసుకోవాలని లేదు. కెరీర్‌కు ప్రాధాన్యత ఇచ్చి, మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను. అయితే మా తల్లిదండ్రులు పెళ్లికి ఒత్తిడి చేస్తున్నారు. వారిని ఒప్పించడానికి నేను చాలా ఇబ్బంది పడుతున్నాను. మూడు నెలల నుంచి ఈ తతంగం జరుగుతోంది. దీనివల్ల నాలో తెలియని భయం, ఆందోళన కలుగుతోంది. అప్పుడప్పుడు గుండె వేగంగా కొట్టుకుంటోంది. రాత్రుల్లో పీడకలలు వస్తున్నాయి. ఒక రోజు పగబట్టిన పాము నన్ను వెంటాడినట్టు కనిపించింది. మరొకరోజు పాము నా కాళ్ళకు చుట్టుకున్నట్టు కనిపించింది. ఒక రోజు నేను, మా అమ్మ నాన్న తిరుమలకు వెళుతూ కారుతో సహా లోయంలో పడి పోయినట్టు కలవచ్చింది. ఇలా ఒక్కోరోజు ఒక్కో కల నన్ను బాదిస్తోంది. కల వచ్చిన వెంటనే నాలో భయం, ఆందోళన మొదలైన నిద్ర మేల్కొంటున్నాను. తరువాత అర్థగంట, ఒక్కోసారి గంటకు పనిపట్ల ఏకాగ్రత దెబ్బతింటోంది. పనిలో సామర్థ్యం క్షీణిస్తోంది. ఈ విషయం మా అమ్మకు చెపితే ఆమె మరింత ఆందోళన చెంది మంత్రాలు వేయించారు. తొమ్మిది రోజులు నాగుపాము పుట్టకు ప్రదక్షిణ చేసి పూజలు చేయించారు. అయినా నా సమస్య తగ్గడం లేదు. నా స్నేహితురాలు ఒకామెకు చెపితే మానసిక నిపుడిని కలిసి కౌన్సెలింగ్ చేసుకోమని సలహా ఇచ్చింది. ఈ దశలో నాకు తగిన సలహాలు ఇవ్వండి .

**- ఒక సోదరి బెంగళూరు.**

**జవాబు :** అమ్మా మీ అన్ని సమస్యలకు మానసిక ఒత్తిడే కారణం. సహజంగా సంక్షిష్ట, అపరిస్కృత సమస్యలు భయం, ఆందోళన, ఒత్తిడిని కలిగిస్తాయి. దీర్ఘకాలం ఇలాగే కొనసాగితే డిప్రెషన్‌కు గురయ్యే అవకాశం ఉంటుంది. రాత్రుల్లో మీకు వచ్చే పేడకలలకు కూడ భయం, ఆందోళన, ఒత్తిడి ప్రధాన కారణం. సాధారణంగా కలలు మన మనసుకు, ఆలోచనలకు అద్దం పడుతాయి. మానసిక సంఘర్షణలు, ప్రతికూల భావాల, తీవ్రమైన నష్టాలు, కష్టాలు ఎదురైనపుడు పీడకలలు వెంటాడుతుంటాయి. ప్రతి వ్యక్తికి కలలు వస్తుంటాయి. అందులో అధిక శాతం గుర్తుండవు. కలత నిద్రలో వచ్చే కలలు కొన్ని గుర్తుంటాయి. భయం కలిగించే పీడకలలు సహజంగా అందరికీ గుర్తుంటాయి. ఎందుకంటే వాటిని పదే పదే తలుచుకుంటాము కాబట్టి. ఈ సమస్యల నుంచి బయట పడాలంటే ముందు మీ పెళ్లి విషయంలో ఒక నిర్ణయం తీసుకోండి. కెరీర్ పేరుతో పెళ్లిని వాయిదా వేయడం అంత మంచిది కాదు. ఏ వయసులో ముచ్చట ఆ వయసులో తీరాలంటారు. అయితే మీకు నచ్చిన వ్యక్తినే పెళ్లి చేసుకోండి. ఒక వేళ వాయిదా వేయాలి అనిపిస్తే మీ తల్లిదండ్రులకు వివరించి ఒప్పించండి. సమస్యకు పరిష్కారం దొరికితే ఒత్తిడి తక్కిపోతుంది. అలాగే సాయం త్రం వాకింగ్ లాంటిది చేయండి లేదా వ్యాయామాలు చేసిన పరవాలేదు ధ్యానం కూడా మంచి ఫలితాన్ని ఇస్తుంది. మనసును ప్రశాంతంగా ఉంచుకుంటే పీడకలలురావు. అవసరం అనిపిస్తే సైకాలజిస్టును కలవండి.

# సాయి-శ్రామికుడు

ఆధ్యాత్మికం

మే ఒకటి శ్రామిక దినంగా పరిగణిస్తారు ప్రజలు. సాయిబాబా అందరి అంత రాత్మ అయినా భౌతికంగా శ్రామికునిగానే కనిపించాడు. అదీబాలకార్మికునిగానే. ఒకసారి ఒక నా చిన్న తనంలో కడుము చుట్టూ రుమాలు చుట్టుకుని నబతకటానికి ఏదైనా వృత్తి చేయాలని బయలు దేరాను. నడుస్తూ, నడుసూనబీడ్‌గాం అనే ఊరు చేరుకుని విశ్రమించాడు. మా ఫకీరు వింత సంకల్పాన్ని చూచి నాకు ఆనందం కలిగింది. నాకు అక్కడ జరీ పని దొరికింది. విశ్రాంతి లేకుండా నేను బాగా కష్టపడ్డాను. నా శ్రమ ఫలించింది అంటారు సాయి. ఎవరైనా శ్రమించ వలసినదే. ఆ శ్రమలో మనసు పెడితే ఎంతో ప్రయోజనం కనిపిస్తుంది. సాయియే మరల అంటారు. నా కంటే ముందుగా ఉన్న వారు తెలివైన వారని పేరు పొందారు. నలుగురు బాలురు పని చేశారు. ఒకడు యాభై రూపాయల పని చేస్తే,




రెండవ వాడు వంద, మూడవ వాడు వందా యాభై. అతనిది అందరిది కలిపిన దానికంటే రెండింతులు. నా చాతుర్యాన్ని చూచి యజమాని చాలా ఆనందించాడు. అతనిపై ఎక్కువ ప్రేమతో మిగతా వారికంటే అధికంగా నన్ను అభిమానిం చాడు. నాకు దుస్తులు ఇచ్చాడు. తలకు పాగా, శరీరంపై కప్పుకొనుటకు శాలువ ఇచ్చాడు . ఏదో గానుగెద్దు లాగ శ్రమించటం కాదు. చాతుర్యంతో పని చేయాలని, అప్పుడేప్రతిభ బయట పడుతుందని సాయి సూచన. ఇదిబీడ్‌గాం గాథ. సాయిబాబా బంతి, జువ్వి మొదలైన మొక్కలను తెచ్చి బంజరు భూమిలోస్వహస్తాలతో నాటి, అక్కడొక ఉద్యాన వనాన్ని ఏర్పరచారు. సాయి తోట మాలియే. శ్రామికుడదే. ద్వారకామాయి వద్ద గోడను కట్టిన శ్రమజీవి. నగ్రామస్తులతో కలసి బావిని త్రవ్విన నక్రియా శీలుడు. నిచ్చెన తెచ్చిన వ్యక్తికి రెండు రూపాయల నిచ్చుటయే గాక, అతనికి సంతాన ప్రాప్తి కలిగించెను కష్టానికి మించిన ప్రతిఫలాన్ని ఇచ్చాడు సాయి. సాయి కూడా తన భక్తులకు శ్రమకు ఖరీదు కట్టకుండా ఉదారంగా ఇవ్వమని చెప్పాడు. శ్రమించుదుము గాక! శ్రమయేవ జయతే!!

**- యం.పి.సాయినాథ్**

# రష్మిక శుభారంభం

మహిళల టేబుల్ టెన్నిస్‌లో



ఢిల్లీ: అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) మహిళల డబ్ల్యూ-50 టోర్నమెంట్లో తెలంగాణ క్రీడాకారిణి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక శుభారంభం చేసింది. ముంబైలో జరిగిన సింగిల్స్ తొలి రౌండ్లో రష్మిక 6-4, 6-2తో థాయ్‌లాండ్‌కు చెందిన బుస్‌యావి థామ్ చూఐవాట్‌పై గెలుపొంది తద్వారా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. 83 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రష్మిక నాలుగు ఏస్‌లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో భారత్‌కు చెందిన రియా భాటియా 6-3, 6-4తో భారత్‌కే చెందిన తనీషా కశ్యప్పై, టాప్ సీడ్ అంకితా రైనా 1-6, 6-4, 6-4తో గ్రీస్‌కు చెందిన వాలెంటినిపై నెగ్గగా, భారత్‌కు చెందిన నిట్టూరి ఆకాంక్ష 6-7 (8/10), 4-6తో జపాన్‌కు చెందిన నహోసాటో చేతిలో ఓడిపోయింది. ఇక డబుల్స్ విభాగంలో తెలంగాణకే చెందిన సహజ యామలపల్లి క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. తొలి రౌండ్లో సహజ- జపాన్‌కు చెందిన హిరోకొ కువాటా ద్వయం 6-3, 4-6, 10-7తో సూపర్ టైబ్రేక్‌లో భారత్‌కు చెందిన వైష్ణవి-పూజా జంటపై గెలిచింది.

# జైపూర్ గెలుపు



## ప్రొ కబడ్డీలో.. బెంగళూరు ఓటమి

ఢిల్లీ: ప్రొ కబడ్డీ లీగ్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో మాజీ చాంపియన్ జైపూర్ పింక్ పాంథర్స్ 35-26 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్స్‌పై గెలుపొందింది. పింక్ పాంథర్స్ తరఫున స్టార్ రెయిడర్ అర్జున్ దేశ్వాల్ 17 పాయింట్లతో విజృంభించాడు. బెంగళూరు బుల్స్ స్టార్ రెయిడర్ ప్రదీప్ నర్వాల్ 5 పాయింట్లకే పరిమితమయ్యాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో పింక్ పాంథర్స్ 20 రెయిడ్ పాయింట్లు సాధించగా, బుల్స్ 12 రెయిడ్ పాయింట్లకే పరిమితమైంది. తాజా సీజన్లో 20 మ్యాచ్‌లు ఆడిన పింక్ పాంథర్స్ 11 విజయాలు, 7 పరాజయాలు, 2 టైలతో 64 పాయిం ట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో ఐదో స్థానానికి చేరింది. మరోవైపు 20 మ్యాచ్‌లు ఆడిన బుల్స్ 2 విజయాలు, 17 పరాజయాలు, ఒక టైతో పట్టిక అట్టడుగున కొనసాగుతోంది. మరోవైపు యూపీ యోధాస్ జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరువైంది. తాజా సీజన్లో ఇప్పటికే హరియాణా స్టీలర్స్, దబంగ్ ఢిల్లీ జట్లు ప్లే ఆఫ్స్‌కు చేరుకోగా, యూపీ యోధాస్ పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది. తాజాగా జరిగిన మ్యాచ్‌లో యూపీ యోధాస్ 31-24 పాయింట్ల తేడాతో హరియాణా స్టీలర్స్‌పై విజయం సాధించింది. యూపీ యోధాస్ తరఫున భవానీ రాజ్‌పుత్ 11 పాయింట్లు సాధించగా, స్టీలర్స్ తరఫున వినయ్, విశాల్ చెరో 6 పాయింట్లు సాధించారు. కాగా లీగ్‌లో ఇప్పటి వరకు 20 మ్యాచ్‌లు ఆడిన యోధాస్ 11 విజయాలు, 6 పరాజయాలు, 3 టైలతో 69 పాయింట్లు ఖాతాలో వేసుకొని ప్లే ఆఫ్స్‌కు అడుగు దూరంలో నిలిచింది. ఇప్పటికే బెర్త్ ఖరారు చేసుకున్న స్టీలర్స్ వరుసగా రెండో మ్యాచ్‌లో పరాజయం పాలైంది.

## మహిళల రెండో టి20లో..

# భారత్ ఘోర ఓటమి

### 9 వికెట్ల తేడాతో వెస్టిండీస్ విజయం

ఢిల్లీ: వెస్టిండీస్‌తో జరిగిన రెండో టీ20లో భారత్ ఘోర పరాజయాన్ని అందుకుంది. ఏకంగా తొమ్మిది వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ 11తో సమం అయింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని విండీస్ ఒక వికెట్ కోల్పోయి 15.4 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ హేలీ మాథ్యూస్ (47 బంతుల్లో 85 పరుగులు, 17 ఫోర్లు) సూపర్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టింది. మ్యాచ్‌ను ఏకపక్షం చేసేసింది. మరో క్వినా జోసెఫ్ (22 బంతుల్లో 38 పరుగులు, 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడు ప్రదర్శించింది. ఓపెనర్లు తొలి వికెట్‌కు 66 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. షెమైన్ (26 బంతుల్లో 29 పరుగులు, 4 ఫోర్లు)తో కలిసి హేలీ మాథ్యూస్ జట్టుకు భారీ విజయాన్ని అందించింది. సిరీస్‌లోని నిర్ణయాత్మక మూడో టీ20 జరగనుంది.

ఇక మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా, నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. స్మృతి మంధాన (41 బంతుల్లో 62 పరుగులు 9 ఫోర్లు, 1 సిక్స్) మరోసారి హాఫ్ సెంచరీతో మెరిసింది. చివర్లో రిచా ఘోష్ (17 బంతుల్లో 32 పరుగులు 6 ఫోర్లు) దూకుడు ప్రదర్శించింది. జెమీమా రోడ్రిగ్స్ (13), దీప్తి శర్మ (17) పరుగులు చేశారు. ఉమా ఛెత్రి (4), రాఘవి బిస్త్ (5), సజీవన్ సజన (2) సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. విండీస్ బౌలర్లలో అఫీ ఫ్లెచర్, హేలీ మాథ్యూస్, హెన్రీ, డియాండ్రా డాటిన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.



## ఐసిసి ర్యాంకులో

# బుమ్రా టాప్

### బ్యాటర్లలో నంబర్ వన్ జోరూట్



ఢిల్లీ: ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా ప్రకటించిన టెస్టు క్రికెట్ ర్యాంకుల్లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బూమ్రా టాప్ ర్యాంకర్‌గా కొనసాగుతున్నారు. టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో బూమ్రా అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నారు. ప్రస్తుతం బుమ్రా 890 పాయింట్లతో ప్రథమ స్థానంలో ఉండగా..దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడ 856 పాయింట్లతో ద్వితీయ స్థానంలో ఉన్నాడు. తాజాగా అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికిన రవిచంద్రన్ అశ్విన్ 797 పాయింట్లుతో ఐదో స్థానంలో ఉన్నాడు. ఆసీస్ తో అడిలైడ్ టెస్టులో మాత్రమే అతడు ఆడాడు. వీరిద్దరు కాకుండా రవీంద్ర జడేజా 786 పాయింట్లతో భారత్ తరపున టాప్ 10లో ఉన్నారు. ఇక ఐసీసీ టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్ లో జో రూట్ మళ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. న్యూజిలాండ్ తో మూడో టెస్టులో ఇంగ్లండ్ ఓడినప్పటికీ, రూట్ సెంచరీతో రాణించడంతో సహచరుడు 876 పాయింట్లతో ఉన్న హ్యారీ బ్రూక్ ను వెనక్కినెట్టి 895 పాయింట్లతో నంబర్ వన్ ర్యాంకు సాధించాడు. టాప్ 10లో భారత్ నుంచి యశస్వి జైస్వాల్ 811 పాయింట్లు, రిషబ్ పంత్ 724 పాయింట్లు మాత్రమే ఉన్నారు. ఇక టెస్టు ఫార్మాట్ ఆల్ రౌండర్ల జాబితాలో భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, అక్షర్ పటేల్ టాప్ 10లో చోటు దక్కించుకున్నారు. జడేజా 415 పాయింట్లతో టాప్ వన్ లో ఉండగా, అశ్విన్ 283 పాయింట్లతో మూడో స్థానం, అక్షర్ పటేల్ 234 పాయింట్లతో పదో స్థానంలో నిలిచారు. టీ20 బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ 855 పాయింట్లు, ఫిల్ సాల్ట్ 829 పాయింట్లు, తిలక్ వర్మ 806 పాయింట్లు, సూర్యకుమార్ యాదవ్ 788 పాయింట్లు, జోస్ బట్లర్ 717 పాయింట్లతో టాప్ 5లో కొనసాగుతున్నారు. బౌలింగ్ ర్యాంకుల్లో విండీస్ ఆటగాడు అకీల్ హుసేన్ 707 పాయింట్లతో మూడు స్థానాలను ఎగబాకి అగ్రస్థానంలోకి వచ్చాడు. భారత్ నుంచి ఆరో స్థానంలో రవి బిష్ణయ్ 666 పాయింట్లు, ఎనిమిదవ స్థానంలో అర్షదీప్ సింగ్ 656 పాయింట్లతో కొనసాగుతున్నారు.



## భారత్, ఆస్ట్రేలియా

# టెస్టు డ్రా

### 1-1తో సమంగా నిలిచిన ఇరు జట్లు

ఢిల్లీ: భారత్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న గబ్బా టెస్టు డ్రా గా ముగిసింది. 275 పరుగుల లక్ష్యంలో బరి లోకి దిగిన భారత్ టీ విరామ సమయానికి భారత్ 80తో నిలిచింది. ఆటకు వర్షం తీవ్ర అంతరాయం కలిగించడం వల్ల మ్యాచ్‌ను డ్రా గా ముగిస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. భారీ సెంచరీతో అదరగొట్టిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్‌కు ఖమ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుఖి లభించింది. ఇక ఐదో రోజు బుధవారం ప్రారంభం నుంచే ఆటకు వర్షం అంతరాయం కలిగింది. ఓవర్ నైట్ స్కోర్ 9 వికెట్లు నష్టంతో 252 పరుగులతో ఐదో రోజు ఆట ప్రారంభించిన టీమ్‌ఇండియా, మరో 8 పరుగులు జోడించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోర్ 10 వికెట్లు నష్టానికి 260 పరుగులు ఉంది. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభం అవ్వడానికి ముందు మళ్లీ వర్షం అడ్డుకుంది. వర్షంవల్ల తొలి సెషన్‌లో దాదాపు గంటన్నర ఆలస్యంగా ఆట ప్రారంభమైంది. దీంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆడేయడం ప్రారంభించింది. టీమ్‌ఇండియా బౌలర్లపై ఎదురుదాడికి దిగాలనే ఉద్దేశంతో ఆసీస్ బ్యాటర్లు క్రీజులోకి వచ్చారు. కానీ, భారత బౌలర్ల దెబ్బకు వారి ప్రణాళికలు పటాపంచలు అయ్యాయి. ఈ క్రమంలోనే టీమ్‌ఇండియా బౌలింగ్ దళం ఎవరినీ కుదురుకోనీయకుండా పెవిలియన్‌కు చేర్చింది. కాగా ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌ను 897 స్కోర్ వద్ద డిక్లేర్డ్ చేసింది. దీంతో తొలి ఇన్నింగ్స్ లీడ్ 185 పరుగులు కలుపుకొని భారత్‌కు 275 రన్స్ టార్గెట్ నిర్దేశించింది. భారత్ బ్యాటింగ్ ప్రారంభమైన కొద్ది సేపటికే మళ్లీ వర్షం పలకరించింది. ఇక వర్షం తగ్గే సూచనలు లేకపోవడం వల్ల అంపైర్లు మ్యాచ్‌ను డ్రాగా ప్రకటించారు. ఇక భారత్ ఆసీస్ మధ్య నాలుగో టెస్టు డిసెంబర్ 26న ప్రారంభం కానుంది.

# వాణిజ్యం

## మాల్యా ఆస్తులు జప్తు..రూ.14వేల కోట్లు బ్యాంకులకు జమ

న్యూఢిల్లీ, డిసెంబరు 18: బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకుల్లో జమ చేసినట్లు వివరించారు. అదే విధంగా గుజరాత్‌కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేతదారు నీరవ్ మోడీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు. మిగతా ఎగవేతదారుల నుంచి ఏడు వేల కోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశామని చెప్పారు. ఇందుకోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), బ్యాంకులు సంయుక్తంగా ముంబైలోని స్పెషల్ కోర్టును ఆశ్రయించాయని తెలిపారు. ఎగవేతదారులకు సంబంధించి ఇడి అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులు, ఇడి అధికారులు విక్రయించారని వివరించారు. మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566కోట్ల విలువైన ఆస్తులను ఇడి అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలంవేసేందుకు స్పెషల్‌కోర్టు అనుమతిచ్చిందని నిర్మలా సీతా రామన్ చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తీసుకున్న సుమారు 13 వేల కోట్లకు పైగా రుణాలను చోక్సీ చెల్లించలేదని తెలిపారు. దీంతో ఈడీ జప్తుచేసిన ఆస్తులను వేలం వేసి పంజాబ్ నేషనల్ బ్యాంకుతోపాటు ఇతర రుణదాతలకు చెల్లించాలని ముంబై స్పెషల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పీఎంఎల్ఏచట్టం ఆధారంగా రుణాల ఎగవేతదారుల నుంచి సొమ్మురాబడుతున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.




## రేఖా ఝున్‌ఝున్ వాలా షేర్ల పతనం

ముంబై, డిసెంబరు 18: దివంగత బిగ్ బుల్ రాకేష్ ఝున్ ఝున్‌వాలా తర్వాత చాలా మంది స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు ఆయన భార్య రేఖాను మార్గదర్శకంగా భావిస్తూ ఆమె పోర్ట్ ఫోలియోను చాలా మంది గమనిస్తున్నారు. ఇదే విధంగా అనేక మంది ప్రముఖ పెట్టుబడిదారుల స్టాక్ పెట్టుబడులకు సంబంధించిన వివరాలను చాలా మంది స్టాక్ మార్కెట్ పెట్టుబడిదారులు నిరంతరం ట్రాక్ చేస్తూనే ఉన్నారు. బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్ల లో రేఖా ఝున్‌ఝున్‌వాలా పెట్టుబడులను కలిగి ఉన్న ఒక స్టాక్ అల్లకల్లోలం సృష్టిస్తోంది.

వాటర్ ట్రీట్‌మెంట్ కంపెనీ విఎ టెక్ వాబాగ్ ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 19శాతం పడిపోయి రూ.1522.30కి చేరుకున్నాయి. వాస్తవానికి కంపెనీ షేర్లకు ఇంత డ్యామేజ్ జరగడానికి అసలు కారణం సౌదీ అరేబియాకు చెందిన సౌదీ వాటర్ అథారిటీ కంపెనీతో రూ.2700 కోట్ల విలువైన ఆర్డర్ రద్దు చేసుకోవడమే. గడచిన యేడాది కాలంలో కంపెనీ స్టాక్ తన ఇన్వెస్టర్లకు దాదాపు 140 శాతానికిపైగా రాబడిని అందించిన విషయం విదితమే.



అయితే ప్రస్తుతం కంపెనీలో ప్రముఖ ఇన్వెస్టర్ రేఖా ఝున్‌ఝున్‌వాలా భారీగా వాటాలను హోల్డ్ చేస్తున్నారని వెల్లడైంది. ఝున్‌ఝున్‌వాలా కంపెనీకి చెందిన 50 లక్షల షేర్లను హోల్డ్ చేస్తున్నట్లు వెల్లడైంది. ఇది మొత్తం కంపెనీలో 8శాతం వాటాకు సమానమైనదిగా తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీకి చెందిన 8,23,691 షేర్లను మోతీలాల్ ఓస్వాల్ స్మాల్ క్యాప్ ఫండ్ కూడా హోల్డ్ చేస్తున్నట్లు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తెలుస్తోంది.

## 33.33% ప్రీమియంతో విశాల్ మెగామార్ట్ లిస్టింగ్

ముంబై, డిసెంబరు 18: దేశవ్యాప్తంగా సూపర్ మార్ట్‌ను విశాల్ మెగామార్ట్ తొలి ఇష్యూ బుధవారం దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చింది. ఇన్వెస్టర్లు ఎంతో ఆసక్తిగా ఈ ఐపీఓ షేర్లు మార్కెట్లో నమోదయ్యాయి. ఎన్ఎస్ఈలో రూ.104 వద్ద షేర్లు ప్రారంభమయ్యాయి. అంటే ఇష్యూ ధర రూ.78తో పోలిస్తే 33.33 శాతం ప్రీమియంతో జాబితా అయ్యాయి. రూ.8 వేల కోట్లు సమీకరణే లక్ష్యంగా విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూకు వచ్చింది. ధరల శ్రేణిని రూ.7478గా నిర్ణయించింది. ఈ ఐపీఓ పూర్తి ఆఫర్ ఫర్ సెల్ రూపంలో నిర్వహించబడుతుంది. సబ్‌స్క్రిప్షన్ మొదలైన తొలిరోజు నుంచే మంచి స్పందనతో దూసుకెళ్లింది. చివరిరోజున 28 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. అత్యధికంగా క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్ల కోట్ల 85.11 రెట్ల సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. నాన్ ఇన్స్టిట్యూషనల్ కోటా 15 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది, రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 2.43 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి ఈ కంపెనీ రూ.2400 కోట్లు సమీకరించింది. ఫిన్‌టెక్ సంస్థ వన్ మొబిక్విక్ షేర్లు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టయ్యాయి.

రూ.442.25 వద్ద స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చాయి. అంటే లిస్టింగ్ ధర రూ.279తో ప్రస్తుత ఏకంగా 58.51శాతం ప్రీమియంతో దూసుకెళ్లాయి. మొబిక్విక్ సబ్‌స్క్రిప్షన్ తొలిరోజే అనూహ్య ఆదరణ సంపాదించుకుంది. తొలి గంటలోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇక చివరిరోజు ఏకంగా 119.38 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. ఐపిఒలో భాగంగా మొత్తం 1.18 కోట్ల (1,18,71,696) షేర్లు జారీ చేయాలని నిర్ణయించుకుంది. రూ.572 కోట్ల ఐపిఒలో భాగంగా ధరల శ్రేణిని కంపెనీ 265-279రూపాయలుగా నిర్ణయించింది.





## త్వరలో నిస్సాన్-హోండా విలీనం!

ముంబై, డిసెంబరు 18: జపాన్‌కు చెందిన దిగ్గజ వాహన తయారీ సంస్థ హోండా మోటార్, నిస్సాన్ మోటార్ విలీనం కానున్నాయని ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీని సాధించేందుకు ఈ విలీనానికి సన్నద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో బుధవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో నిస్సాన్ షేర్లు 24 శాతం దూసుకెళ్లాయి. ఇది కంపెనీ ఇంట్రాడేలో సరికొత్త రికార్డు. ఈ రెండు సంస్థల మధ్య చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో విలీనం, మూలధన వ్యయ ఒప్పందాలతో సహా అనేక అవకాశాలను ప్రారంభించినట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ షింజ్ అయోమ బుధవారం తెలిపారు. అయితే పూర్తి సమాచారం లేదు. ఒకవేళ విలీలం జరిగితే హోండా, నిస్సాన్ సంయుక్తంగా వాహనాల వార్షిక ఉత్పత్తిని 74లక్షలకు తీసుకెళ్లాయి. దీనితో టయోటా,వోక్స్‌వ్యాగన్ తర్వాత వాహనాలువిక్రయాల ద్వారా ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆటో గ్రూప్‌గా అవతరించనుంది. ఇదిలా ఉండగా ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఈ ఏడాది మార్చిలోనే రెండు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్న విషయం తెలిసిందే.





## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, డిసెంబరు 18: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం నష్టాల్లో ముగిశాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయాలు వెలువడనుండడంతో సూచీలు తీవ్ర ఒడుదుడుకులకు లోనయ్యాయి. దీనికి తోడు ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. దీంతో సెన్సెక్స్ 502 పాయింట్లు, నిఫ్టీ 137 పాయింట్లు చొప్పున నష్టపోయాయి. సెన్సెక్స్ ఉదయం 80.666.26 పాయింట్ల వద్ద నష్టంతో ప్రారంభమైనప్పటికీ, కాసేపు లాభాల్లో కదలాడింది. తర్వాత నష్టాల్లోకి జారుకున్న సూచి, ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 80,050.07 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సూచి, చివరికి 502 పాయింట్లు నష్టపోయి 80,182.20 పాయింట్ల వద్ద నిలిచింది. ఇక నిఫ్టీ 137 పాయింట్లు క్షీణించి 24,198 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 73.67 డాలర్లు, బంగారం ఔన్సు 2,661 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## డెడ్‌లైన్ పొడిగించిన ఇపిఎఫ్ఒ

న్యూఢిల్లీ, డిసెంబరు 18: అధిక పింఛనుకు సంబంధించి వివరాలు సమర్పించేందుకు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇపిఎఫ్ఒ) మరింత గడువు ఇచ్చింది. ఉద్యోగుల వేతన వివరాలు అప్‌లోడ్ చేసేందుకు వచ్చే యేడాది జనవరి 31 వరకు



సమర్పించే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు కార్మిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇంకా 3.1లక్షల మంది ఉద్యోగుల అధిక పింఛను దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించింది. వేతన వివరాలను అప్‌లోడ్ చేసేందుకు సమయాన్ని పొడిగించాలని ఎంప్లాయర్స్ అండ్ ఎంప్లాయర్స్ అసోసియేషన్ నుంచి కార్మికశాఖకు వినతులు వచ్చాయి. దీంతో అనేక సార్లు గడువును పొడిగించారు. ఈ యేడాది మే 31 నాటితో డెడ్‌లైన్ ముగినప్పటికీ వ్యాలిడేషన్ ఆఫ్ ఆప్షన్/జాయింట్ ఆప్షన్‌కు సంబంధించి ఇప్పటికీ 3.1 లక్షల దరఖాస్తులు ఎంప్లాయర్స్ వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తించింది. దీంతో ఈ గడువును 2025 జనవరి 31 వరకు పెంచుతున్నట్లు తాజాగా ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పూర్తి చేసేందుకు ఇదే చివరి అవకాశం అని మంత్రిత్వ శాఖ తెలిపింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.